నవతెలంగాణ 1
హైదరాబాద్
మంగళవారం 07 ఫిబ్రవరి 2023

## అన్ని వర్గాల వారికి వైద్యం అందించేందుకు కృషి



**నవతెలంగాణ-ధూల్‌పేట్**

అన్ని వర్గాల ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు కృషి చేసేందుకే ఈ హెల్త్ కేర్ సెంటర్‌ను ఏర్పాటు చేశామని సెంటర్ అధినేత డాక్టర్ సంతోష్ సింగ్ అన్నారు. జియాగూడ రోడ్డు పురాణ పూల్‌లో సువిధ హెల్త్ కేర్ అండ్ డయాగ్నోస్టిక్స్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మధ్యతరగతి ప్రజలకు తగిన విధంగా తక్కువ ఖర్చు లోనే వైద్యంతో పాటు అవసరమైన శస్త్ర చికిత్సలు కూడా నిర్వహిస్తామన్నారు. సేవాభావంతోనే అందరికీ అందు బాటులో ఉండే విధంగా ఒక కేంద్రాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గోషామహల్ కార్పొరేటర్ లాల్ సింగ్, సంతోష్ సింగ్, రామరాజు సింగ్, జితేందర్ సింగ్, రణవీర్ సింగ్, జ్ఞాని చందర్ సింగ్, శైలేందర్ సింగ్, సర్దార్ సింగ్, కుషర్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర బడ్జెట్.. సామాన్యులు హర్షించే బడ్జెట్

- ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్



**నవతెలంగాణ-అడిక్‌మెట్**

రాష్ట్ర బడ్జెట్ సామాన్యులు హర్షించే బడ్జెట్ అని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ ఒక ప్రకటనలో అభిప్రాయ పడ్డారు. బడ్జెట్‌లో బడుగు బలహీన వర్గాలకు పెద్దపీట వేశారన్నారు. ప్రతి రంగానికి అత్యధిక నిధులు కేటాయించి ప్రజా సంక్షేమ బడ్జెట్‌గా చరిత్రలో నిలిచిపోతుందన్నారు. అన్ని వర్గాల ప్రజలకు మేలు చేసే బడ్జెట్ ప్రవేశపెట్టినందుకు ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావుకు ధన్యవాదాలు తెలిపారు.

# బడ్జెట్‌లో ఈ సారీ అంతే!

- జీహెచ్‌ఎంసీ, వాటర్‌బోర్డు, మెట్రోరైలుకు అప్పులే దిక్కు
- బల్దియాకు రూ.31కోట్లు కేటాయింపు
- వాటర్‌బోర్డుకు రూ.1,960కోట్లు
- మూసీకి రూ.200కోట్లు
- ఎంఎంటీఎస్‌కు రూ.50కోట్లు
- ఎస్‌ఆర్‌డీపీ, ఎస్‌ఎన్‌డీపీలకు నిధులు సున్నా

**నవతెలంగాణ-సిటీబ్యూరో**

హైదరాబాద్‌ను విశ్వనగరంగా మారుస్తామన్న హామీ అటకెక్కింది. డల్లాస్..ఖల్లాస్ అయింది. ఇంకెక్కడి ఇస్తాంబుల్. పీకల్లోతు అప్పుల్లో కూరుకుపోయినా సర్కార్ నుంచి ఎలాంటి సాయంలేదు. అందుకు హైదరాబాద్ మహానగరానికి 9 ఏండ్లుగా బడ్జెట్ కేటాయింపులే నిదర్శనం. అప్పులు చేసి అభివృద్ధి పనులు చేస్తున్నారు. సోమవారం అసెంబ్లీలో ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావు ప్రవేశపెట్టిన బడ్జెట్‌లోనూ అప్పులు తీసుకోవడానికి మార్గమే చూపించారు తప్ప ఇచ్చిందేమిలేదు. జీహెచ్‌ఎంసీ ఇప్పటికే రూ.5,500కోట్లకుపైనే అప్పులు చేసింది. ఈ బడ్జెట్‌లో వాటర్ బోర్డుకు రుణం కింద రూ.1,660 కోట్లు కేటాయించారు. అత్యధిక



మంది ప్రయాణీకులకు ఉపయోగంగా ఉన్న ఎంఎంటీఎస్‌కు రూ.50కోట్లు, ఎల్‌అండ్‌టీ సంస్థ కోసం హెచ్‌ఎంఆర్‌ఎల్‌కు రుణం రూ.1500కోట్లు ప్రతిపాదించారు. దీంతోపాటు హైదరాబాద్ అర్బన్ అగ్లోరేషన్ కోసం రూ.150.94 కోట్లు కేటాయించారు. ఇలా అప్పులు చేసుకోవడం తప్ప మరో మార్గంలేదని ప్రభుత్వం చెబుతోంది. ఈ అప్పులు క్రమంగా నగర వాసులకు భారంగా మారనున్నాయి.

**బల్దియాకు అప్పులే గతి**

తొమ్మిదేండ్ల కాలంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లలో జీహెచ్‌ఎంసీకి నామమాత్రంగానే నిధులు కేటాయిస్తున్నారు. ఈ సారి అదే పరిస్థితి. 2023-24బడ్జెట్‌లో రూ.31 కోట్లు కేటాయించారు. వేతనాల కోసం రూ.11.34 కోట్లు కేటాయించారు. గ్రేటర్‌లోని ప్రభుత్వ భవనాలకు సంబంధించిన ఆస్తిపన్ను బకాయిలు రూ.5వేల కోట్ల వరకు ఉన్నాయని అధికారులు చెబుతున్నారు. కానీ బడ్జెట్‌లో ఇచ్చింది మాత్రం రూ.10 కోట్లే. ఏటా వృత్తి పన్ను రూ.300కోట్లకుపైగానే వసూలవుతుంది. కాని ఇచ్చింది రూ.10.10కోట్లు. మోటారు వాహనాల పన్ను రూ.300కోట్లకుపైగానే వసూలవుతున్నా బడ్జెట్‌లో ఇచ్చింది రూ.10లక్షలు. ఎస్‌ఆర్‌డీపీ, సీఆర్‌ఎంపీ, నాలా అభివృద్ధి పనులకు, మూసీపై నిర్మించే బ్రిడ్జీలకు రుణాలు తీసుకుని పూర్తిచేయాలని ప్రభుత్వం చెబుతోంది.

**మూసీ సుందరీకరణకు రూ. 200కోట్లు**

తెలంగాణ ప్రభుత్వం మూసీ నది సుందరీకరణను ప్రతిష్టాత్మకంగా తీసుకున్నది. అందుకోసం ఈసారి బడ్జెట్‌లో రూ. 200 కోట్లు కేటాయించింది. హైదరాబాద్ మహానగరం మీదుగా ఉన్న మూసీ నదిని సుమారు 53 కిలోమీటర్ల మేర అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం మూడేండ్ల క్రితం మూసీ రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్(ఎంఆర్‌డీసీఎల్)ను ఏర్పాటు చేసింది. గతేడాది మాదిరిగానే రూ.200కోట్లు కేటాయించారు.

**ఎస్‌ఆర్‌డీపీ, ఎస్‌ఎన్‌డీపీలకు నిధుల్లేవు**

నగరంలో మౌలిక వసతులను మెరుగు పరచడానికి ప్రభుత్వం పెద్ద ఎత్తున కార్యక్రమాలు చేపట్టింది. హైదరాబాద్‌లో ట్రాఫిక్ సమస్యలను తగ్గించడం కోసం ఎస్‌ఆర్డీపీ కింద 42 కీలక రహదారులు, ఫ్లైఓవర్లు, అండర్ పాస్‌లు, ఆర్వోబీల అభివృద్ధి చేపట్టింది. అందులో 31 పూర్తి చేసింది. మిగతా 11 ఈ ఆర్థిక సంవత్సరంలో పూర్తిచేయనున్నారు. కానీ ఎస్‌ఆర్‌డీపీ పనుల కోసం బడ్జెట్‌లో నయాపైసా కేటాయించలేదు. దీంతోపాటు ఇంతముందు భారీ వర్షాలు, వరదల నేపథ్యంలో నగరమంతా అతలాకుతలమైన విషయం తెలిసిందే. దీనికోసం వరదల నివారణకు రాష్ట్ర ప్రభుత్వం ఎస్‌ఎన్‌డీపీ కార్యక్రమాన్ని చేపట్టారు. మొదటి దశలో చేపట్టిన పనులు చివరి దశలో ఉన్నాయి. రూ.985కోట్లతో రెండో దశ పనులు చేయాలని నిర్ణయించారు. కాని బడ్జెట్‌లో నిధులు కేటాయించలేదు.

**పటిష్టంగా శాంతి భద్రతలు**

రాష్ట్రంలోనూ, ముఖ్యంగా గ్రేటర్ హైదరాబాద్‌లోనూ శాంతి భద్రతల నిర్వహణ సమర్థవంతంగా జరిగితేనే సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని, దేశంలో ఎక్కడా లేనివిధంగా ఇవాళ రాష్ట్రానికి పెట్టుబడులు వస్తున్నాయంటే రాష్ట్రంలో మెరుగైన శాంతిభద్రతల నిర్వహణ ఒక కారణం. మెగాసిటీ పోలీసింగ్‌లో భాగంగా హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ కమిషనరేట్లను మరింత బలోపేతం చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మూడు కమిషనరేట్ల పరిధిలో 56 లా అండ్ ఆర్డర్, 19 టాఫిక్ పోలీస్ స్టేషన్లు, 4 ట్రాఫిక్ ఏసీపీ పోలీస్ డివిజన్లు, 2 ట్రాఫిక్ డిసిపి జోన్లను ఏర్పాటు చేశారు.

### గ్రేటర్‌కు మొండి చేయి



రాష్ట్ర బడ్జెట్‌లో ఈ సారీ జీహెచ్‌ఎంసీకి నిధులు కేటాయించలేదు. జీహెచ్‌ఎంసీకి చట్టబద్ధంగా రావాల్సిన వృత్తి పన్ను, రాష్ట్ర ప్రభుత్వ భవనాలపై ఆస్తిపన్ను, మోటారు వాహన పన్ను కేటాయించకుండా బాధ్యతారహితంగా వ్యవహరించింది. ఎస్‌ఎన్‌డీపీ, ఎస్‌ఆర్‌డీపీలకు నయాపైసా కేటాయించకపోవడం శోచనీయం. ఎంఎంటీఎస్. ప్రాజెక్టుకు రూ.400 కోట్లు కేటాయించాల్సింది పోయి రూ.50కోట్లు కేటాయించారు. పాతబస్తీ మెట్రోరైలుకు గతేడాది, ఈ సారి రూ.500కోట్ల చొప్పున కేటాయించినప్పటికీ పనులు చేపట్టే పరిస్థితిలేదు. ఎయిర్‌పోర్టు మెట్రోరైలుకు నిధులు, మెట్రోరైలుకు అప్పులు ప్రతిపాదించారు. వాటర్‌బోర్డుకు పాత చెల్లింపుల కోసం ఎక్కువ నిధులు కేటాయించారు. మూసీకి కేటాయించిన రూ.200కోట్లను ఖర్చుచేస్తారా? లేదా? అనుమానంగానే ఉంది. కులీకుతుబ్ షా అర్బన్ డవలప్‌మెంట్ అథారిటీకి నామమాత్రంగానే నిధులు కేటాయించారు. రాష్ట్ర అభివృద్ధిలోనూ, పన్నుల్లోనూ కీలకపాత్ర పోషిస్తున్న గ్రేటర్ హైదరాబాద్‌కు నిధులు కేటాయించకపోవడంపై నగర శాసన సభ్యులు ప్రశ్నించాలి.

– సీపీఐ(ఎం) నగర కార్యదర్శి ఎం.శ్రీనివాస్

## అసెంబ్లీ ముట్టడికి వెళ్తున్న అంగన్వాడీ టీచర్లు అరెస్టు

- ఈడ్చుకెళ్లి వాహనం ఎక్కించిన పోలీసులు
- ఏఐటీయూసీ కార్యాలయం ఎదుట భారీగా పోలీసుల మోహరింపు





**నవతెలంగాణ-హిమాయత్‌నగర్**

రాష్ట్రంలో అంగన్వాడీ టీచర్లు, హెల్పర్‌ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సోమవారం చలో అసెంబ్లీకి అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ అసోసియేషన్ (ఏఐటీయూసీ) ఇచ్చిన పిలుపులో భాగంగా రాష్ట్రంలోని 30 జిల్లాల నుంచి వేలాది మంది అంగన్వాడీ టీచర్‌లు, హెల్పర్‌లు భారీగా స్థాయిలో ఏఐటీయూసీ కార్యాలయానికి చేరుకున్నారు. తెల్లవారుజాము నుంచే ఏఐటీయూసీ కార్యాలయం ఎదుట ఏసీపీ పూర్ణచందర్ రావు ఆధ్వర్యంలో భారీగా పోలీసులు మోహరించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ అసెంబ్లీ వైపునకు భారీ స్థాయిలో వెళ్తుండగా పోలీసులు దిగ్బంధించి బలవంతంగా రోడ్డుపై ఈడ్చుకెళ్లి దొరికన వారిని దొరికినట్లుగా బలవంతంగా పోలీసు వాహనం ఎక్కించి చిక్కడపల్లి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.బాలరాజ్ మాట్లాడుతూ..గత 40 ఏండ్లుగా ఐసీడీఎస్ డిపార్ట్‌మెంట్‌లో అంగన్వాడీ టీచర్స్ గా, హెల్పర్స్ మినీ టీచర్స్‌గా పని చేస్తున్నా నేటి వరకు ఉద్యోగ భద్రత లేకుండా చాలీచాలని వేతనాలతో ప్రభుత్వాలు వెట్టి చాకిరి చేయిస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్‌లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి బేసిక్ పేతో కూడిన వేతనాలు అందించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని, గ్రాట్యుటీ రూ.10 లక్షలు ఇవ్వాలని, హెల్త్ కార్డులు ఇవ్వాలని, ఇన్సూరెన్స్ సౌకర్యం, ప్రావిడెంట్ ఫండ్ కల్పించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రభుత్వం ప్రజాస్వామ్య పద్ధతిలో ధర్నాచౌక్ ఇందిరాపార్కు వద్ద నిరసన కార్యక్రమాలకు అనుమతి ఇవ్వకుండా అడ్డుకోవటం అప్రజాస్వామికమన్నారు. ఉద్యమ నాయకుడైన కేసీఆర్ ఉద్యమాలపై నిరంకుశంగా వ్యవహరించటం సరైంది కాదని హెచ్చరించారు. అనంతరం ఏఐటీయూసీ జాతీయ కమిటీ సభ్యులు వి.యస్.బోస్ మాట్లాడుతూ..కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఐసిడిఎస్ రంగాన్ని నిర్వీర్యం చేయటం కోసం ప్రయత్నం చేస్తున్నాయని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెట్టిన బడ్జెట్‌లో ఐసిడిఎస్ రంగానికి చాలా తక్కువగా బడ్జెట్ కేటాయింపులు జరిపారని దీని వలన మాతా శిశుసంక్షేమం కుంటుపడుతుందని వెంటనే ప్రభుత్వాలు పునరాలోచన చేయాలని, తెలంగాణ ప్రభుత్వం రూ.5 వేల కోట్లు బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ అసోసియేషన్ రాష్ట్ర గౌరవాధ్యక్షురాలు పి.ప్రేంపా వని, అధ్యక్షురాలు సాయిశ్వరీ, ప్రధాన కార్యదర్శి ఎస్. కరుణ కుమారి, డిప్యూటీ ప్రధాన కార్యదర్శి సి.హెచ్. సీతామహాలక్ష్మి లు మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం అంగ న్వాడీ టీచర్ లకు పెడుతున్న అదనపు భారాన్ని తగ్గించాలని, సమాన పనికి సమాన వేతనం ఇచ్చి తెలం గాణ ఆడపడుచులను కేసీఆర్ గౌరవించాలని కోరారు. పెండింగ్ లో ఉన్న టి.ఎ, డి.ఎలు, ఇంటి అద్దెలు, గ్యాస్ బిల్లులు, పౌష్టికాహారం నూనె, పప్పు వెంటనే అందించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శులు నరాటి ప్రసాద్, ఎస్.విలాస్, టేకుమల్ల సమ్మయ్య, పల్లా దేవేందర్ రెడ్డి, అసోసియేషన్ నాయకులు ప్యారీజాన్, లలిత, అరుణ, క్రిష్ణ కుమారి, చంద్రకళ, పద్మ కుమారి, సుమతి, స్వప్న, భాగ్యలక్ష్మి, రజిత, మల్లిఖార్జున్, భూక్య శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

**అరెస్ట్ అయిన రాష్ట్ర నాయకులను విడుదల చేయాలి**

చలో అసెంబ్లీ సందర్భంగా హిమాయత్ నగర్, ఏఐటీయూసీ కార్యాలయం ఎదుట పోలీసులు అక్రమంగా అరెస్టు చేసిన అంగన్వాడీ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు ఎస్.కరుణ కుమారి, సాయిశ్వరీ, టేకుమల్ల సమ్మయ్య, సీతామహాలక్ష్మి, ప్యారీజాన్, చంద్రకళ, పద్మకుమారి, నారం సునీత, అరుణ, భూక్యా శ్రీదేవీతో పాటు మరో 25 మందిని తక్షణమే విడుదల చేయాలని, వివిధ జిల్లాలో చలో అసెంబ్లీకి బయలు దేరిన అంగన్వాడీ టీచర్లను అరెస్టులు చేయటాన్ని ఖండిస్తూ అంగన్వాడీ అసోసియేషన్ రాష్ట్ర గౌరవాధ్యక్షురాలు పి.ప్రేంపావని, ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.బాలరాజ్, రాష్ట్ర అధ్యక్షులు ఎం.డి. యూసుఫ్‌లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## స్థానిక సమస్యల పరిష్కారానికి కృషి

- ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్



**నవతెలంగాణ-అంబర్‌పేట**

స్థానిక సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. సోమవారం నల్లకుంట డివిజన్ పాత రామాలయం కాలనీలో స్థానిక అధికారులతో కలిసి పాదయాత్ర నిర్వహించి ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కాలనీలో పిల్లలకు ఒక పార్కు ఏర్పాటు చేయాలని, డ్రయినేజీ పైప్ వేయించాలని, సీసీ రోడ్లను నిర్మించాలని, కొన్ని చోట్ల వీధి దీపాలను ఏర్పాటు చేయాలని అలాగే ఎత్తుగా పెరిగిన చెట్లను తొలగించాలని, పారిశుధ్య కార్మికులు రోజు రాకపోవడం వలన వీధులన్నీ అపరిశుభ్రంగా ఉంటున్నాయని ప్రజలు ఈ సందర్భంగా ఎమ్మెల్యే దష్టికి తీసుకువచ్చారు. అందుకు వెంటనే సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే చెట్ల కొమ్మలను తొలగించుట, వీధి దీపాల ఏర్పాటు, పరిశుభ్రత విషయంలో తక్షణమే వారి ఇబ్బందులను తొలగించాలని సంబంధిత అధికారులకు అక్కడే ఆదేశాలు జారి చేశారు. అలాగే ఇతర సమస్యలను కూడా వీలైనంత త్వరగా పరిష్కరిస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ అమత, అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు జాబ్ మేళా

**నవతెలంగాణ-ఓయూ**

నేడు ఓయూలో ఉన్న కాలేజ్ ఆఫ్ టీచర్స్ ఎడ్యుకేషన్ ఆంధ్రమహిళ సభలో జాబ్ మేళా ఉదయం 10 గంటలకు నిర్వహిస్తున్నట్టు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జాబ్ మేళాలో అనేక ఇంటర్ నేషనల్, స్టేట్ బోర్డ్ స్కూల్స్ పాల్గొంటాయని చెప్పారు. ఈ జాబ్ మేళాలో బి.ఈడి స్పెషల్ ఎడ్యుకేషన్, పీజీ డిప్లొమా ఇసిఈ, ఎం.ఈడి కోర్సులు పూర్తి చేసిన విద్యార్థిని, విద్యార్థులు అర్హులు అని పేర్కొన్నారు. విద్యార్థులు హాజరు కావాలని కోరారు.

## బడ్జెట్‌లో వైద్యానికి పెద్దపీట

- నిమ్స్ అనుసంధానాధికారి, తెలంగాణ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మార్త రమేష్



**నవతెలంగాణ-సిటీబ్యూరో**

ప్రతి సామాన్యుడికీ వైద్యం చేరువయ్యేలా ప్రభుత్వం సంకల్పించిందనీ, ఆరోగ్య తెలంగాణే లక్ష్యంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో వైద్యానికి పెద్ద పీట వేశారని నిమ్స్ అనుసంధానాధికారి, తెలంగాణ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు, ఆహ అధ్యక్షులు డాక్టర్ మార్త రమేష్ తెలిపారు. సోమవారం రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశపెట్టిన సందర్భంగా మార్త రమేష్ ఒక ప్రకటన విడుదల చేశారు. పేదలకు ఆరోగ్య ప్రదాయినిగా ఉన్న నిమ్స్ దవాఖానకు ఈ వార్షిక బడ్జెట్‌లో దాదాపుగా రూ.290 కోట్లు కేటాయించడం చారిత్రాత్మకం అన్నారు. కార్పొరేటుకు దీటుగా సామాన్యులకు నాణ్యమైన వైద్య సేవలం దిస్తున్న నిమ్స్ దవాఖాన ఈ బడ్జెట్‌తో మరింత పురోభివృద్ధిలోకి తీసుకెళ్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. నిమ్స్ దవాఖానకు అత్యధిక బడ్జెటు కేటాయించిన ముఖ్యమంత్రి కేసీఆర్, రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావుకు నిమ్స్ యాజమాన్యం, ఉద్యోగుల తరపున కృతజ్ఞతలు తెలిపారు.

## బీసీలకు బడ్జెట్‌ను రూ. 20 వేల కోట్లకు పెంచాలి



**నవతెలంగాణ-అంబర్‌పేట**

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో బీసీలకు రూ. 6,229 కోట్లు కేటాయించారని.. కానీ ఇది బీసీలకు సరిపో దని బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య తెలిపారు. దీనిని రూ. 20వేల కోట్లకు పెంచాలని డిమాండ్ చేశారు. సోమవారం కాచిగూడలో ఏర్పాటు చేసిన సమావేశంలో బీసీ జాతీయ కన్వీనర్ గుజ్జ కష్ణతో కలిసి వారు మాట్లాడారు. బడ్జెట్‌లో బీసీలకు సంక్షేమానికి రూ. 6,229 కోట్ల కేటాయించారని.. ఇది రాష్ట్రంలోని 52 శాతం జనాభా గల బీసీలకు ఏ మూలకు సరిపోద న్నారు. బడ్జెట్‌లో కొత్త స్కీములు ఏమీ లేవని.. పెరిగిన ధరల ప్రకారం స్కాలర్ షిప్‌లు, మెస్ చార్జీలు పెంచే ప్రస్తావన లేదన్నారు. అలాగే కాలేజీ కోర్సులు చదివే విద్యా ర్థులకు మొత్తం ఫీజులు రియంబర్స్మెంట్ చేస్తామని ముఖ్య మంత్రి ఇచ్చిన హామీకి బడ్జెట్ కేటాయింపు లేదని తెలిపారు. ఈ విద్యా సంవత్సరంలో కొత్తగా 119 బీసీ రెసిడెన్షియల్ పాఠశాలలు ఇస్తామని ఇచ్చిన హామీకి బడ్జెట్ కేటాయించలేదని పేర్కొన్నారు. బీసీ కార్పొరేషన్‌లో 12 బీసీ కుల ఫెడరేషన్ లకు పెండింగ్‌లో ఉన్న 5 లక్షల 47 వేల దరఖాస్తులకు రుణాలు ఇవ్వడానికి కూడా ఈ బడ్జెట్‌లో కేటాయింపులు లేవని చెప్పారు. బీసీ స్టడీ సర్కిల్ బడ్జెట్ కూడా పెంచలేదన్నారు. వెంటనే బీసీ బడ్జెట్ రివైజ్ చేయాలని డిమాండ్ చేశారు. బీసీ కార్పొరేషన్ కు సబ్సిడీ రుణాల కోసం రూ. 4 వేల కోట్ల బడ్జెట్ కేటాయించాలని, ఎంబీసీ కార్పొరేషన్‌కు రూ. 2 వేల కోట్లు కేటాయించాలని, 12 బి.సి కులాల ఫెడరేషన్లకు జనాభా నిష్పత్తిలో 2 వేల కోట్లు కేటాయించాలని, ఇంజనీరింగ్/ఎంబీఏ/ఎంసీఏ/పీజీ/డిగ్రీ/ ఇంటర్ తదితర కాలేజీ కోర్సులు చదివే బీసీ విద్యార్థుల మొత్తం ఫీజుల స్కీమును పునరుద్ధరించాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. ఎస్.టి/ఎస్.సి/మైనారిటీ విద్యార్థులకు ఇస్తున్న మాదిరిగా బీసీ/ఇబీసి విద్యార్థులకు కూడా పూర్తి ఫీజులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.

## ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావుకు శుభాకాంక్షలు



**నవతెలంగాణ-అంబర్ పేట**

రాష్ట్ర బడ్జెట్ ను ప్రవేశపెట్టిన సందర్భంగా రాష్ట్ర ఆర్థిక, వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావును బీఆర్‌ఎస్ నాయకులు దూసరి శ్రీనివాస్ గౌడ్ అసెంబ్లీలో కలసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## యూనివర్సిటీల్లో ఖాళీల భర్తీకి ప్రొఫెసర్ కాశిం దీక్ష



**నవతెలంగాణ-ఓయూ**

యూనివర్సిటీల్లో ఖాళీల భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ ఓయూలోని ఆర్ట్స్ కళాశాల తెలుగు విభాగం హెడ్ ప్రో.కాశిం సోమవారం ఆర్ట్స్ కళాశాల ఎదుట దీక్షకు దిగారు. మొదట బోర్డ్ పెట్టి విద్యార్థులకు పాఠం బోధించారు. అనంతరం అయిన అక్కడే దీక్షలో కూర్చున్నారు. ఈ సందర్భంగా ప్రో.కాశిం మాట్లాడుతూ. రాష్ట్రంలో అన్ని యూనివర్సిటీల్లో బోధన బోధనేతర పోస్టులు ఖాళీగా ఉన్నాయని.. దాని ప్రభావంతో యూనివర్సిటీ ర్యాంకింగ్ లో వెనుకపడిపోవడంతో పాటుగా అనేక ఇబ్బందులు ఎదురవ్వడం జరుగుతున్నదన్నారు. యూనివర్సిటీల్లో ఖాళీ పోస్టులతో గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థులు నాణ్యమైన విద్య దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విశ్వవిద్యాలయాలపై ప్రభుత్వం దృష్టి పెట్టడం లేదని ఆరోపించారు. ఇందుకు ఒక్క సారి కూడా రాష్ట్ర విశ్వవిద్యాలయాల వీసీలతో ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించకపోవటమే ఉదాహరణగా పేర్కొన్నారు.

ఉదయం నుంచి సాయంత్రం వరకు విద్యార్థులకు తరగతులు బోధిస్తూ ఆర్ట్స్ కళాశాల ఎదుట చేపట్టిన ప్రొ. కాసీం దీక్షకు పలు విద్యార్థి సంఘాలు మద్దతు ప్రకటించారు. సత్వరమే అధ్యాపకుల నియామకాలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఉస్మానియా టీచర్స్ అసోసియేషన్ ఔటా ఉపాధ్యక్షుడు ప్రొ. జి. మల్లేశం, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొ. గణేష్, ప్రొఫెసర్ సూర్య ధనుం జయ్, ప్రొ. నిర్మలాదేవి. ప్రొ. చెన్నప్ప సహా ఆయా సెల్ ల డైరెక్టర్లు ప్రొ. మంగు, డాక్టర్ చలమల్ల వెంకటేశ్వర్లు, చీఫ్ వార్డెన్ డాక్టర్ కొర్రెముల. శ్రీనివాస్, అంబేద్కర్ రీసెర్చ్ సెం టర్ డైరెక్టర్ డాక్టర్ కొండా. నాగేశ్వర్, ప్రొ.నిర్మల దేవి, డా.యం శ్రీనివాస్, ఎస్ ఎఫ్ ఐ నేతలు రవి నాయక్, ఆంజ నేయులు, శ్రీనివాస్, అధ్యాపకులు పాల్గొన్నారు. శిబిరాన్ని సాయంత్రం ఈస్ట్ జోన్ డీసీపీ సునీల్ దత్, కాచిగూడ ఏసీపీ ఆకుల.శ్రీనివాస్, ఇన్‌స్పెక్టర్ రమేష్ నాయక్ సందర్శించారు.



## 9న చలో ఇందిరాపార్క్

**నవతెలంగాణ-జూబ్లీహిల్స్**

ఇండ్లు లేని కార్మికులందరికీ డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు ఇవ్వాలి, రేకుల రూమ్ ఉన్నటువంటి వాళ్లకు ఇల్లు కట్టుకోవడానికి 5,00,000 ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 9న చేపట్టిన చలో ఇందిరాపార్క్ జయప్రదం చేయాలని సీఐటీయూ జూబ్లీహిల్స్ జోన్ కమిటీ సభ్యులు రాపర్తి అశోక్ పిలుపునిచ్చారు. సోమవారం చలో ఇందిరాపార్క్ కరపత్రాన్ని కృష్ణకాంత్ పార్కు వద్ద కార్మిక నాయకులు విడుదల చేశారు. ఈ సందర్భంగా రాపర్తి అశోక్ మాట్లాడుతూ.. 9న కార్మికులందరూ ఉదయం 10 గంటల వరకు ఇందిరాపార్క్ చేరుకోవాలని చెప్పారు. తెలంగాణ వచ్చి 8 సంవత్సరాలు దాటిన ఇప్పటివరకు కార్మికులను రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. కార్మికులందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సీఐటీయూ నాయకులు సక్కుబాయి, సరస్వతి, ప్రభావతి, శశికళ ,నవనీత, పద్మశ్రీ తదితరులు పాల్గొన్నారు

## సింగరేణి కాలరీస్ గుర్తింపు సంఘం ఎన్నికలు తక్షణమే నిర్వహించాలి



**నవతెలంగాణ-అంబర్‌పేట**

రాష్ట్ర హైకోర్టు తీర్పు ప్రకారం సింగరేణి కాలరీస్ గుర్తింపు సంఘం ఎన్నికలు తక్షణమే నిర్వహించాలని ఏఐటీయూసీ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి వాసిరెడ్డి సీతారామయ్య డిమాండ్ చేశారు. సింగరేణి కాలరీస్ గుర్తింపు సంఘం ఎన్నికలు తక్షణమే జరుపాలని డిమాండ్ చేస్తూ విద్యానగర్ శివమ్ రోడ్డులో ఉన్న కేంద్ర రీజినల్ లేబర్ కమిషనర్ కార్యాలయం ఎదుట ఏఐటీయూసీ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సోమవారం వందలాదిమంది సింగరేణి కార్మికులతో భారీ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వాసిరెడ్డి సీతారామయ్య మాట్లాడుతూ సింగరేణి సంస్థలో ఐదేండ్ల క్రితం ఎన్నికలు నిర్వహించగా, రెండేండ్ల కాలపరిమితి అనంతరం తిరిగి ఎన్నికలు నిర్వహిం చాల్సి ఉందని అన్నారు. సింగరేణి యాజమాన్యం, టీబీజీకే ఎస్ కుమ్మక్కై ఎన్నికలు నిర్వహించకుండా మోకాలడ్డుతూ వచ్చాయని ఆరోపించారు. ఓటమి భయంతోనే ఎన్నికలు జరగకుండా కరోనా సాకుతో మూడేండ్లుగా ఎన్నికలు జరగ కుండా కుట్ర చేశారని మండిపడ్డారు. సింగరేణి యాజమాన్యం వేల కోట్ల అవినీతికి పాల్పడుతుందని, అవినీతిని ప్రశ్నిస్తామని గుర్తింపు సంఘం ఎన్నికలు జరపడంలేదని అన్నారు. సింగరేణిలో ఎన్నికలు నిర్వహించాలని కేంద్ర కార్మిక శాఖల అధికారులపై హైకోర్టులో కేసు వేశామని తెలిపారు. దీనిపై కోర్టు సింగరేణిలో తక్షణమే ఎన్నికలు నిర్వహించాలని ఆర్డర్స్ జారీచేసిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ సీనియర్ నాయకులు వి.ఎస్.బోస్, రాష్ట్ర కార్యదర్శి బి. వెంకటేశం, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ అదనపు ప్రధాన కార్యదర్శి మిర్యాల రంగయ్య ఉప ప్రధాన కార్యదర్శులు కె. సారయ్య, కె. రాజ్ కుమార్, కె. వీర్ భద్రయ్య, ఎస్.కె. సైదా, వైవి. రావు, సలహాదారు డి. శేషయ్య వంగ వెంకటి, ఎల్. ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# మానవ మనుగడ ఉన్నప్పటి నుంచి ఆయుర్వేదం

- ప్రముఖ ఆయుర్వేద వైద్య నిపుణురాలు డాక్టర్ మృదుల



**నవతెలంగాణ- బంజారాహిల్స్**

ఆయుర్వేద అలోపతి రెండింటికి తల్లి లాంటిది సైన్స్. అయితే మానవ మనుగడ ఉన్నప్పటి నుంచి ఆయుర్వేదం ఉందని ప్రముఖ ఆయుర్వేద వైద్య నిపుణురాలు డాక్టర్ మృదుల అన్నారు.దాదాపుగా 3 వేల నుంచి 5 వేల సంవత్సరాల పురాతన చరిత్ర కలిగిన చికిత్స ఆయుర్వేదమని ఆమె తెలిపారు. 1978(డబ్ల్యూహెచ్‌ఓ) ఆయుర్వేదం సైంటిఫిక్ చికిత్సలయంలో గుర్తించడం జరిగిందని ఆమె గుర్తుచేశారు. తాజాగా ఆమె నవతెలంగాణతో ఆయుర్వేదం గురిం చి వివరించారు. అది ఆమె మాటల్లోనే..

'వైద్యులు ఇచ్చే బూస్టర్‌ను రసాయన చికిత్స అంటారు. అలాగే ఎనిమిది రకాలు అంటే (అష్టంగం) సూపర్ స్పెషాలిటీ వైద్య చికిత్సలను అందించేదాన్ని వాచీకరణ చికిత్స అంటాన్నారు. అలోపతికి ఆయుర్వేదకు తేడాలు స్పష్టంగా కనిపిస్తాయి. ఆయుర్వేద సహజ సిద్ధంగా ఉండమని తినే పదార్థాలు కూడా సహజ సిద్ధంగా ఉండేవే తినాలని తెలియజేస్తుంది. దాని ద్వారా అనారోగ్యాల బారిన పడే అవకాశాలు చాలా తక్కువగా ఉంటాయి.

అలోపతిలో మాత్రం చిన్నపాటి జలుబు, దగ్గు, జ్వరం వచ్చినా ఆదాయం కోసం లేదా యజమాన్యం లాభం కోసం ఇష్టానుసారంగా మందులు రాసిచ్చి ప్రజల ఆరోగ్యాన్ని కొంతమేర నష్టపరుస్తున్నారని అది ప్రభుత్వం దృష్టిలో పడగానే వాటిపై చర్యలు తీసుకున్న సంఘటనలుగా ఉన్నాయి. ఆయుర్వేదంలో ఎప్పుడు ఆరోగ్యాన్ని కాపాడటానికి దినచర్య, రుతు చర్య సూత్రాలను పాటించమని తెలియజేస్తుంది. రోజు మనం చేసుకునే కార్యకలాపాలతో పాటు తీసుకునే ఆహారం సమయపాలన దినచర్యలో భాగం. ఇక రుతు చర్య అంటే ఉదయం లేవగానే దంతాలు శుభ్రం చేసుకునే దగ్గర నుంచి ప్రారంభమయ్యే కార్యకలాపాలన్ని రుతు చర్యలో భాగం ముఖ్యంగా యోగా, వ్యాయామం వ్యాయామం తప్పనిసరిగా పరిగడుపునా చేయాలి, చాలామంది ఇది తెలియక నీళ్లు తాగి ఆహారం తీసుకుని చేస్తుంటారు. అది ఆరోగ్యానికి ముప్పు.

ఎవరైనా రోగులు లేదా సాధారణ మానవులు తమ జీవితంలో మార్పు కనిపిస్తే తాను వారికి చిన్న చిన్న కషాయాలతో పాటు వ్యాధి అధికంగా ఉంటే దానికి సరిపోయే వివిధ రకాల మసాజ్‌లు, ప్రత్యేక ఆయుర్వేద మందులు అందించి సీజనల్ గా వచ్చే కూరగాయలు, పండ్లు ఆహారపు పప్పు దినుసులు తినమని సూచిస్తాము. ప్రస్తుతం జీవనశైలిలో నిద్రలేమి ఒత్తిడి ఇతరత్రా కార్యకలాపాల వల్ల అనేక ఆరోగ్య సమస్యల్ని కొందరు కొని తెచ్చుకుంటున్నారు. పెద్దవాళ్ల లేదా తల్లిదండ్రులు పాటించే వివిధ విధానాలను పిల్లలు అనుసరిస్తారు. ఈ క్రమంలో మొబైల్ ఫోన్లుచ టీవీ, లాప్‌టాప్, కంప్యూటర్ వంటివి అత్యధికంగా వాడడం వలన పిల్లలు సైతం దానినే కోరుకుంటున్నారు. లేని పక్షంలో గొడవకు దిగే పరిస్థితి అనేక నివాసాల్లో మనం చూస్తున్నాం. దీనంతటికీ కారణం వారికి ఉదయం సూర్య నమస్కారం, యోగా, పుస్తక పఠనం, పెద్దవాళ్లు లేకపోయేసరికి వివిధ కథలు పురాణాలు ఉండకపోవడం. 40 సంవత్సరాల క్రితం అత్యధికంగా ఉమ్మడి కుటుంబాలు ఉండేవి. అలాగే ఆ కాలంలో కొందరు నలుగురు నుంచి ఐదుగురు మరి కొంత మంది పదిమం ది పిల్లలు కనేవారు అయినా వంద సంవత్సరాలు జీవించేవారు.

కల్తీని అరికట్టడం అంత సులువైన విషయం కాదు. ప్రభుత్వం చర్యలు తీసుకున్నా అవి వారిని ఏమి చేయలేకపో తున్నాయి. మరో మార్గాన్ని వెతుక్కుని కల్తీకి పాల్పడేవారు రోజురోజుకి పెరిగిపోతున్నారు. మరీ మెట్రో నగరాల్లో ఈ తంతు అత్యధికంగా ఉంది. ముఖ్యంగా విధులు నిర్వహణలో ఉండే పలువురు రహదారులపై హొటళ్లలో ఇష్టానుసారంగా భోజనాలు, తినుబండారాలు తిని షుగర్,డయాబెటిస్ కిడ్నీ సంబంధిత వ్యాధులకు గురవుతున్నారు.

**ఆరోగ్యనికి వీటివల్ల డేంజర్...**

కోల్డ్ స్టోరేజ్ లో పండ్లను పెట్టడం వలన సీజనల్‌గా కాకుండా అన్ సీజన్‌లో దొరికే వివిధ పండ్లు, రసాలు, కూల్‌డ్రింక్‌లు, మద్యపానం, ధూమపానానికి అలవాటైన వారు గుండెపోటుతో బ్రెయిన్ స్ట్రోక్‌తో మరణించడం కూడా అత్యధికంగా చూస్తున్నాం.' అని ఆమె వివరించారు.

ఆయుర్వేద ధరలు అత్యధికం వ్యాపార దోష చేస్తున్నారని ప్రశ్నించగా డాక్టర్ మదుల సమాధానమిస్తూ.. ఆయుర్వేదంలో సహజసిద్ధమైన కషాయాలు తయారు చేస్తారని దాని ప్రాసెస్ కూడా ఆ విధంగా ఉంటుందన్నారు. అలోపతిలో అవేవీ ఉండదని తీసుకోవాల్సిన ఫార్మట్ ప్రకారం పూర్తి చేస్తారనీ దానికి దీనికి చాలా తేడా ఉందని తెలిపారు. అడవులు అంతరించిపోవడం ఒక భాగమైతే ఆ చెట్లను పెంచి దాని ద్వారా రసాయనాలు తయారు చేసి అందించడం వలన ధరలు నిర్దిష్టంగా ఉంటాయని, అలోపతివలె డిస్కౌంట్ ఇచ్చే విధానం కూడా ఇందులో ఉండదన్నారు. ఫార్మాట్ల వారీగా చూసుకుంటే చాలా మార్పులు ఉంటాయన్నారు.

**శారీరక శ్రమ ఎంతవరకు..?**

చాలామందికి శారీరక శ్రమపై అసలు అవగాహన ఉండదని వ్యవసాయం ఇతర పనులు చేసేవారు నిర్దిష్ట సమయాన్ని పాటిస్తూ భోజనాలు చేస్తూ నిరదిష్ట సమయంలో నిద్రపోతారని డాక్టర్ మదుల చెప్పారు. అందుకే వారికి వ్యాధులు ఎక్కువగా రావని కొన్ని జబ్బులు కుటుంబ పర్యపరంగా లేదా వంశపరంగా ఉంటాయని అవి 50 నుంచి 40 వరకు ఉంటాయన్నారు. ప్రస్తు తం ఫ్రిజ్‌లో నిల్వ ఉంచిన పదార్థాలు తీసుకోవడం, వేడి నీళ్ల కోసం హీటర్లు వాడడం, ఆకలి వేస్తున్న సమయంలో ఆకలిని ఆపుకో వడం, నిద్ర వస్తున్న సమయంలో నిద్రపోకపోవడం, ఒకే దగ్గర కూర్చుని పనిచేయడం వంటి వాటి వలన తొందరగా అనారోగ్యాలకు గురవుతారని హెచ్చరించారు.

**ఆరోగ్యానికి పంచ సూత్రాలు..**

ఆకలి వేసే సమయంలో తినడం, సరైన సమయంలో నిద్రపోవడం, సమయపాలనను తప్పకుండా పాటించడం, ప్రాణామయ యోగా ద్వారా ఆలోచన శైలి మంచి విధంగా లేదా మనసుని ఆధీనంలో ఉంచుకోవడం వలన, కుండనీరు, మజ్జిగ, నాన్ వెజ్ కంటే వెజ్ ఆహారాన్ని తీసుకోవడం మంచిదని తెలిపారు.ప్రతి ఒక్క విధానాన్ని సంపూర్ణంగా నమ్మి ఎన్నారైలు సైతం ఆయుర్వేదను మొగ్గు చూపుతున్నారని విషయాన్ని గుర్తించి యోగ, సూర్య నమస్కారం, ఆస్తంగయోగ, ప్రత్యహర, యోగాలతో శరీరాన్ని నిలకడగా ఉంచితే అనారోగ్యాల బారిన పడకుండా ఉంటారన్నారు.

ఆయుర్వేద పై అవగాహన తీసుకురావడానికి ప్రతి నెల ఒకసారి ఉచితంగా అవగాహన శిబిరం ఆరోగ్య సమస్యలు ఏమైనా ఉంటే చికిత్స అందించే ప్రత్యేక ప్రయత్నాలు పంజాగుట్టలోని తమ ఆయుర్వేద సెంటర్లో ప్రారంభించామని దీని కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సమావేశంలో అందరూ భాగస్వాములు కావచ్చు అన్నారు. సోమాజిగూడ రాజభవన్ రోడ్ లోని యశోద హాస్పిటల్ లైన్ లో ఉన్న ఆస్పత్రి కేరళ ఆయుర్వేద లిమిటెడ్‌కు నేరుగా లేదా మొబైల్ నెంబర్లు 998090334/04023378813 ద్వారా సంప్రదించాలని కోరారు.

## ఇందిరానగర్‌లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి

నవతెలంగాణ-బాలానగర్



కూకట్‌పల్లి సర్కిల్ బాలానగర్ డివిజన్ పరిధిలోని ఇందిరానగర్‌లో డ్రయినేజీ, తాగు నీటి పైప్ లైన్ల సమస్య కోసం కాలనీవాసులు ఎమ్మెల్యే మాధవరం కృష్ణా రావు దృష్టికి తీసుకెళ్లారు. ఈ మేరకు ఆయన సోమవారం స్థానిక కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డితో కలిసి ఇందిరానగర్ లోని ఆయా ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు కాలనీలో డ్రయినేజీ సమస్యను పరిశీలించి మంచినీటి సమస్య తలెత్తకుండా పైపులైన్ల నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేసి సమస్యను తక్షణమే పరిష్కరించాలని వాటర్ వర్క్ మేనేజర్ వెంకటేశ్వరరావుకు ఆదేశాలు జారీ చేశారు. ఎంతోమంది నిరుపేదలు ఉండే ఈ కాలనీలో రోడ్లు పూర్తి చేసుకున్నామనీ, త్వరలోనే డ్రయినేజీ, తాగునీటి సమస్యలను కూడా పరిష్కరిస్తామని బస్తీవాసులకు హామీనిచ్చారు.

## క్యాన్సర్ విద్యార్థికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-కూకట్ పల్లి



క్యాన్సర్‌తో బాధపడుతున్న సాటి విద్యార్థికి ఆర్థిక సాయం అందించి తమ అభిమానాన్ని ప్రేమను చాటి చెప్పారు తోటి విద్యార్థులు. కూకట్ పల్లి డివిజన్, దీనబంధు కాలనీకి చెందిన గ్లోబల్ మోడల్ హైస్కూల్‌లో యూకేజీ చదువుతున్న ఆశ్రీత్ క్యాన్సర్ తో బాధపడుతున్నాడు. విషయం తెలుసుకున్న గ్లోబల్ మోడల్ హై స్కూల్ కరస్పాండెంట్ సీహెచ్ వెంకటస్వామి, ప్రిన్సిపాల్ నాగరాజులు ఆ విద్యార్థికి ఆర్థిక సాయం చేయాలని పాఠశాల విద్యార్థులకు సూచించారు. దీంతో విద్యార్థులు తమ తోటి విద్యార్థి మరికొన్ని రోజులు బతకాలని ఆశతో తమ వంతు సహాయంగా, ప్రతి విద్యార్థి తమకు తోచినంత ఆర్థిక సాయం అందజేశారు.

# ఈ సారైనా మెట్రోకు నిధులు విడుదలయ్యేనా..?

- మొత్తం రూ.2500 కోట్లు కేటాయింపు
- పాతబస్తీ మెట్రో విస్తరణకు, ఎయిర్‌పోర్టు మెట్రో ఎక్స్‌ప్రెస్‌కు రూ.500 కోట్ల చొప్పున కేటాయింపు

నవతెలంగాణ-సిటీబ్యూరో



రాష్ట్ర బడ్జెట్‌లో మెట్రో రైల్ ప్రాజెక్టులకు రూ.2500 కోట్లు కేటాయించారు. గతేడాది బడ్జెట్‌లోనూ ఇంచుమించుగా ఇంతే స్థాయిలో నిధులు ప్రతిపాదించారు. కానీ సంబంధిత పనుల కోసం సర్కారు ఒక్క రూపాయి కూడా మంజూరు చేయలేదు. తాజా బడ్జెట్‌లో హైదరాబాద్ రైలు ప్రాజెక్టుకు రూ.1500 కోట్లతో పాటు అదనంగా పాతబస్తీ మెట్రోకు రూ.500 కోట్లు, రెండో దశ మెట్రో రాయదుర్గం నుంచి శంషాబాద్ ఎయిర్‌పోర్టు వరకు 31 కి.మీ మెట్రో ఎక్స్‌ప్రెస్‌కు రూ.500 కోట్లు కేటాయించారు.

**ఈ పైసలతో ముందుకు పడేనా?**

రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్ మెట్రో రెండో దశ ప్రాజెక్టును సాంకేతికంగా, అత్యాధునిక టెక్నాలజీతో ఎయిర్‌పోర్టు మెట్రో ఎక్స్‌ప్రెస్‌ను తీసుకురావాలని నిర్ణయించింది. ఇందుకు డిసెంబర్ 9న రాయదుర్గం టు శంషాబాద్ మెట్రో కారిడార్‌ను సీఎం కేసీఆర్ శంకుస్థాపన చేశారు. ఇప్పటికే మెట్రో నిర్మాణ పనుల కోసం ఐదు కన్సార్షియంలను ఏర్పాటు చేయగా.. ప్రస్తుతం అలైన్‌మెంట్ ఖరారు చేసే యోచనలో కసరత్తు చేస్తున్నారు. రాయదుర్గం నుంచి విమానాశ్రయం వరకు నిర్మించనున్న మొత్తం 31 కి.మీ ఈ మెట్రో కారిడార్‌కు రూ.6250 కోట్లు ఖర్చవుతుందని అంచనా. ఆ ఖర్చును పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తుందని ప్రకటించిన విషయం తెలిసిందే. కానీ సోమవారం శాసనసభలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో ఎయిర్‌పోర్టు మెట్రో ఎక్స్‌ప్రెస్‌కు కేవలం రూ.500 కోట్లు మాత్రమే ప్రతిపాదించింది. ఈ ప్రాజెక్టుకు రూ.6,250 కోట్ల వ్యయం అవుతుంది. కానీ రూ.500 కోట్లు మాత్రమే కేటాయించడంతో ఈ పైసలతో పనులు ముందుకు ఎలా పడుతాయో అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

**పాతబస్తీకి మెట్రో కలేనా..?**

మెట్రో నిర్మాణం పనులు ప్రారంభమై ఆరేండ్లు గడించింది. మొదటి దశ ప్రతిపాదిత కారిడార్‌లో 72 కిలో మీటర్లకు 69 కి.మీ. మేర రైళ్లు పరుగులు పెడుతున్నాయి. కానీ, పాతబస్తీలో 5.5 కి.మీ మార్గం పనులు ఆరేండ్లు గడిచినా అడుగు ముందుకు పడడం లేదు. 2022-23 బడ్జెట్‌లో పాతబస్తీ మెట్రో విస్తరణ పనుల కోసం సర్కారు రూ.500 కోట్లు ప్రతిపాదించింది. కానీ నిధులు మంజూరు చేయలేదు. తాజా బడ్జెట్‌లో మళ్లీ (2023-24) రూ.500 కోట్లు కేటాయించారు. దీంతో పాతబస్తీలో మెట్రో రైల్ పనులు పూర్తవుతాయని అందరూ భావిస్తున్నారు. ఎంజీబీఎస్ నుంచి ఫలక్‌నుమా వరకు 5.5 కి.మీ మార్గం ఏర్పాటు ప్రక్రియకు అవాంతరాలు ఏర్పడి పనులు నిలిచిపోయాయి. వాస్తవానికి చిన్న మార్గమే అయినా వెయ్యికిపైగా ఆస్తులు సేకరించాల్సి ఉంది. ఇందుకు రూ.వంద కోట్లకుపైగా నష్టపరిహారం చెల్లించాల్సి ఉంటుంది. మరో 69 వరకు ప్రార్థనా స్థలాలు దెబ్బతినకుండా మార్గాన్ని రూపొందించడం, మెట్రో పనులు చేపట్టేందుకు అవసరమైన రైట్ ఆఫ్‌వే స్థలాన్ని సేకరించడం వంటి పనులు ఇబ్బందికరంగా మారాయి. ఏండ్ల తరబడి పనులు పెండింగ్ పడుతుండటంతో నిర్మాణ వ్యయం కూడా భారీగా పెరిగే అవకాశం ఉంది. ఎంజీబీఎస్ టు ఫలక్‌నుమా మధ్య మిగిలిన మెట్రో పనులు పూర్తి చేయాలంటే దాదాపు రూ.2వేల కోట్ల వరకు ఖర్చు అవుతుందని అంచనా. మరోవైపు ప్రభుత్వం స్వల్ప కేటాయింపులతో సరిపెడుతోంది. గత బడ్జెట్‌లో రూ.500 కోట్లు కేటాయించినా మంజూరు చేయలేదు. తాజా బడ్జెట్‌లోనూ రూ.500 కోట్లు కేటాయించింది. మరి ఈసారైనా నిధులు మంజూరు చేస్తుందా? లేదా అదే సీన్ రీపిట్ అవుతుందా? అనేది వేచి చూడాల్సిందే.

## వైజ్ఞానిక ప్రదర్శనలతో పెరుగనున్న మేధాశక్తి



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

చిన్ననాటి నుంచే వైజ్ఞానిక ప్రదర్శనలు తయారు చేయడం ద్వారా విద్యార్థుల్లో మేధాశక్తి పెంపొందుతుందని కుత్బుల్లాపూర్ మండల విద్యాధికారి వి. ఆంజనేయులు పేర్కొన్నారు . సోమవారం జగద్గిరిగుట్ట డివిజన్ పరిధి మగ్దూమ్ నగర్ సమీపంలోని భగత్ సింగ్ మార్గ్‌లో గల శ్రీ సాయి విద్యానికేతన్ స్కూల్లో పాఠశాల చైర్మన్, కరస్పాండెంట్, మేడ్చల్ జిల్లా ట్రస్మా ఉపాధ్యక్షులు బీర్రు ఆంజనేయులు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన( ఎడ్యుకేషనల్ ఫెస్ట్ -2023 )వైజ్ఞానిక ప్రదర్శనను మేడ్చల్ జిల్లా ట్రస్మా అధ్యక్షులు కే.రామేశ్వర్ రెడ్డి, పలువురు కరస్పాండెంట్లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు విద్యతోపాటు వారిలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసి ఉన్నతులుగా ఎదగాలని ఆకాంక్షించారు. విద్యార్థులు చదువుకున్న చదువును ప్రయోగాత్మకంగా ప్రాజెక్టులను తయారు చేయడంలో ప్రతిభ చూపిస్తే భవిష్యత్తులో సత్ఫలితాలు సాధిస్తారని పునరుద్ఘాటించారు. ఇలాంటి ప్రాజెక్టులు భవిష్యత్తులో ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. ప్రస్తుతం విద్యా వ్యవస్థలో వస్తున్న మార్పులకు అనుగుణంగా ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు అన్ని విధాలుగా ప్రోత్సహించాలనీ, అప్పుడే అనుకున్న గమ్యాన్ని సాధిస్తారన్నారు. విద్యతోపాటు శాస్త్ర సాంకేతిక రంగంలో రాణించి దేశ ప్రతిష్ఠను ఇనుమడింపజేయాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం విద్యార్థులు తయారు చేసిన పలు నమూనాలను విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో కలిసి తిలకించారు. ప్రదర్శనలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రశంసించారు. పాఠశాల యాజమాన్యాన్ని, అధ్యాపక బృందాన్ని, మండల విద్యాధికారి ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ బీర్రు శోభారాణి, పలు పాఠశాలల కరస్పాండెంట్లు వినోద్ జాదవ్, ప్రవీణ్ రెడ్డి, శ్రీనివాసరెడ్డి, జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కమిటీ సభ్యులు చంద్రయ్య, ఉపాధ్యాయులు భాగ్యరేఖ, కృష్ణవేణి, మల్లేశ్వరి, కే.రజిత, రత్న కుమారి, అన్నే ఫాతిమా, ప్రశాంతి, సుభాషిని, లక్ష్మీ ప్రసన్న, సాజిత పాల్గొన్నారు.

## హత్ సే హాత్ జోడో యాత్ర అడ్డగింపు



నవతెలంగాణ-బాలానగర్

ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ అధికార పార్టీ నాయకులు అప్రజాస్వామికంగా వ్యవహరించడం హేయ మైన చర్య అని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి జ్యోత్స్నా శివారెడ్డి అన్నారు. సోమవారం భారత్ జోడో యాత్రకు కొనసాగింపుగా హత్ సే హాత్ జోడో యాత్రను కొంపల్లి లోని ఉమామహేశ్వర కాలనీలో ప్రారంభించారు. కాలనీ లో ముందుకు సాగుతున్న యాత్రను బీఆర్ఎస్ కార్యక ర్తలు అడ్డుకుని తీవ్ర వాగ్వాదానికి దిగారు. దీంతో ఆగ్రహానికి గురైన జ్యోత్స్నా శివారెడ్డి దేశ ఐక్యత, ప్రగతి కోసం, బడుగు, బలహీన, పీడిత వర్గాలు, పేద ప్రజల సంక్షేమం కోసం భారత్ జోడో యాత్రకు కొనసాగింపుగా ప్రారంభమైన ఈ యాత్రను బీఆర్ఎస్ కార్యకర్తలు అడ్డుకోవడం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమే అన్నారు. ప్రతి వర్షా కాలంలో వరదలతో ఆర్థికంగా, మానసికంగా, ఆరోగ్యపరంగా సతమతమవుతున్న కొంపల్లి, ఉమామహే శ్వర కాలనీ ప్రజల సమస్యలు తెలుసుకుంటూ, రాహుల్ గాంధీ ఐక్య సందేశాన్ని ప్రజలకు చేరువ చేస్తుంటే దిగజారుడు తనంతో ప్రజాస్వామ్యాన్ని అవహేళన చేస్తూ, అమాయక ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా హత్ సే హాత్ జోడో యాత్రను అడ్డుకోవడం పై ప్రజలే సరైన సమాధానం చెబుతారన్నారు. అనంతరం కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్ కార్యకర్తలపై పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రతినిధి కొలన్ హనుమంత్ రెడ్డి, శివ కుమార్ గౌడ్, బైరి ప్రశాంత్ గౌడ్, ఉపేందర్ రెడ్డి, కావలి గోపాల్, వెంకటయ్య, కందాడి సుదర్శన్ రెడ్డి, ఉమామహేశ్వర కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

## అంబులెన్స్ ప్రారంభం

నవతెలంగాణ-కూకట్‌పల్లి



టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి చేపట్టిన హత్ సే హత్ జోడో అభియాన్ యాత్ర ప్రారంభం సందర్భంగా కూకట్ పల్లి 121 డివిజన్ ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిముక్కల విశ్వ తేజేశ్వర్ రావు ఆధ్వర్యంలో అంబులెన్స్‌ను ఏర్పాటు చేశారు. ఈ అంబులెన్స్‌ను కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ సీనియర్ నాయకులు, టీటీపీసీసీ డెలిగేట్ సభ్యులు గొట్టిముక్కల వెంగళరావు జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బషీర్ భాయ్, గుడేపు నాగార్జున, సునీల్ యాదవ్, అరవింద్ రెడ్డి, నాగార్జున, గురు మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## డివిజన్ సమస్యలపై జోనల్ కమిషనర్‌కు నివేదిక

నవతెలంగాణ-కూకట్ పల్లి



కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ మమతను వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆల్విన్ కాలనీ డివిజన్ పాదయాత్ర సందర్భంగా తమ దృష్టికి వచ్చిన సమస్యలను పరిష్కరించాలని గజ్జల యోగానంద్ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని ఆల్విన్ కాలనీ డివిజన్‌లో జనవరి 23వ తేది నుంచి ఫిబ్రవరి 5 వ తేదీ వరకు నిర్వహించిన పాదయాత్రలో ప్రజా సమస్యలైన, రోడ్లు సరిగ్గా లేకపోవడం, డ్రైనేజ్ సమస్య, నీటి కొరత, వీధి దీపాల కొరత, ఎక్కడి చెత్త అక్కడే నిలువ ఉండడం, మొదలగు సమస్యలను ప్రజలు మా దృష్టికి తీసుకువచ్చారనీ. ఈ సమస్యల నివేదికను జోనల్ కమిషనర్‌కు అందించి త్వరలోనే వీటిని పరిష్కరించాలని కోరినట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో విజిత్ వర్మ, రామరాజు, కేశవ రావు, రమేష్, రామకృష్ణ, కమలాకర్, గణేష్, ఉపేందర్, పాల్గొన్నారు.

## బడ్జెట్ కేటాయింపుల వరకే పరిమితమైన ప్రభుత్వం

నవతెలంగాణ-దుండిగల్



2014 నుంచి నుండి నేటి వరకు దళిత సంక్షేమానికి కేటాయిస్తున్న బడ్జెట్ కాగితాల్లో అంకెలు పెరుగుతున్నాయి కానీ పెరిగిన అంకెల్లో సగం కూడా ఖర్చు చేయట్లేదనీ, సగం కూడా ఖర్చుకానీ సంకెలు పెరిగితే దళితులకు ఒరిగేదేంటని కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీఎస్) జిల్లా కమిటీ విమర్శించింది. దళితుల మౌలిక ప్రయోజనాల కోసం ప్రతి పైసా ఖర్చు చేయాలని కేవీపీఎస్ జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. బడ్జెట్‌లో నిధుల కేటాయింపు పెంపుదలను బట్టి హర్షం వ్యక్తం చేయాల్సిందే తప్ప అది ఖర్చు చేయని వైనాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్టు కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగనిగళల బాలపీరు తెలిపారు. ఎస్సీ ప్రత్యేక అభివృద్ధి నిధి కింద గతేడాది రూ.33,907కోట్లు కేటాయిచగా.. ఈసారి రూ.36,750 కోట్లు కేటాయించారని తెలిపారు. నిధులను ఖర్చు చేయకుండా దళిత సాధికారత ఎలా సాధ్యం అన్నారు. ప్రత్యేక నోడల్ అధికారిని నియమించి ప్రత్యేక అభివృద్ధి నిధులు ఖర్చు చేయాలన్నారు. ఆ నిధులు ఖర్చు చేయకపోతే దళితుల బడ్జెట్ కాగితాల్లోనే నిధులు కన్పిస్తాయన్నారు. దళితుల ఇండ్లు, విద్య ఉపాధి, వైద్యం, తాగునీరు, విద్యుత్ వంటి మౌలిక సమస్యలు ఎలా పరిష్కరిస్తారని చెప్పారు. దళిత బంధు కోసం గతేడాది కేటాయించిన రూ.17,700కోట్లు, ఈ ఏడాది కూడా నియోజకవర్గానికి 1100 మందికి దళిత బంధు ఇస్తామన్నారనీ, గత నిధులు కూడా విడుదల కాక దళితబంధు నత్తనడకలో ఉందన్నారు. మూడెకరాల భూమి ఊసేలేదన్నారు. దళిత సంక్షేమం కింద 40శాఖలకు కేటాయిస్తున్న సక్రమంగా ఖర్చు చేయడం లేదన్నారు. దళితుల ఉచిత విద్యుత్ 200 యూనిట్లకు పెంచి దాని కోసం నిధులు కూడా పెంచాలన్నారు. అంబేద్కర్ ఓవర్సీస్ ఉన్నత విద్య కోసం ఏటా కనీసం 2000 మందిని విదేశాలకు పంపాలన్నారు.

## కేపీహెచ్‌బీ డివిజన్ అభివృద్ధే లక్ష్యంగా ముందుకు



నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

కేపీహెచ్‌బీ డివిజన్ అభివృద్ధే లక్ష్యంగా ముందుకు వెళుతున్నామని స్థానిక డివిజన్ కార్పొరేటర్ మందడి శ్రీనివాస్ రావు అన్నారు. సోమవారం డివిజన్ పరిధిలోని 6వ ఫేస్‌లోని మల్టీపర్పస్ క్రీడా ప్రాంగణాన్ని, మోడల్ మార్కెట్ ను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన అక్కడున్న క్రీడాకారులను మౌలిక సదుపాయాలపై ఆరా తీశారు. అనంతరం మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్, ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు నాయకత్వంలో కేపీహెచ్‌బీ డివిజన్‌లో ఎక్కడ ఎలాంటి సమస్య లేకుండా అభివృద్ధి లక్ష్యంగా ముందుకు వెళుతున్నామన్నారు. ఎక్కడ ఖాళీ స్థలాలు ఉన్నా ప్రజలకు ఉపయోగపడే విధంగా కమ్యూనిటీ హాళ్లు, పార్కులు క్రీడా మైదానాలుగా తీర్చిదిద్దుతున్నామన్నారు. భవిష్యత్ తరాలకు ఇవి ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. యువత వీటిని సద్వినియోగం చేసుకుని క్రీడల్లో రాణించి దేశానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు, అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రభుత్వాల వ్యతిరేక విధానాలను ప్రజలకు తెలియజేస్తాం

నవతెలంగాణ-బాలానగర్




హథ్ సే హథ్ జోడో అభియాన్ కార్యక్రమాన్ని సోమవారం కూకట్ పల్లి నియోజక వర్గంలో పీసీసీ సభ్యులు డా.సత్యం శ్రీరంగం ప్రారంభించారు. బాలానగర్ డివిజన్ పరిధిలోని ఫిరోజ్ గూడలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసిన అనంతరం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ముందు నాయకులతో బైఠాయించి తమ నిరసనను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డా.సత్యం శ్రీరంగం మాట్లాడుతూ రాహుల్ గాంధీ సందేశాన్ని కూకట్ పల్లి నియోజక వర్గ ప్రజలకి ఇంటింటికీ వెళ్లి తెలియజేస్తామన్నారు. ఇప్పటికే కాంగ్రెస్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రెండింటి మీద చార్జి షీట్ విడుదల చేసిందనీ, అనేక అబద్ధపు వాగ్దానాలు చెప్పి అధికారంలో వచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వం నేటికీ అవి నిర్వహించలేదనీ, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, నిరుద్యోగ భృతి వంటి హామీలు అమలు చేయలేదనీ, దేశంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థల్ని తెగనమ్ముకుంటూ, కేవలం మతం ఆధారంగా దేశాన్ని విచ్ఛిన్నం చేసే విధంగా ప్రయత్నం చేస్తుందన్నారు. ఆ ప్రయత్నాల్లో ప్రజలను చైతన్య వంతం చేసే దిశగా భారత్ జోడో యాత్ర, హథ్ సే హథ్ జోడో అభియాన్ ఒక ప్రధాన లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి పుష్పారెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు దుర్గారాణి, ఏ బ్లాక్ అధ్యక్షులు పి.నాగిరెడ్డి, నల్లోల రాజేందర్, మధు మోహన్, జావీద్ ఆలీ, విట్టల్ రెడ్డి, కొన్నింటి శామ్యూల్, బంధిగ బాల నర్సింహ, నరసింహ యాదవ్, జ్యోతి, మొయినోద్దీన్, చిటుకోరు కృష్ణ, క్రిష్ణ రాజ్ పుత్, మట్టే ప్రసన్న కుమార్, మధు గౌడ్, మహేందర్, ముఖేందర్, హేమంత్, జల్లా శివ, సూర్య, శేఖర్ గజానంద్, మాదరి శ్రీను, భరత్, పుట్టపాక మధు, చంటి సింగ్ పాల్గొన్నారు.

---

**IN THE COURT OF THE HON'BLE III SR. CIVIL JUDGE : CITY CIVIL COURT: AT SECUNDERABAD.**
**E.P. No. 71 OF 2018 IN O.S.No. 2685 OF 2008**

Between:-
M/s. Margadarsi Chit Fund Pvt.Ltd. .....Decree Holder
And
Mr. Mohd Shameem Pasha & Others .....Judgement Debtors.

To
Mr.Mohd Shameem Pasha,
S/o. Mohd Younus,
R/o. H.No.93(old), New: 3-3-76,
Kharkhana Bazar, Kharkhana,
Secunderabad. .....JD.No. 01

Please take notice that the above E.P. is filed aganist you for recovery of Rs. 2,02,671/- (Rupees Two Lakh Two Thousand Six Hundred and Seventy One Only) and the same posted to: 15/02/2023 for your appearance in the court at 10.30 a.m. If you fail to attend the court on that day the matter will be heard and decided exparte.

// BY ORDER OF THE COURT //
Mr. M.Rahul & A.Lavan Kumar
ADVOCATE FOR DECREE HOLDER,
Flat No. 405, B-block, Mahalaxmi Estates,
Nizampet Road, Kukatpally, Hyderabad.

---

**IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE R.R.DISTRICT: AT:: CHEVELLA**
**O.S.No.16 of 2014**

Between:
Paili Lakshmi and Another Petitioners/Plaintills
And
Paili Pochaiah (Died as per LR's) and Others ......Respondents/Defendants
And
Sent. Gowri and Others ....Proposer Respondents/ Defendants No. 6 to 9

To,
Smt. Aruna Deshpande, W/o. Sri Purushotham Deshpande,Aged about 60 years, Occ: House Wife,R/c: H.No. 9-2-113, Langer House, Hyderabad. ....Proposed Defendant No 7

Please take notice that the Plaintiffs filed the above Suit for Partition and Separate Possession against Defendants & in the said case you arrayed as Proposed Defenant No. 7 where in you are required to enter appearance persoaly or through an Advocate an 21-02-2023 at 10:30 A.M. in the above said Court. failing which the matter will be decided basing on the documents available on record in your absence.

By Order of the Court
B. KUMAR YADAV
Advocate
Ph: 9951871995
o/o: Opp: Upparpally Court Comples ,Rajendranagar

---

**IN THE COURT OF THE HON'BLE VIII ADDITIONAL DISTRICT JUDGE RANGA REDDY DISTRICT, AT: L.B.NAGAR**
**O.S.NO.222 of 2021**

BETWEEN:
KADARI JANGAIAH .. PLAINTIFF
A N D
KADARI NARAYANA And others .. DEFENDANTS

To
D-8 A.V.KRISHNA REDDY, S/o Kondala Reddy, Aged about 51 years, R/o H.No.17-1-391/S 518, Singareni Colony, Saidabad, Hyderabad.

NOTICE

The Plaintiff had filed the above suit for Partition and Separate Possession in respect ofAgriculture Land admeasuring Ac.18.19 Gts in Sy.No.265, situated at Lemoor Village, Kandukur Mandal, Ranga Reddy District and bounded on North: Land of Keshava ReddyandBagavanth Reddy, South: Land of Prakash Reddy, East: Land of Kondal Reddy and West: Land of Keshava Reddy. The Hon'ble Court was pleased to order for publicationof thisnotice for your appearance in the above suit and the matter is posted to 24.02.2023at 10.30a.m. and therefore you may appear before this Hon'ble Court either personally or throughyour authorized counsel or otherwise the matter will be adjudicated in due process of Law. Hence, this Notice.

[BY ORDER OF THE COURT]
Sd/-
P.SREEPAL REDDY,
Advocate,
Plot No.305, Aditya Residency, CTO Colony, Kothapet, Ranga Reddy District.

---

**IN THE COURT OF THE HON'BLE II ADDL. DISTRICT JUDGE, RANGA REDDY DISTRICT, AT L.B.NAGAR.**
**O.S. No. 877 OF 2013**

BETWEEN:-
Smt. J.Vasantha ..... Plaintiff
AND
Sri. Ch. Ram Reddy (Died) And others ... Defendants

To,
1. B. Vasundhara w/o Pratap Reddy, aged about 52 years, Occ : Housewife, R/o 16-11-469/1/a, Moosarambagh, Beside Devaki Apartments, Malakpet, Hyderabad.
2. Gurram Shalini Reddy w/o Chandra Shekar Reddy, aged about 47 years, Occ : Housewife, R/o 16-2-835/20/A, Saidabad Colony, Near Sri Ram Medical Shop, Saidabad, Hyderabad. .... Defendant No. 8 & 9

NOTICE

That the above named plaintiff have filed the above said suit for Partition against you and others and the said matter is posted on 13-02-2023. If you are having any claim or objection, then you may appear before the above said Hon'ble Court on the said date at 10.30 a.m. either in person or through the counsel, failing which the matter will be decided in your absence as per law.

//BY ORDER OF THE HON'BLE COURT//
K. RAVINDER REDDY
P. SRINIVAS REDDY
MD. HABEEB
Advocates
Cell : 7032939767, 7013846315

---

**IN THE COURT OF HON'BLE PRL.JUNIOR CIVIL JUDGE AT VIKARABAD**
**O.S.NO.100/2019**

Between:-
Mohd.Nizamuddin .....Plaintiff
And

**Summons/Notice to Defendant No.1 to 5&8 (U/o Rule 20 of CPC)**

To
1. Smt. Nasreen Begum W/o late Syed Saleem @ Md. Saleem, Aged 50yrs, Occ: Household,
2. Syed Shoeb S/o Late Syed Saleem Aged 23yrs, Occ: Pvt. Service,
3. Syed Nasser S/o. Late Syed Saleem, Aged 21yrs, Occ: Labour
4. Syed Arif S/o. Late Syed Saleem, Aged 19yrs, Occ: Pvt. Service 1 to 4 all R/o. H.No.8-B-243/47/1, Fathe Shah Nagar EDI Bazar Charminar, Yakutpura, Hyderabad.
5. Zameer S/o. Late Maroof Ali, Aged 45 yrs, Occ: Agrl and Labour, R/o. H.No.26-112, Roda Mistri Nagar, IDA Jeedimetla, Quthbullapur (M)
8. Mohd Qasim S/o. Mahboob Ali, Aged 51yrs, Occ: Business, R/o.H.No.19-129, Near Aqsa Masjid Roda Mistri Nagar, IDA Jeedimetla, Qutbullapur (M), R.R.Dist. ....Defendant No.1 to 5&8

Take notice that the above suit is filed for Declaration and Consequential Injunction in respect of Agrl lands 1) Sy.No.25/AA admg.Ac.1-14 gts along with an irrigation well in it and 2) Sy.No.27/E admg.Ac.2-05 gts total admg.Ac.3-19 gts situated at Jamshedpur (V), Marpally (M), Vikarabad Dist against all of you and the summons/notices could not be served in ordinary way through court and RP inspite of Several Processes and hence the Hon'ble Court ordered for substitute service and the same is posted on 09-03-2023 for your appearance.

Therefore you are required to be present in the court of Hon'ble Prl Junior Civil Judge, at Vikarabad either personally or through an Advocate at 10.30 AM on 09-03-2023, along with proper documents, failing which the suit will be decided on the basis of material available before the Hon'ble Court.

Hence this Notice
//BY THE ORDER OF THE HON'BLE COURT//
N.BASWARAJ
V.TULSI RAM
Advocates,
Vikarabad
Cell No.9440710900

---

**IN THE COURT OF HON'BLE PRL.JUNIOR CIVIL JUDGE AT. VIKARABAD**
**OS.NO.291/2021**

Between:-
Smt.Ameena Begum and others .....Plaintiffs
And

**Summons/Notice to Defendant No.7, 11 to 16 (U/o Rule 20 of CPC)**

To
7. Ameena @ Amani Begum W/o Syed Naseer, D/o. Jaffar Hussain, R/o. H.No.9-19, Mahatma Gandhi Puram, Sanath Nagar, Hyderabad.
11. Shareefa Begum Died per LRs, Syed Afzal S/o.Syed Yousuf, Occ: Business.
12. Syed Mohsin S/o Syed Yousuf, Occ: Business,
13. Syed Naseer S/o. Syed Yousuf, Occ: Business,
14. Smt.Razia Begum D/o.Syed Yousuf, Occ: Household,
15. Smt.Naseema Begum D/o Syed Yousuf, Occ: House hold,
16. Smt. Salma Begum D/o Syed Yousuf, Occ: House hold. 11 to 16 are R/o. H.No.2-182, Tekulapally (V), Mominpet Mandal, Vikarabad District .....Defendants 7, 11 to 16

Take notice that the above suit is filed for Partition and Separate Possession in respect of Agrl land in Sy.No.409 admg.Ac.15-30gts situated at Tekulpally (V), Mominpet (M), Vikarabad District against all of you and the summons/ notices could not be served in ordinary way through court and RP inspite of Several processes and hence the Hon'ble Court ordered for Substitute service and the same is posted on 28-02-2023 for your appearance.

Therefore you are required to be present in the court of Hon'ble Prl Junior Civil Judge, at Vikarabad either personally or through an Advocate at 10.30 AM on 28-02-2023, along with proper documents, failing which the suit will be decided on the basis of material available before the Hon'ble Court.

Hence this Notice
//BY THE ORDER OF THE HON'BLE COURT//
N.BASWARAJ
V.TULSI RAM
Advocates,
Vikarabad
Cell No.9440710900

---

**IN THE COURT OF THE HON'BLE IX ADDL CHIEF JUDGE, CITY CIVIL COURT AT: HYDERABAD**
**EP NO. 203 OF 2017 IN ARB. NO. 779 OF 2014**

Between:-
M/s SHRIRAM CITY UNION FINANCE LTD. (HIMAYAT NAGAR). .....DECREE HOLDER
AND
G. Santosh & OTHERS. .....JUDGMENT DEBTORS

To
G. Santosh, S/o Venugopal aged about Major R/o H.No 3-3-116/1, Chappal Bazar, Quthbiguda, Hyd. .JDR NO. 01

**TO WHOMSOEVER IT MAY BE CONCERN**

In the above mentioned EP, the below mentioned property is brought for Sale to realize the Decree Debt of Rs.23,34,309 /- Auction is going to be held on 24/02/2023 AT COURT PREMISES AT 10.30 A.M. Therefore whoever is interested in purchasing the property can attend and participate in the bid which is opened to everyone.

**SCHEDULING PROPERTY OF JDR No.4**

Details of the Property to be attachment and sale against Judgement Debtor No.4 mentioned below:

All that the portion of house bearing No. 3-3-116/1, Admeasuring 87.33 SqYds, situated at Chappal Bazar, Quthbiguda, Hyderabad and bounded By :
NORTH: H.No; 3-3-115 & 116,
SOUTH: Part of House No. 3-3-116/1 sold to Mukveendera Singh and Another
EAST: H.No; 3-3-116, WEST: Road

The terms and conditions of the sale may be ascertained from the Bailiff of the said court.

(BY ORDER OF THE COURT)
S.RAVI KANTH
Advocate
(Counsel for the Decree Holder)
Hyderabad.

---

**IN THE COURT OF HONORABLE JUNIOR CIVIL JUDGE: R.R.DIST AT HAYATHNAGAR**
**O.S. NO 273 OF 2022**

Between:-
Thirumani Varalaxmi,& Another .....PLAINTIFFS
AND
1.Ch. Venkat Reddy & others .....DEFENDANTS

To
1.Ch Venkat Reddy S/o Buchi Reddy, Aged 43 years, Occ: Agriculture (Defendant no1)
2. Kandala Ranga Reddy S/o Venkat Reddy, Aged about 8 vears, Occ : Agriculture (Defendant no2)
3 Ch Prabhaker Reddy S/o Buchi Reddy, Aged 46 years, Occ : Agriculture
All R/o Upperguda colony,Koheda village. Abdullapurment Mandal, R.R. District. (Defendant no3)

NOTICE

Take notice that the above Plaintiffs have filed the above suit against no 1 to 3 of you for perpetual injunction restraining from illegal interference in to the plaintiffs Agricultural land i.e suit schedule of property. After filing of the above suit, the plaintiffs several times have deposited process, and the same was issued against no 1 to 3 of you but no1 to 3 of you have avoided and evaded in receiving of the same, seeing your indifferent attitude finally the plaintiffs brought to the notice of the Hon'ble court, then this Hon'ble court after verification of Record, was pleased to passed orders for substitute of service by way of Paper publication intimating and informing the same and the above case was posted on 23-02-2023, for your appearance, make it convenience on the said date either in person or through an advocate at about 10 30 A.m, before the said Hon'ble court, along with your objections if any to defend the same, failing which the matter will be decided in your absence as exparte.

(By order of the court)
M/S BOMMAW RAZAIAH
ADVOCATES
off H.NO.11-7-271. Plot no 57
Beside PVT Market lane, Kothapet
HYDERABAD-35

## అంత్యక్రియలకు ఆర్థిక సాయం



నవతెలంగాణ-జవహర్‌నగర్

జవహర్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని 17వ డివిజన్ శాంతినగర్‌కు చెందిన మేరీ కుటుంబంతో కలసి నివాసం ఉంటున్నారు. నాలుగు రోజుల క్రితం అనారోగ్యంతో బాధపడుతున్న మేరీని ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ పరిస్థితి విషమించడంతో చనిపోయిన విష యాన్ని స్థానికులు, కుటుంబ సభ్యుల ద్వారా తెలుసుకున్న 17వ డివిజన్ కార్పొరేటర్ అళగిరి చిత్ర సుబ్రహ్మణ్యం మృతుని కుటుంబ సభ్యులను ఓదార్చి అంత్యక్రియల నిమిత్తం మేరీ అన్న యేసుకు ఆర్థిక సాయం అందించారు.

## కంటి వెలుగును సద్వినియోగం చేసుకోండి



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

కంటి సమస్యలు ఉన్న వారు కంటి వెలుగు శిబిరాన్ని సద్విని యోగం చేసుకోవాలి అని నేరేడ్‌మెట్ డివిజన్ కార్పొరేటర్ కొత్తప ల్లి మీనా ఉపేందర్ రెడ్డి అన్నారు. సోమవారం డివిజన్ పరిధి లోని జెజె నగర్ కమ్యూనిటీ హాల్‌లో ఏర్పాటు చేసిన కంటి వెలు గు కార్యక్రమన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు. ఆధార్ కార్డు జిరాక్స్ వెంట తీసుకుని రావాలని సూచించారు. కంటి వైద్యులు కండ్లను పరీక్షించి, అవసరమైన వారికి ఉచితంగా కంటి అద్దాలను ఇస్తారని చెప్పారు. కంటి ఆపరేషన్ అవసరమైన వారికి ఇక్కడ ఉచితంగా చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మల్కాజిగిరి సర్కిల్ వైస్ ప్రెసిడెంట్ ఉపేం దర్‌రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ఎస్ఆర్ ప్రసాద్, శివ,రాజు, మహేష్, రాజేష్, మధుసూదన్ రెడ్డి, సాయి గౌడ్, నవీన్, కిషోర్, శ్యామ్ ప్రసాద్, వైద్యులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు సాధారణం

- మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా నూతన కలెక్టర్ అమోయ్ కుమార్




నవతెలంగాణ-మేడ్చల్‌కలెక్టరేట్

ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి బదిలీలు సర్వసాధారణమనీ, ఈ విషయంలో వారు ఏ ప్రాంతానికి బదిలీపై వెళ్ళినా తమకంటూ ఒక గుర్తింపును, మంచి పేరు సంపాదించుకోవాలనీ, ఈ విష యంలో మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గా విధులు నిర్వ హించిన రంగారెడ్డి జిల్లా కలెక్టర్ గా బదిలీపై వెళ్ళిన హరీశ్ తనకు సోదర సమానులనీ, తాము రంగారెడ్డి జిల్లాలో కలిసి పని చేశా మని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా నూతన కలెక్టర్ అమోయ్ కుమా ర్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నూతన కలెక్టర్ అమోయ్ కుమార్ కు స్వాగతం, బదిలీపై వెళ్ళి కలెక్టర్ హరీశ్ కు ఆత్మీయ వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అమోయ్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో ఏడాదిన్నర పాటు విధులు నిర్వహించి మరింత అభివృద్ధి చేసి మంచి పేరు తెచ్చిన ఘనత హరీశ్ కు దక్కుతుందన్నారు. ఈ విషయంలో తాము రంగారెడ్డి జిల్లాలో కలిసి పని చేశామని అయన తెలిపారు. హరీశ్ అన్ని రంగాల్లో మంచి పట్టు, బాధ్యత కలిగిన వ్యక్తిగా పేరు సంపాదించారనీ, ఆయన జిల్లాకు చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ఎప్పటికీ గుర్తుంటాయని కొని యాడారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ విధులు నిర్వహించి న ఆయన బదిలీపై వెళ్ళారని అయినప్పటికీ ఆయన సహకారం జిల్లాకు తీసుకుంటామన్నారు. రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌గా బదిలీపై వెళ్ళిన హరీశ్ మాట్లాడుతూ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో తాను 18 నెలల పాటు బాధ్యతలు నిర్వహించాననీ, ఎంతో ఆనందంగా అందరు అధికారులతో కలిసి మెలసి పని చేసేవారమని గుర్తు చేశారు. జిల్లాలో తాను పని చేసిన సమయంలో అన్ని శాఖల అధి కారులు, సిబ్బంది ఎంతో సహకరించారనీ, వారి సహకారం ఎప్పటికీ మరువలేనిదని హరీశ్ పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా ధరణి, జీవో 58, 59 విషయాల్లో అధికారులు ఎప్పటికప్పుడు పనులను పూర్తి చేసి ఏమాత్రం పెండింగ్ లేకుండా చేయడంలో వారి పాత్ర ఎంతో ఉందని తెలిపారు. కరోనా సమయంలో జిల్లా స్థాయి అధికారులతో పాటు కింది స్థాయి అధికారులు, సిబ్బంది చేసిన సేవలు ఎప్పటికీ మరువలేనివని వివరించారు. ప్రస్తుతం జిల్లాకు కలెక్టర్‌గా బదిలీపై వచ్చిన అమోయ్ కుమార్ సమర్థవం తమైన వారనీ, ఆయన హయాంలో మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా మరింత అభివృద్ధి పథంలో దూసుకెళ్తోందని చెప్పడంలో ఏమా త్రం సంకోచంలేదన్నారు. జిల్లా అదనపు కలెక్టర్ నర్సింహారెడ్డి మాట్లాడుతూ కలెక్టర్లు అమోయ్ కుమార్, హరీశ్ రాష్ట్రంలోనే చురుకైన అధికారులుగా మంచి పేరు సంపాదించారనీ, వీరి ఆధ్వ ర్యంలో రెండు జిల్లాలు మరింత అభివృద్ధి చెందుతాయని ఆకాం క్షించారు. పలువురు జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు జిల్లా కలెక్టర్ హరీశ్ చేసిన పనులను గుర్తు చేస్తూ ఆయన సేవలను కొనియాడారు. ఇద్దరు కలెక్టర్లను కీసరగుట్ట నుంచి వచ్చిన వేద పండితులు ఆశీర్వదించారు. ఈ సందర్భంగా కలెక్టర్లు పూలమాల లు, శాలువాలు, జ్ఞాపికలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు నర్సింహారెడ్డి, అభిషేక్ అగస్త్య, జిల్లా రెవె న్యూ అధికారి లింగ్యానాయక్, టీజీఓ అధ్యక్షుడు, డీసీఓ శ్రీనివాస్ మూర్తి, ట్రెస్మా జిల్లా అధ్యక్షులు గౌతమ్ కుమార్, కలెక్టరేట్ ఏవో వెంకటేశ్వర్లు, జిల్లాలోని మేయర్లు, మున్సిపల్ చైర్మన్‌లు, కమిషనర్లు, కౌన్సిలర్లు, జెడ్పీటీసీలు, ఎంపీపీలు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు, ఆయా శాఖల అధికారులు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు నిర్మాణ పనులు వేగవంతం చేయండి

- మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్



నవతెలంగాణ-బేగంపేట్

రోడ్డు నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అధికారులను ఆదేశిం చారు. సోమవారం రాంగోపాల్ పేట డివిజన్‌లోని ఓల్డ్ గ్యాస్ మండి, మేకల బండ ప్రాంతాల్లో మంత్రి వివిధ శాఖల అధికారులతో కలిసి పర్యటించారు. ఈ సంద ర్భంగా ఓల్డ్ గ్యాస్ మండి లోని శ్రీ ఉప్పలమ్మ ఆలయం వద్ద రూ.45 లక్షలతో చేపట్టిన రోడ్డు పనులు అసంపూ ర్తిగా ఉండటం చూసి మిగిలిన రోడ్డు పనులను రెండు రోజుల్లో పూర్తి చేయాలని ఆదేశించారు. ఆలయం పక్కన ఉన్న వ్యర్థాలను వెంటనే తొలగించాలని ఆదేశించారు. మంత్రి తన వ్యక్తిగత నిధులతో పునర్నిర్మిస్తున్న ఉప్పలమ్మ ఆలయాన్ని కూడా సందర్శించారు. అనంతరం మేకలబం డ కమ్యూనిటీ హాల్‌ను స్థానిక ప్రజల విజ్ఞప్తి మేరకు సందర్శించారు. ఈ సందర్భంగా కమ్యూనిటీ హాల్‌లో టాయిలెట్స్ మరమ్మతులు చేయాలనీ, ప్రహరీ గోడ మర మ్మతులు చేపట్టాలని కోరారు. వెంటనే చర్యలు తీసుకోవా లని అధికారులను ఆదేశించారు. కమ్యూనిటీ హాల్ ఆవరణలో మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంపొందించే విధంగా చర్యలు తీసుకోవాలని చెప్పారు. మంత్రి వెంట మాజీ కార్పొరేటర్ అత్తిలి అరుణ, ముకుంద రెడ్డి, సుదర్శన్, శానిటేషన్ శ్రీనివాస్, తహసీల్దార్ శైలజ, నాయకులు అత్తిలి మల్లిఖార్జున్, మనోజ్, కాలనీకి చెందిన జగన్, మహేష్ గౌడ్, వినయ్, తదితరులు ఉన్నారు.

## 'ప్రజావాణి' ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

- మంత్రి తలసాని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ నర్సింహారెడ్డి
- ప్రజావాణికి 76 ఫిర్యాదులు



నవతెలంగాణ-మేడ్చల్‌కలెక్టరేట్

జిల్లా వ్యాప్తంగా ప్రజావాణిలో ప్రజలు ఇచ్చిన దరఖాస్తులను ఆయా శాఖల అధికారులు సత్వరమే పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ నర్సింహారెడ్డి అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లోని ప్రజావాణి సమావేశ మంది రంలో నిర్వహించిన ప్రజావాణిలో జిల్లా రెవెన్యూ అధికారి లింగ్యానాయక్‌తో కలిసి జిల్లాలోని ఆయా ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు తమ సమ స్యలు తీరుతాయని ఎంతో నమ్మకంతో దూర ప్రాంతాల నుంచి వస్తారనీ, దీన్ని దృష్టిలో పెట్టుకుని సంబంధిత శాఖల జిల్లా అధికారులు వీలైనంత వరకు ఎప్పటి సమస్య లకు సంబంధించి పరిష్కారాలు అప్పటికప్పుడు పరిష్కరిం చేలా ప్రత్యేక చొరవ తీసుకోవాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా వచ్చిన 76 దరఖాస్తులను స్వీకరించారు. అనంతరం ఆయా శాఖల వారికి వాటిని అందచేసి వెంటనే పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



బీఆర్ఎస్ నాయకులు ప్రభాకర్ రెడ్డి జన్మదిన వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు ఆయనను కలిసి పూల బొకే, శాలువతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు కుమారుడు, ఎంఎస్ ఎస్ ఓ చైర్మన్ మైనంపల్లి రోహిత్ బాబును కలిశారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. నవతెలంగాణ-నేరేడ్‌మెట్

## బోయిన్‌పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారం



నవతెలంగాణ-కంటోన్మెంట్

బోయిన్‌పల్లి వ్యవసాయ మార్కెట్ పాలక మండలి సోమవారం నూతన కమిటీ ఏర్పాటైంది. కంటోన్మెంట్ ఎమ్మెల్యే జిజసాయన్న సభ్యులతో ప్రమాణస్వీకారం చేయించారు. బోయినపల్లి మార్కెట్ మొట్టమొదటి మహి ళా చైర్‌పర్సన్‌గా హారికా ఆనంద్‌గౌడ్ నియమితులయ్యా రు. ఉపాధ్యక్షునిగా చింతల వేణుగోపాల్ రెడ్డి, సభ్యులుగా బండి రామకృష్ణ, మీనా భాస్కర్, దేవులపల్లి శ్రీనివాస్, బి.నారాయణ, ఎం.గిరిధర్, శ్రీనివాస్‌గౌడ్, షేక్ నయీం, ఎస్.సంత్రెడ్డి, బి.భాస్కర్, జవహరిలాల్, శ్రీరాముల ప్రభాకర్ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో మార్కెట్ స్పెషల్ గ్రేట్ కార్యదర్శి ఎల్. శ్రీనివాస్, మాజీ చైర్మన్ టీఎన్ శ్రీనివాస్, బీఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హారికా ఆనంద్ గౌడ్ మాట్లాడుతూ తనకు ఈ రావడానికి కృషి చేసిన ఎమ్మెల్యేలు సాయన్న, మైనంపల్లి హనుమంతరావు, మంత్రి శ్రీనివాస్ యాదవ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. తనపై నమ్మకంతో ఈ బాధ్యత అప్పగించినందుకు పదవికి న్యాయం చేస్తానని పేర్కొన్నారు.

## బడ్జెట్‌లో విద్యారంగానికి తీవ్ర అన్యాయం

నవతెలంగాణ-కాప్రా



రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్‌లో విద్యారంగానికి నిధుల కేటాయింపులో తీవ్ర అన్యాయం చేసిందని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాథోడ్ సంతోష్ అన్నారు. 2023-2024 సంవత్సర రాష్ట్ర బడ్జెట్‌లో విద్యారంగా న్ని పూర్తిగా విస్మరించిందన్నారు. బడ్జెట్‌లో విద్యారంగా నికి 30శాతం నిధులు కేటాయించాల్సి ఉన్నా కేవలం 6.57శాతం నిధులను మాత్రమే కేటాయించినట్టు తెలి పారు. ఈ నిధులతో విద్యారంగం ఎలా అభివృద్ధి బాటలో ముందుకు వెళు తుందని తెలిపారు. పక్క రాష్ట్రాలైన కేరళలో విద్యారంగానికి 25శాతం నిధులు కేటాయించినట్టు తెలిపారు. దేశానికి తెలంగాణ ఆదర్శమని చెపుతున్న కేసీఆర్ ముందు విద్యారంగాన్ని అభివృద్ధి చేయడానికి నిధుల కేటాయింపులపై పక్క రాష్ట్రాలను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఈ బడ్జెట్‌లో యూనివర్సి టీల అభివృద్ధిని పట్టించుకోలేదనీ, సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు మెస్ చార్జీల పెంపు లేదనీ, గురుకుల పాఠశాలలకు సొంత భవనాలు లేక అద్దె భవనంలో నడిపిస్తున్నారని తెలిపారు. ఈ బడ్జెట్‌తో గురుకులలకు సొంత భవనం ఎలా నిర్మిస్తారు అని ప్రశ్నించారు. ఇప్పటికీ దాదాపు రూ.5,300 వేల కోట్ల ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయనీ, ప్రభుత్వ గురుకుల పాఠశాలల, పాఠశాల, కళాశాలల విద్యార్థులు సమస్యలతో సతమవు తున్నారనీ, 2018 ఎన్నికల హామీ అయిన ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకం హామీ అమలు కూడా లేదనీ, ఈ బడ్జెట్ ద్వారా విద్యారంగానికి ఒరిగిందేమీ లేదన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం విద్యారంగానికి ఇచ్చిన హామీలు అమలు నోచుకోవడం లేదని చెబుతున్న మాటలకు ఇస్తున్న బడ్జెట్ నిధులకు పొంతన లేకుండా పోయిందన్నారు. ఇది పూర్తిగా విద్యార్థి వ్యతిరేక బడ్జెట్‌గా ఉందన్నారు.

## జీఓ 59 ప్రకారం స్థలాలను రెగ్యులరైజేషన్ చేసుకోవాలి



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

జీఓ 59 ప్రకారం స్థలాలను రెగ్యులరైజేషన్ చేసుకో వాలని మల్కాజిగిరి తహశీల్దార్ వెంకటేశ్వర్లు కోరారు. సోమవారం ఆయన తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడ్డాక ప్రభుత్వ భూముల్లో స్థిర నివాసం ఏర్పాటు చేసుకున్న వారికి రాష్ట్ర ప్రభుత్వం జీఓ 58, 59 ద్వారా రెగ్యుల రైజేషన్ స్కీంను ప్రవేశపెట్టిందన్నారు. గతంలో ఈ అవకా శాన్ని వినియోగించుకోని వారికి ప్రభుత్వం మరోసారి అవకాశం కల్పించిందన్నారు. మల్కాజిగిరిలో మొత్తం 732 అప్లికేషన్లను స్వీకరించామనీ, ఇందులో అర్హులైన అందరికీ నోటీసులు ఇచ్చినట్టు తెలిపారు. అందుకు సంబంధించిన రుసుం వివరాలను అర్హులకు నోటీసులో తెలిపినట్టు చెప్పారు. అందులో తెలిపిన విధంగా రుసుంను మార్చి నెల లోపల పూర్తిగా చెల్లించాలన్నారు. ఈ అవకాశాన్ని నోటీసులు అందుకున్న అర్హులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇంకేమైనా సందేహాలుంటే పూర్తి వివరాలు కోసం మల్కాజిగిరి తహసీల్దారు కార్యాలయంలో తమను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి, ఎలక్షన్ ఆఫీసర్ శ్రీదేవి, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## చర్లపల్లి వడ్డెర సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

నవతెలంగాణ-కాప్రా

చర్లపల్లి వడ్డెర సంఘం సభ్యులు స్థానిక కార్యాల యంలో సమావేశమై నూతన కార్యవర్గాన్ని ఎన్నుకు న్నారు. వడ్డెర సంక్షేమ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు గా పల్లపు శ్రీనివాస్, బొంత రాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా అయిలయ్య, నంది కొండ నర్సింహ, పల్లపు ప్రభాకర్, సంయుక్త కార్యద ర్శులుగా రాము, బోసు కృష్ణ, దావీదు, కార్యనిర్వాహక కార్యదర్శులుగా బొంత ప్రశాంత్, మధు, దుర్గయ్య, రమేశ్, సామేల్, కోశాధికారిగా మార్క్. సలహాదారు లుగా కుంచెపు వెంకటేష్, అంజయ్య, పల్లపు మల్లేశ్, పల్లపు యాదగిరి, బసవయ్య, కమిటీ సభ్యులుగా బొంత అశోక్, యాదయ్య, ఎల్లయ్య, రాజు, రాములు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రములో నాయకులు జాండ్ల సత్తిరెడ్డి. డప్పు గిరి బాబు, గడ్డం యాదగిరి, కొము రమేశ్, దర్శనం లక్ష్మయ్య, కడియాల సురేష్, అనిల్ కుమార్, రెడ్డి నాయక్, జాన్, ఇమ్మానుయేల్, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే బడులకు మౌలిక సదుపాయాలు : మేయర్ మేకల కావ్య



నవతెలంగాణ-జవహర్‌నగర్

బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే పాఠశాలలు కార్పొ రేట్ స్థాయి హంగులు సంతరించుకున్నాయని మేయర్ మేకల కావ్య అన్నారు. సోమవారం కార్పొరేషన్‌లోని అంబేద్కర్‌నగర్ ప్రైమరీ పాఠశాలలో కార్పొరేటర్ ఏకే మురుగేష్ ఆధ్వర్యంలో రూ.5లక్షలతో ప్రహరీ నిర్మాణా నికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ కార్పొరేషన్‌లోని ప్రభుత్వ బడులకు మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామన్నారు. పాఠశాలలను కాపా డుకోవాల్సిన బాధ్యత మనందరిదన్నారు. గతంలో సర్కా రు బడులకు విద్యార్థులు భయపడేవారనీ, నేడు ప్రభుత్వ బడుల్లో సీటు దొరకని పరిస్థితి నెలకొందంటే ఎంత మార్పు వచ్చిందో చెప్పవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ రామలింగం, కో-ఆప్షన్ సభ్యురాలు శోభారెడ్డి, సీనియర్ నాయకులు మెట్టు వెంకన్న, కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేషన్‌లో ముమ్మరంగా అభివృద్ధి పనులు



నవతెలంగాణ-జవహర్‌నగర్

కార్పొరేషన్‌లో అభివృద్ధి పనులు ముమ్మరంగా సాగుతున్నాయనీ, అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతూ ఓ మోడల్ సిటీగా మార్చుతున్నామని మేయర్ మేకల కావ్య అన్నారు. సోమవారం కార్పొరేషన్‌లోని 27వ డివిజన్ భక్తబాయి కాలనీలో కార్పొరేటర్ జిట్టు శ్రీవాణి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో మున్సిపల్ సాధారణ నిధులు రూ.5 లక్షలతో భూగర్భ డ్రైనేజీ పనులను ప్రారంభించా రు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ మంత్రి మల్లారెడ్డి సహకారంతో ఎక్కడ చూసినా అభివృద్ధితో కొత్త అందాన్ని సంతరించుకుందన్నారు. ప్రతి ఇంటికీ సంక్షేమ ఫలాలు అందుతున్నాయని తెలిపారు. జవహర్ నగర్ కార్పొరేషన్‌లో ఇప్పటికే రూ.60కోట్లతో అభివృద్ధి పనులు జరగాయంటే ఘనత మంత్రి మల్లారెడ్డికే దక్కుతుందని తెలిపారు. 28 డివిజన్లలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మెట్టు ఆశాకుమారి, కో-ఆప్షన్ సభ్యులు శ్వేతాముఖేష్, శోభారెడ్డి, బీఆర్ఎస్ అధ్యక్షుడు కొండల్ ముదిరాజ్, 7వ డివిజన్ అధ్యక్షుడు మెట్టు వెంక న్న, పార్టీ నాయకులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

## విద్యుత్ వినియోగదారులు అప్రమత్తంగా ఉండాలి

- కీసర విద్యుత్ ఏడీ ఈ కిషన్

నవతెలంగాణ-మేడ్చల్‌కలెక్టరేట్



విద్యుత్ బకాయిలు చెల్లించాలని అపరిచిత వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్ పట్ల వినియోగదారులు అప్రమత్తంగా ఉండాలని కీసర విద్యుత్ ఏడీ ఈ కిషన్ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఇటీవల విద్యుత్ వినియోగదారులకు మీ బకాయిలు చెల్లించాలని అపరిచిత వ్యక్తుల నుంచి ఫోన్ కాల్స్ వస్తున్నాయని తమకు ఫిర్యాదులు వచ్చినట్టు తెలిపారు. అలాంటి ఫోన్ కాల్స్ పట్ల కరెంటు వినియోగదారులు అప్రమత్తంగా ఉండాలనీ, ఏమైనా బకాయిలు చెల్లించాలన్న సలహాలు సూచనలను సమస్యలు ఏమైనా ఉంటే వెంటనే విద్యుత్ అధికారులను సంప్రదించాలని ఆయన తెలిపారు.

## సమస్యల పరిష్కారానికి అధికారులు ముందుండాలి



నవతెలంగాణ-మల్కాజిగిరి

ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు అధికారులు ముందుండాలని కార్పొరేటర్ శ్రావణ్ కుమార్ అన్నారు. సోమవారం శ్రీకృష్ణ నగర్‌లో కాలనీవాసులతో కలిసి పాదయాత్ర నిర్వహించిన కార్పొరేటర్ పలుచోట్ల ప్యాచ్ వర్క్స్, మ్యాన్ హొూల్ రిపైర్స్ వెంటనే చేయాలని అధికారులకు సూచించారు. వాటర్ పొల్యూషన్ జరుగుతున్న స్ట్రీట్ నెంబర్ టెన్‌లో పొల్యూషన్ రాకుండా రిపేర్ చేయించారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు సునీల్, శరత్, వినయ్, సంజీవ్, మురళి, శ్రీకాంత్, నవీన్, బెనర్జీ, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## మర్రి మోహన్ రెడ్డికి పరామర్శ

నవతెలంగాణ-కాప్రా



బీజేపీ సీనియర్ నాయకులు మర్రి మోహన్ రెడ్డి తల్లి యాదమ్మ నాలుగు రోజుల క్రితం చనిపోవడంతో ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే ఎన్‌వీఎస్ఎస్ ప్రభాకర్, ఏఎస్ రావు నగర్ డివిజన్ అధ్యక్షులు కే.రమేష్ యాదవ్, సీనియర్ నాయకులు లక్ష్మణ్ గౌడ్, చర్లపల్లి డివిజన్ బీజేవైఎం ఉపాధ్యక్షులు అప్పి వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు.

## ఆర్థిక శాఖ మంత్రి హరీష్‌రావుకు శుభాకాంక్షలు



నవతెలంగాణ-అబ్దుల్లాపూర్‌మెట్

రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావును, టీఆర్ఎస్ సీనియర్ నాయకులు ప్రవీణ్ గోవర్ధన్ సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి, పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రవీణ్ గోవర్ధన్ మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడ్డాక ఆర్థిక పురోభివృద్ధి సాధించడంలో ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు కృషి అభినందనీయమని కొనియాడారు. ఆర్థిక శాఖ మంత్రిగా అన్ని రంగాల అభివృద్ధి, పురోభివృద్ధి కోసం బడ్జెట్ ప్రవేశపెట్టడం హర్షనీయ మన్నారు.

## ఘనంగా బీఆర్ఎస్ నాయకుడి జన్మదిన వేడుకలు

నవతెలంగాణ -సరూర్‌నగర్

ఆర్కే పురం డివిజన్ మార్గదర్శి కాలనీకి చెందిన బీఆర్ఎస్ నాయకుడు బొడ్డు బద్రీనాథ్‌గౌడ్ జన్మదిన వేడుకలు డివిజన్ బీఆర్ఎస్ ఉపాధ్యక్షుడు మహమ్మద్ జహీద్ అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శాలువాకప్పి, కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జాహెద్ మాట్లాడుతూ ప్రజా జీవితంలో ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాజేందర్ రెడ్డి, సంపత్, విశ్వనాథ గౌడ్, సాయి ప్రసాద్, రవి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



# మానసిక ప్రశాంతత కోసమే పార్కులు

- బట్టెల్ గుట్ట పార్కు ప్రజలకు అంకితం ఎంతో అవసరం
- మంత్రి సబితా ఇంద్రారెడ్డి





నవతెలంగాణ-బడంగ్‌పేట్

బడంగ్‌పేట్‌లోని బట్టెల్ గుట్టను ప్రజలకు అంకితం చేయటం జరిగిందని అక్కడ రూ.1కోటి 20లక్షల నిధులతో చేపట్టిన పార్కు ప్రజల మానసిక ప్రశాంతతకు ఎంతో అవసరమని రాష్ట్ర విద్యా శాఖ మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డి అన్నారు. సోమవారం మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్‌లోని మేయర్ పారిజాత నర్సింహ్మారెడ్డి, డిప్యూటీ మేయర్ ఇబ్రం శేఖర్, స్థానిక కార్పొరేటర్ బిమిడి స్వప్న జంగారెడ్డితో కలిసి ఎంతో పురాతనమైన బట్టెల్ గుట్టను మున్సిపల్ కార్పొరేషన్ నిధులతో పార్కును ఎంతో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్ది ప్రజలకు అంకితం చేయటం జరిగిందని తెలిపారు. ప్రజలకు మౌలిక సదుపాయాల కల్పనతో పాటు మానసిక ప్రశాంతతకు కోట్లాది రూపాయల నిధులతో చెరువులను సుందరీకరణ చేయటం జరుగుతుందన్నారు. అనంతరం గాంధీ నగర్‌లో నూతనంగా నిర్మించిన శ్రీ రామాంజ నేయ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రారంభించారు. అదేవిధంగా నాదర్‌గుల్ గ్రామంలో రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ కృష్ణమోహన్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రామిడి రాంరెడ్డి, కార్పొరేటర్లు పెద్దబావి శోభ ఆనంద్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, అర్జున్, రాళ్లగుడం సంతోషి శ్రీనివాస్ రెడ్డి, లిక్కి మమత కృష్ణారెడ్డి, వంగేటి ప్రభాకర్ రెడ్డి, వై.రాంరెడ్డి, బోయపల్లి దీపిక శేఖర్ రెడ్డి, ఎం.లలిత కృష్ణ, పి.సుదర్శన్‌రెడ్డి, తోట శ్రీధర్ రెడ్డి, ఇంద్రసేన, నిమ్మల సునీత శ్రీకాంత్ గౌడ్, మనోహర్, కోఆప్షన్ సభ్యులు సమైక్య జ్యోతి అశోక్, డిఈఈలు అశోక్ రెడ్డి, జ్యోతి, ఏఈ రాంప్రసాద్ రెడ్డి ఉన్నారు.

## తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యమే లక్ష్యం

- టీ.పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి
- హత్ సే హత్ జోడో యాత్రకు జననీరాజనం
- ఘటకేసర్‌లో రేవంత్‌కు కాంగ్రెస్ శ్రేణుల ఘన స్వాగతం
- భారీగా ఏర్పాట్లు చేసిన టీ.పీసీసీ ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్



నవతెలంగాణ-బోడుప్పల్

తెలంగాణ రాష్ట్రంలో గడీల పాలనను భూస్థాపితం చేసి ఇందిరమ్మ రాజ్యం సాధించేందుకు ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్త కృషిచేయాలని టీ.పీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో ములుగు జిల్లా మేడారం సమ్మక్క సారలమ్మ వనదేవతల నుంచి నిర్వహించ తలపెట్టిన హత్ సే హత్ జోడో యాత్రలో భాగంగా సోమవారం నాడు రోడ్డు మార్గంలో ములుగు బయలుదేరిన రేవంత్ రెడ్డికి ఘట్‌కేసర్ ఓఆర్ఆర్ వద్ద మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గ కోఆర్డినేటర్, టీ.పీసీసీ ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ అధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భారీ సంఖ్యలో స్వాగతం పలికారు. ఈ సందర్భం గా వజ్రేష్ యాదవ్ రూపొందించిన భారీ గజమాలతో సత్కరించారు. అనంతరం పార్టీ శ్రేణులనుద్దేశించి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ కేసీఆర్ తెలంగాణలో చేసిన పాపాలకు లెక్కలతో సహా కక్కించేందుకు కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా ఉందని అన్నారు. హత్ సే హత్ జోడో యాత్రతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు తగిన విధంగా బుద్ధి చెప్పేలా ప్రజలను చైతన్యవంతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గ బీ బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్‌గౌడ్, కాంగ్రెస్ పార్టీ పీర్జాదిగూడ అధ్యక్షుడు తుంగతుర్తి రవి, బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షుడు పోగుల నరసింహారెడ్డి, గ్రేటర్ హైదరాబాదు మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మచ్చ వరలక్ష్మి, కార్పొరేటర్ తోటకూర అజయ్ యాదవ్, గుండ్లపోచంపల్లి మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు సాయిపేట శ్రీనివాస్ యాదవ్, మేడ్చల్ మల్కాజిగిరి మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సరిత, ఘటకేసర్ వైస్ ఎంపీపీ కర్రే జంగమ్మ లతోపాటు ఉమ్మడి ఘటకేసర్ మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీపురం కాలనీ పార్కు అభివృద్ధికి కృషి



నవతెలంగాణ-హస్తినాపురం

బి.ఎన్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని శ్రీపురం కాలనీ పార్కు అభివృద్ధికి కృషి చేస్తానని స్థానిక కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి అన్నారు. కాలనీవాసుల వినతి మేరకు హార్టికల్చర్ డిపార్ట్‌మెంట్ మేనేజర్ మేధతో కలిసి పార్కును పర్యవేక్షిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్కు ఆధునికీకరణతో పాటు కాలనీలలో వున్న మౌలిక సమస్యలను పరిష్కరిస్తామని వారికి లచ్చిరెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రధాన కార్యదర్శి పద్మా రెడ్డి, చంద్రయ్య, నరసింహారెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, సికిందర్‌రెడ్డి, పురుషోత్తంరెడ్డి, సురేందర్‌రెడ్డి, జంగయ్య, వెంకట్ రెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు.

## జాబ్ మేళాను యువత సద్వినియోగం చేసుకోండి

ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి



నవతెలంగాణ-ఎల్బీనగర్

ఫిబ్రవరి11న జరిగే జాబ్ మేళా కార్యక్రమాన్ని విజవంతం చేయడం కోసం తన నివాసంలో సుధీర్‌రెడ్డి పలువురు జీహెచ్ఎంసి మరియు పోలీస్ ఉన్నత అధికారులచే సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ జాబ్ మేళాకు వచ్చే అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు. వచ్చిన అభ్యర్థులకు మంచినీటి సౌకర్యం, మూత్రశాలలు, పార్కింగ్ సౌకర్యాలు కల్పించాలని సూచించారు. ఎలాంటి ట్రాఫిక్ సమస్యలు ఎదురవ్వకుండా చూడాలని కోరారు. దాదాపుగా 20వేల మంది అభ్యర్థులు వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో ట్రాఫిక్ మరియు పార్కింగ్ ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇప్పటికే దాదాపుగా ఆన్‌లైన్‌లో ఆరు వేల మంది అభ్యర్థులు తమ పేర్లు నమోదు చేసుకోవడం జరిగింది అని తెలిపారు. అలాగే జీహెచ్ఎంసీ సిబ్బంది కూడా శానిటేషన్ మీద ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే జాబ్ మేళా రోజు ఇంటర్వ్యూలు సాయంత్రం వరకు జరిగే అవకాశం ఉన్న నేపథ్యంలో లైటింగ్ సౌకర్యం కల్పించాలని సూచించారు. ప్రతి ఒక్క నిరుద్యోగ యువత ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్.బి.నగర్ అసిస్టెంట్ కమిషనర్ శ్రీధర్ రెడ్డి, ఎల్.బి.నగర్ ఇన్‌స్పెక్టర్ అంజిరెడ్డి, ఎల్.బీ.నగర్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు, డీ.సీ.కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయాల అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా చర్యలు

- జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ సత్తు వెంకటరమణ రెడ్డి
- వనస్థలిపురంలో రెండు కోట్ల రూపాయలతో అధునాతన గ్రంథాలయం




నవతెలంగాణ-వనస్థలిపురం

జిల్లాలో గ్రంథాలయ అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టినట్లు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ సత్తు వెంకటరమణారెడ్డి తెలిపారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్‌గా బాధ్యతలు చేపట్టిన అనంతరం ఆయన తొలిసారిగా జిల్లాలో గ్రంథాలయాల సందర్శనకు శ్రీకారం చుట్టారు. జిల్లా గ్రంథాలయ కార్యదర్శి మనోజ్ కుమార్‌తో కలిసి సోమవారం వనస్థలిపురం, సరూర్‌నగర్ శాఖ గ్రంథాలయాలను సందర్శించారు. గ్రంథాలయాల్లో వసతులను పరిశీలించి పాఠకులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి సూచనల మేరకు వనస్థలిపురం శాఖ గ్రంథాలయానికి రెండు కోట్ల వ్యయంతో అధునాతన నూతన భవనాన్ని నిర్మించినట్లు తెలిపారు. సకల వసతులతో ఈ భవనాన్ని నిర్మించి త్వరితగతిన అందుబాటులోకి తెచ్చే విధంగా కృషి చేస్తానని తెలిపారు. జిల్లాలో 9 కోట్లతో నిర్మాణం చేపడుతున్నామన్నారు. వచ్చే ఆర్థిక సంవత్సరంలో మరిన్ని భవనాల నిర్మాణానికి చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులకు సిద్ధమ వుతున్న అభ్యర్థులకు అవసరమైన స్టడీ మెటీరియల్ అందుబాటులోకి ఉంచామని, ఆన్ డిమాండ్ బుక్స్ కొనడానికి సంసిద్ధంగా ఉన్నామని వెంకటరమణారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ పాలకులు పద్మ బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

### ఉప్పల ఫౌండేషన్ ఆధ్వర్యంలో పేదింటి వధువుకు

## మంగళసూత్రం,మెట్టెలు విరాళం



నవతెలంగాణ-నాగోల్

హైదరాబాద్‌లోని నందనవనం కాలనీకి చెందిన నిరుపేద కుటుంబం, అమ్మాయి, ఈగల జగన్, చంద్రకళల కూతురు ఈగల భాగ్యలక్ష్మి వివాహం కోసం సోమవారం ఉదయం హైదరాబాద్‌లోని నాగోల్‌లో ఉప్పల శ్రీనివాస్ గుప్త క్యాంప్ కార్యాలయానికి వచ్చి కలిసిన సందర్భంగా వారికి ఉప్పల ఫౌండేషన్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మెన్ మరియు ఉప్పల ఫౌండేషన్ చైర్మెన్ ఉప్పల శ్రీనివాస్ గుప్త చేతుల మీదుగా మంగళ సూత్రం, మెట్టెలు, చీర, గాజులు విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో పెళ్ళి కూతురు భాగ్యలక్ష్మి, ఇ.చంద్రకళ, ఇ.జగన్, పి.యాదగిరిగౌడ్, ఎన్.కృష్ణ, ఎం.యాదగిరి, ఎస్.దర్శన్ యాదయ్య తదితరులు ఉన్నారు.

## రైల్వే కాంట్రాక్టు కార్మికులకు వేతనాలు సకాలంలో చెల్లించాలి

- సీఐటీయూ నగర కార్యదర్శి వెంకటేష్
- సంచాలన్ భవన్ ఎదుట ధర్నా
- డివిజనల్ రైల్వే మేనేజర్‌కు వినతి




నవతెలంగాణ- సిటీబ్యూరో, బేగంపేట్

కాచిగూడ రైల్వే స్టేషన్‌లో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు ప్రతి నెల చట్ట ప్రకారం 7వ తేదీ లోపు వేతనాలు చెల్లించడంతో పాటు ఇతర సమస్యలను వెంటనే పరిష్కరించాలని హైదరాబాద్ రైల్వే కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) నగర అధ్యక్షుడు ఎం.వెంకటేష్ డిమాండ్ చేశారు. ఈ మేరకు హైదరాబాద్ డివిజన్, సౌత్ సెంట్రల్ రైల్వే సంచాలన్ భవన్ ఎదుట సోమవారం ధర్నా నిర్వహించి, అనంతరం డివిజనల్ రైల్వే మేనేజర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సౌత్ సెంట్రల్ రైల్వే హైదరాబాద్ డివిజన్‌లోని కాచిగూడ రైల్వే స్టేషన్‌లో డైనమిక్ కాంట్రాక్టు సంస్థ కింద సుమారు 50 మంది కార్మికులు హౌస్ కీపింగ్ పని చేస్తున్నారని, ఆల్ సర్వీసెస్ గ్లోబల్ ప్రయివేట్ లిమిటెడ్ కాంట్రాక్టు సంస్థ కింద సుమారు 100 మంది కార్మికులు కోచ్ క్లీనింగ్ పనులు చేస్తున్నా.. వీరికి చట్ట ప్రకారం ప్రతినెలా 7వ తేదీ లోపు వేతనాలు ఇవ్వాలన్నారు. కానీ కాంట్రాక్టర్ ప్రతి నెలా 20 నుంచి 30వ తేదీ, లేదా రెండు నెలలకోసారి వేతనాలు ఇస్తున్నారని మండిపడ్డారు. దానివల్ల కార్మికులు చాలా ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కావునా ప్రతీనెల 7వ తేదీలోపు కాంట్రాక్టర్ వేతనాలు చెల్లించేలా రైల్వే యాజమాన్యం చర్యలు తీసుకోవాలని వెంకటేష్ డిమాండ్ చేశారు. సీఐటీయూ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి బి.మధు, సీఐటీయూ గ్రేటర్ హైదరాబాద్ సెంట్రల్ సిటీ కమిటీ అధ్యక్షుడు జె.కుమార స్వామి మాట్లాడుతూ రైల్వే కాంట్రాక్టు కార్మికులకు కాంట్రాక్టర్‌లు సకాలంలో వేతనాలు చెల్లించకపోవడంతో డ్యూటీకి రావడానికి బస్సు కిరాయిలు లేక ఇబ్బందులు పడుతున్న పరిస్థితి ఉందన్నారు. అలాగే కిరాయి ఇండ్లలో ఉంటున్న కార్మికులకు చాలా సమస్యలు వస్తున్నాయని చెప్పారు. ఇండ్లు ఖాళీ చేయాలని సదరు ఇంటి ఓనర్లు బెదిరిస్తున్నారన్నారు. అలాగే నిత్యావర సరుకులు కొనలేని పరిస్థితి ఉంటుందని, దీంతో వారు బయట వ్యక్తుల వద్ద వడ్డీకి డబ్బులు తెచ్చుకొని కుటుంబాలు గడుపుకుంటున్న పరిస్థితి ఉందన్నారు. 7వ తేదీ లోపు కార్మికులకు కాంట్రాక్టర్ వేతనం ఇవ్వకుంటే రైల్వే యాజమాన్యం ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. చట్టప్రకారం ఏడాదికి 18 ఈఎల్, 12 సీఎల్, 12 పండుగ సెలవులతో పాటు పేస్లిప్‌లు ఇవ్వాలని, కార్మికులపై పనిభారం తగ్గించాలని కోరారు. ఈ ధర్నాలో సీఐటీయూ అంబర్‌పేట్ జోన్ కమిటీ కన్వీనర్ జి.రాములు, మంజుల, ఈదమ్మ సాజిదా బేగం తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల జీవనోపాధికి శ్రీరాజమాత ఫౌండేషన్ చేయూత



నవతెలంగాణ-ఘట్కేసర్

దివ్యాంగుడి జీవనోపాధికి శ్రీరాజమాత ఫౌండేషన్ వారు చేయూతను అందించారు. పోచారం మున్సిపల్ అన్నోజిగూడ వికలాంగుల కాలనీకి చెందిన వికలాంగుడు జాన్‌కి జీవనోపాధి కల్పించేందుకు శ్రీరాజమాత ఫౌండేషన్ అధ్యక్షులు ఉదయ్‌రెడ్డి ముందుకు వచ్చి దాతల సహకారంతో రూ.16వేల విలువ చేయు దుకాణ సముదాయపు సామాగ్రిని అందజేసి షాపును ఏర్పాటు చేయించారు. ఆదివారం శ్రీరాజమాత ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు ఉదయ్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 10 సంవత్సరాల నుండి రాజమాత ఫౌండేషన్ ద్వారా ప్రజాసేవ కార్యక్రమాలు కొనసాగిస్తున్నట్లు తెలిపారు. కరోనా వ్యాపించిన నాటి నుండి వికలాంగుల కాలనీలో సామాజిక సేవలు చేస్తున్నట్లు తెలిపారు. వికలాంగులకు నూతన వస్త్రాల పంపిణీ, స్వయం ఉపాధి కోసం వితంతు మహిళలకు కుట్టుమిషన్లు, పేద విద్యార్థికి ఫీజు కట్టడం జరిగిందని, అలాగే పేద ప్రజలకు వారంలో 4 రోజులు అన్నదానం, 3 రోజులు టిఫిన్ డ్రైవ్, ప్రతిరోజు రాజమాత ఫౌండేషన్ ద్వారా సహాయ, సహకారాలు అందిస్తున్నట్లు తెలియజేశారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు శ్రీరాజమాత ఫౌండేషన్ ఆధ్వర్యంలో రానున్న రోజుల్లో మరిన్ని నిర్వహిస్తూ ముందుకు వెళతామని పేర్కొన్నారు.

ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న సేవా కార్యక్రమాలకు వికలాంగుడి జీవనోపాధికి షాపును ఏర్పాటు చేయించి ప్రారంభిస్తున్న రాజమాత ఫౌండేషన్ అధ్యక్షులు ఉదయ్‌రెడ్డి సహకరిస్తున్న దాతలకు ఈ సందర్భంగా ఫౌండేషన్ అధ్యక్షులు ఉదయ్ రెడ్డి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ఉపాధ్యక్షులు మనోజ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి, సభ్యులు అంజలి, ప్రీతి, శృతి, పండు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## సంపూర్ణ అంధత్వ రహిత తెలంగాణ లక్ష్యంగా 'కంటివెలుగు'

- రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ చైర్మెన్ ఉప్పల శ్రీనివాస్ గుప్త



నవతెలంగాణ-ఎల్బీనగర్

సంపూర్ణ అంధత్వ రహిత తెలంగాణ లక్ష్యంగా, ప్రతి ఒక్కరికీ కంటి పరీక్షలు జరిపాలనే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి కేసీఆర్ అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన పథకం 'కంటి వెలుగు' అని రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ చైర్మెన్ ఉప్పల శ్రీనివాస్ గుప్త అన్నారు. కంటి వెలుగు రెండో విడత కార్యక్రమం సోమవారం ఎల్.బి. నగర్ లింగోజిగూడలో నిర్వహించారు. కంటి వెలుగు కార్యక్రమంలో ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ చైర్మెన్ ఉప్పల శ్రీనివాస్‌గుప్త పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గుప్తా మాట్లాడుతు మన ఇంటి వద్దకే మన ఆరోగ్యం అనే నినాదంతో ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో మన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో 100 రోజులపాటు కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా పరీక్షలు నిర్వహించి కళ్లద్దాలు అందజేయనున్నారు. అవసరం ఉన్నవారికి కళ్లద్దాలు అందేవిధంగా ఏమైనా ఇబ్బంది ఉంటే కళ్ళకు ఆపరేషన్ కూడా చేయించి ఆపరేషన్‌కు అయ్యే ఖర్చులు మొత్తం ప్రభుత్వం భరిస్తుంది అన్నారు. ఇంతటి చక్కటి కార్యక్రమాన్ని అందరూ ఉపయోగించుకోవాలని కోరారు.

ప్రపంచంలోనే ఇటువంటి కార్యక్రమం ఎవరు నిర్వహించలేదని, ముందుచూపుతో సీఎం కేసీఆర్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా నిర్వహిస్తున్నారని, ఈ కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేస్తున్న తెలంగాణ రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు ధన్యవాదాలు తెలిపారు. పక్క రాష్ట్ర ప్రభుత్వాలు కూడా మొదలు పెట్టే ఆలోచనలో ఉన్నాయని అన్నారు. రోజుకి ఒక్కో క్యాంప్ ద్వారా 150 నుండి 200 మందికి పరీక్షలు నిర్వహిస్తున్నారని, ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ఢిల్లీ సీఎం, ఆప్ నేతలపై ఈడీ నకిలీ కేసులు

- అవాస్తవాలతో ప్రభుత్వాన్ని పడగొట్టే యత్నాలు
- ఆప్ రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు డాక్టర్ డి. సుధాకర్
- కేంద్రం చర్యలను నిరసిస్తూ.. ఈడీ ప్రతుల దహనానికి పిలుపు




నవతెలంగాణ-సిటీబ్యూరో, హిమాయత్‌నగర్

ప్రజల ఆదరణతో రాజకీయంగా ఎదుగుతున్న ఆమ్ ఆద్మీ పార్టీ(ఆప్) భవిష్యత్తులో తమకు సవాలుగా మారుతుందన్న భయంతో మోడీ సర్కారు ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్, ఇతర ఆప్ నేతలపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) ద్వారా నకిలీ కేసులు బనాయించి చార్జ్‌షీట్లను దాఖలు చేయించిందని ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు డాక్టర్ డి.సుధాకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం కేజ్రీవాల్‌పై అవాస్తవాలతో ఈడి ఛార్జ్‌షీట్లను సృష్టించి, నకిలీ కేసులతో ఢిల్లీ రాష్ట్ర ప్రభుత్వాన్ని పడగొట్టే ప్రయత్నాలు ఫలించవన్నారు. సోమవారం లిబర్టీ సర్కిల్‌లోని ఆప్ రాష్ట్ర కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆప్ రాష్ట్ర కోర్ కమిటీ సభ్యుడు రాముగౌడ్, ప్రొఫెషనల్ టీమ్ కోఆర్డినేటర్ డాక్టర్ హరిచరణ్, అధికార ప్రతినిధి అబ్దుల్, హైదరాబాద్ ఇన్‌చార్జి మాజిద్, నల్లగొండ ఇన్‌చార్జి అఫ్జల్, అఫ్సా, టి.రాకేష్ సింగ్, మోమిన్, జావేద్‌లతో కలసి సుధాకర్ మాట్లాడారు. అవినీతిని నిర్మూలిస్తానని ప్రతిజ్ఞ చేసి, మౌలిక సదుపాయాల అభివృద్ధి, నీటి సరఫరా, పారిశుధ్యం, విద్యుత్, విద్యపై దృష్టి పెట్టి ఆప్ పాలిత రాష్ట్రాల్లో సుపరిపాలన ప్రభుత్వాలను కొనసాగిస్తున్నారని, ఆప్ నేత అరవింద్ కేజ్రీవాల్‌తో సహా ఎవరూ ఆప్ నేతలు అవినీతికి పాల్పడే సమస్యేలేదని స్పష్టం చేశారు. ఆప్ నేతలను నకిలీ కేసులతో వేధిస్తే ఉరుకునేదిలేదని మోడీ సర్కారును హెచ్చరించారు.

ఇక తెలంగాణ రాష్ట్ర బడ్జెట్‌లో అన్ని రంగాలవారికి అన్యాయమే జరిగిందని, నిరాశే మిగిలిందని తెలిపారు. విద్యా రంగానికి తగినన్ని నిధులు కేటాయించలేదని, యువతకు నిరుద్యోగ భృతి ప్రస్తావన లేకపోవడం శోచనీయమన్నారు. బీసీల అభివృద్ధి పట్ల నిర్లక్ష్యం, బీసీ, ఎస్టీ మైనార్టీ బంధు లేదని, ఇది అంకెల గారడీ బడ్జెట్ అని విమర్శించారు. రాముగౌడ్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ప్రభుత్వాలను కూల్చివేస్తే తిరుగుబాటు తప్పదని మోడీ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

ఆప్ నేతలపై ఈడీ నకిలీ కేసులను, ప్రజాస్వామ్య ప్రభుత్వాలను పడగొట్టాలనే బీజేపీ కుట్రలను నిరసిస్తూ మంగళవారం(నేడు) హైదరాబాద్‌తో పాటు రాష్ట్రంలో అన్ని జిల్లా కేంద్రాలు, ప్రధాన కేంద్రాల్లో నిరసన పదర్శనలకు పిలుపు నిస్తున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వాలంటీర్లు రమేష్ దర్శనమ్, భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఉప్పల్ నియోజకవర్గం పరిధిలోని నాచారం డివిజన్‌లో టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి పిలుపు మేరకు నాచారం డివిజన్ కాంగ్రెస్ ఇన్‌చార్జి మేడల మల్లికార్జున్ గౌడ్ ఆధ్వర్యంలో హత్ సే హత్ జోడోయాత్ర కు ముఖ్య అతిథిగా ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి నాచారం చౌరస్తాలోని డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి యాత్రను ప్రారంభించారు. నాచారం చౌరస్తా నుంచి మొదలైన పాదయాత్ర గడపగడపకి హనుమాన్ నగర్ బాబా నగర్ మీదుగా నాచారం వరకు కొనసాగింది. యాత్రను ఉద్దేశించి రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ జనం కోసం జనంలోకి అని పిలుపునిస్తూ గడపగడపకు వెళ్లి అటు కేంద్ర ప్రభుత్వం ఇటు రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను ప్రజల దృష్టికి తీసుకొచ్చి కరపత్రాలు పంపిణీ చేసినట్టు తెలిపారు తెలంగాణకు శ్రీరామరక్ష తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అనీ, తెలంగాణ ప్రజలారా మీరు ఇంకా ఏ పార్టీని నమ్మిన మన బతుకులు బానిసలుగా మారడం ఖాయమన్నారు. అనంతరం యాత్ర ముగింపు కార్యక్రమంలో టీసీపీపీ డెలిగేట్ మేకల శివ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాచారం డివిజన్ మాజీ కౌన్సిలర్ కృష్ణారెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు రామ్ రెడ్డి, భద్రయ్య శ్రీ కృష్ణారెడ్డి, మేడ్చల్-మల్కాజిగిరి డిస్టిక్ మైనారిటీస్ సెల్ చైర్మన్ అబ్దుల్ రషీద్ పాల్గొన్నారు. **నవతెలంగాణ-కాప్రా**



కార్తికేయనగర్‌లో ఉన్న ప్రధాన సమస్యలు ఒక్కొక్కటిగా పరిష్కరించనున్నట్టు నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ తెలిపారు. కార్తికేయ నగర్ హెబ్రోన్ చర్చి వద్ద ఇదివరకే మంజూరైన రూ.16 లక్షల సిమెంటు రోడ్డు పనులు పలు వివిధ కారణాల వల్ల టెండర్ అలర్ట్ అయిన వ్యక్తి క్యాన్సిల్ చేసుకోగా తిరిగి టెండర్ పెట్టడంతో కొత్తగా వచ్చిన కాంట్రాక్టర్‌తో సైట్ పరిశీలించిన కార్పొరేటర్ అధికారులు. కార్తికేయ నగర్ లోని స్ట్రీట్ నెంబర్ 9 ,10 లలో ఇప్పటికే బీటీ రోడ్లు మంజూరయ్యాయనీ, త్వరలోనే వేయిస్తామని తెలిపారు. స్ట్రీట్ నెంబర్ 9, 10 లలో వర్షపు నీటి సమస్యలు ఉన్నందున ఒక స్ట్రాంగ్ వాటర్ డ్రైన్ కూడా త్వరలో వేయిస్తామని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ముత్యం రెడ్డి, బీజేపీ నాయకులు మల్లెల నర్సింగ్ రావు, సాయి జన్ శేకర్, కట్ట బుచ్చన్న గౌడ్, వాసు, డిప్యూటీ ఇంజినీర్ రూప, అసిస్టెంట్ ఇంజినీర్ లింగారావు, వర్క్ ఇన్‌స్పెక్టర్ విజయ్ కుమార్ పాల్గొన్నారు. **నవతెలంగాణ-కాప్రా**




జలమండలి ఆధీనంలో కాంట్రాక్టు పై నడుస్తున్న ఎయిర్ టెక్ మిషన్ చక్రిపురం చౌరస్తాలోని ప్యారడైస్ బిర్యాని సెంటర్ (ప్రైవేట్ హెూటల్) లో మంగళవారం వ్యర్థాలను తొలగిస్తున్న దశ్యం. జీహెచ్ఎంసీ కార్పొరేషన్ పరిధిలో గతంలో అనేక ప్రైవేట్ ఇండ్లలో వ్యాపార సంస్థల్లో వ్యర్థాలు, మురుగునీటిని తొలగిస్తూ అక్రమార్జనకు పాల్పడుతున్నారు. మరోవైపు జలమండలి నుంచి ప్రభుత్వ నిధులను దండుకుంటున్నారు. ప్రభుత్వ సంస్థ ఆధీనంలో పనిచేస్తూ ఇలా ప్రైవేటు వారికి సేవలందిస్తున్న ఎయిర్ టెక్ మిషన్ వాహన యజమాని పై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. **నవతెలంగాణ-కాప్రా**

# అలనాటి జ్ఞాపకాలు ఎప్పటికీ మధురస్మృతులే

**నవతెలంగాణ-కుత్బుల్లాపూర్**

ఒక కలయిక, ఒక పలకరింపు హృదయానికి సంతోషాన్ని కలగజేస్తుంది. కొన్ని మధుర జ్ఞాపకాలను గుర్తు చేస్తుంది. అలాంటి కలయికనే ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం. 20 ఏండ్ల తర్వాత బాల్యమిత్రులు ఒక చోట కలుసుకోవడం చెప్పుకోలేని మధుర అనుభవం. సోమవారం షాపు నగర్ లోని ప్రభుత్వ పాఠశాలలో 2002-2003 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదివిన విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థి దశలో వారు చేసిన చిలిపి పనులు, మధురస్మృతులను, జ్ఞాపకాలను గుర్తు



చేసుకుంటూ ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకున్నారు. తమకు చదువులు చెప్పిన టీచర్లను సత్కరించుకుని తమ అనుభవాలను పంచుకున్నారు. ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత స్థానంలో గౌరవాన్ని పొందినప్పుడే ఉపాధ్యాయులకు పూర్తి గుర్తింపు లభిస్తుందన్నారు. విద్యార్థుల ఉన్నతిని తెలుపుతుంటే చాలా సంతోషంగా ఉందని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు చూపించిన సన్మార్గంలో నడిచి ప్రస్తుతం ప్రతి విద్యార్థి వివిధ వృత్తులలో, ప్రభుత్వ ఉద్యోగాలలో కొనసాగుతూ ఆనంద జీవితాన్ని గడుపుతున్నట్లు పేర్కొన్నారు. విద్యార్థుల ప్రేమకు ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ముద్దాపురం మదన్ గౌడ్, ప్రిన్సిపాల్ రత్న కుమారి, సునీత కరుణాకర్ పాల్గొన్నారు.

# షెడ్యూల్ కె 2019 అమైండ్మెంట్ యాక్ట్‌ను రద్దు చేయించాలి



**నవతెలంగాణ-కూకట్‌పల్లి**

కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం తీసుకువచ్చిన షెడ్యూల్ కె 2019 అమైండ్మెంట్ యాక్ట్, ఫార్మసీ విద్యావ్యవస్థకు తూట్లు పోడిచేలా ఉందనీ, ఆ అమైండ్మెంట్ యాక్ట్‌ని రాష్ట్రప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్లి, కేంద్రంపై ఒత్తిడి తెచ్చి రద్దు చేయించాలని తెలంగాణ ఫార్మా అసోసియేషన్ ప్రతినిధులు కూకట్ పల్లి బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వర రావుని కలిసి వారి సమస్యను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, సమస్య పరిష్కారం దిశగా కృషి చేయాలని కోరారు.. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఫార్మా అసోసియేషన్ అధ్యక్షులు కె.బాలరాజు, జనరల్ సెక్రెటరీ కె. శ్రీకాంత్, సంతోష్ నాయక్, ఎమ్, శివ, జి.అవినాష్ పాల్గొన్నారు.



రాష్ట్ర కాంగ్రెస్ ఎస్సీ విభాగం కార్యవర్గ సమావేశం రాష్ట్ర దళిత విభాగం అధ్యక్షులు నాగరి ప్రీతం ఆధ్వర్యంలో గాంధీ భవన్‌లో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మాణిక్ రావు ఠాక్రే , నదీమ్ జావేద్ ,రోహిత్ చౌదరి, బోస్ రాజు, మహేష్ కుమార్ గౌడ్ హాజరయ్యారు. మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఎస్సీ విభాగం తరపున జిల్లా అధ్యక్షులు పత్తి కుమార్ పాల్గొని మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాలో దళిత కాంగ్రెస్ ఆధ్వర్యంలో చేసిన కార్యక్రమాల వివరాలను మాణిక్ రావు ఠాక్రేకి అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జిల్లా చైర్మన్లు పాల్గొన్నారు. **నవతెలంగాణ-కాప్రా**

# హాత్ సే హాత్ జోడో యాత్రను జయప్రదం కావాలి

**నవతెలంగాణ-కుత్బుల్లాపూర్**

“ హాత్ సే హాత్ జోడో యాత్ర “ ద్వారా నిర్వహిస్తున్న పాదయాత్ర విజయవంతం కావాలని కోరుకుంటూ సూరారంలోని కట్ట మైసమ్మ ఆలయం వద్ద కాంగ్రెస్ నాయకులతో కలిసి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గూడ ఐలయ్య గౌడ్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఆర్.లక్ష్మి, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు సదానందం, మాజీ కౌన్సిలర్ వరమ్మ మైనారిటీ సెల్ అధ్యక్షులు చాంద్ పాషా, మాజీ వార్డ్ నంబర్ పరశురాం, ఏఐసీసీ హ్యూమన్ రైట్స్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఇరుగు



రాధాకృష్ణ, 129 డివిజన్ మెంబర్షిప్ ఇన్‌చార్జి నీలి రహమతుల్లా, యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి దొర అరుణ్, బత్తుల చిరంజీవి పాల్గొన్నారు.

## రెగ్యులరైజేషన్ స్కీంను సద్వినియోగం చేసుకోవాలి

**నవతెలంగాణ-నేరేడ్‌మెట్**

జీఓ 58, 59 ద్వారా రెగ్యులరైజేషన్ స్కీంను అల్వాల్ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అల్వాల్ తహసీల్దార్ నాగమణి కోరారు. సోమవారం మండల కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ అర్హులైన అందరికీ నోటీసులు ఇచ్చినట్టు తెలిపారు. దానికి సంబంధించి రుసుం వివరాలను అర్హులకు నోటీసులో తెలిపినట్టు పేర్కొన్నారు. అందులో తెలిపిన విధంగా రసుంను ఈ యేడాది మార్చి లోపల పూర్తిగా చెల్లించి తద్వారా రెగ్యులరైజ్ చేసుకోవాలని కోరారు. నోటీసులు అందుకున్న అర్హులైన వారందరు త్వరగా ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఏమైనా సందేహాలు ఉన్నా, ఇతర వివరాలకు మండల కార్యాలయంలో సంప్రదించాలని కోరారు.

# చెత్తను స్వచ్ఛ ఆటోల్లోనే వేయాలి



**నవతెలంగాణ-కూకట్‌పల్లి**

ఆల్విన్ కాలనీ నుంచి భాగ్యనగర్ కాలనీ వెళ్ళే దారిలోని ఎస్ఎస్‌డీ గ్రామర్ హై స్కూల్ వద్ద ఉన్న నాలా పక్కన ఉదయం, సాయంత్రం వేళల్లో ద్విచక్రవాహనాల పై వెళ్తూ చెత్తను రోడ్డు పైన వేసి వెళ్ళే వారికి రామ్ కి సిబ్బంది సొసైటీ మెంబెర్స్ అధ్యక్షులు శేఖర్ ఆధ్వర్యంలో చెత్తను రోడ్ల పై వేసే వారికి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంటేనే అందరం ఆరోగ్యంగా ఉంటాం అన్నారు. ఎవ్వరూ చెత్తను రోడ్ల పై వెయ్యొద్దనీ, తమ ఇండ్ల వద్దకు వచ్చే స్వచ్ఛ్ ఆటోలో మాత్రమే చెత్త వెయ్యాలని సూచిస్తూ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు ఎస్ఎఫ్ఏ సుదర్శన్, రామ్‌కి ఇన్‌చార్జి సంతోష్, వార్డ్ ఇన్‌చార్జి రజనీ, తదితరులు పాల్గొన్నారు.

# సంత్ గురు రవిదాస్ 646వ జయంతి వేడుకలు

**నవతెలంగాణ-జగద్గిరిగుట్ట**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, గాజులరామారం డివిజన్ పరిధిలోని చంద్రగిరి నగర్‌లో నిర్వహించిన సంత్ గురు రవిదాస్ 646వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కేపి వివేకానంద్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంత్ గురు రవిదాస్ జయంతి వేడుకల్లో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. తన సహాయ సహకార ఎల్లప్పుడూ అందజేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రధాన కార్యదర్శి నవాబ్, సీనియర్ నాయకులు డాక్టర్ హుస్సేన్, ఎత్తరి మారయ్య, ఆబిద్, చందు ముదిరాజ్, మూసాకాన్, మసూద్, ఇబ్రహీం, దిలీప్, చెట్ల వెంకటేష్, శివ, చిన్న చౌదరి, మహేష్, తిరుపతి, హమీద్, అహ్మద్ అలీ, మోచి జాతి సంఘ్ ప్రెసిడెంట్ లక్ష్మణ్ కంబ్లే, వైస్ ప్రెసిడెంట్ శివాజీ ఉద్కర్, తదితరులు పాల్గొన్నారు.





## పూజలో పాల్గొనాలని ఆహ్వానం

**నవతెలంగాణ-కుత్బుల్లాపూర్**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని సూరారం కాలనీలో గల శ్రీ ద్వాదశ జ్యోతిర్లింగ దేవస్థానంలో మహా శివరాత్రి సందర్భంగా నిర్వహించే ప్రత్యేక పూజలలో ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ముఖ్య అతిథిగా పాల్గొనాలని ఆలయ కమిటీ సభ్యులు సోమవారం ఎమ్మెల్యేని తన నివాసం వద్ద మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు.

# సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం

**నవతెలంగాణ-సిటీబ్యూరో**

ఉద్యోగులకు హెల్త్ కార్డు అమలు చేస్తామని శాసనసభలో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించడంపై టీఎన్జీవోస్ హైదరాబాద్ జిల్లా హర్షం వ్యక్తం చేసింది. ఈ మేరకు ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు ఎస్.ఎం. హుస్సనీ (ముజీబ్) ఆధ్వర్యంలో సోమవారం నాంపల్లి గృహకల్ప కార్యాలయంలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. మంత్రులు కేటీఆర్, హరీష్ రావు, వి.శ్రీనివాస్ గౌడ్, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత, సెంట్రల్



యూనియన్ అధ్యక్షులు మామిళ్ల రాజేందర్, ప్రధాన కార్యదర్శి రాయకంటి ప్రతాప్‌కు ముజీబ్ ఉద్యోగుల పక్షాన ధన్యవాదాలు తెలిపారు. ఉద్యోగులను ఎల్లప్పుడూ కాపాడుకుంటానని చెప్పిన మాట నిలబెట్టు కున్నందుకు సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలియజే శారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎస్.విక్రమ్ కుమార్, అసోసియేట్ అధ్యక్షుడు కె.ఆర్.రాజ్ కుమార్, ఉపాధ్యక్షులు కుర్రాడి శ్రీనివాస్, సభ్యులు ఖాలీద్ అహ్మద్, శంకర్, వివిధ యూనిట్ల అధ్యక్ష, కార్యదర్శులు, ప్రాథమిక సభ్యులు పాల్గొన్నారు.




## చిలామిన్ జింకుకు ఐఎస్ఐ మార్క్ గుర్తింపు

**నవతెలంగాణ-సిటీబ్యూరో**

ఇండియాలోనే చిలేటెడ్ జింక్ విభాగంలో ఏరీస్ చిలామిన్ ప్రతిష్టాత్మక పేరును సంపాదించుకుంది. 1976లో ఫ్లోరిడా యూనివర్సిటీ నుంచి చిలేషన్ టెక్నాలజీని ఉపయోగించి ఏరీస్ వారు చిలేటెడ్ విభాగంలో ప్రవేశపెట్టిన చిలామిన్ జింకుకు ఇండియాలోనే మొట్ట మొదటిసారిగా ఐఎస్ఐ మార్క్ గుర్తింపు లభించింది. ఈ సందర్భంగా ఏరీస్ ఆగ్రో సంస్థకు బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్ వారిచే హైదరాబాద్‌లో సోమవారం జరిగిన సన్మాన కార్యక్రమంలో ఐఎస్ఐ మార్క్ సర్టిఫికెట్‌ను అందజేశారు. కోట్లాది మంది రైతులకు అత్యంత నమ్మకమైన చిలామిన్‌కు ఐఎస్ఐ మార్క్ రావడం, ఐఎస్ఓ, ఎఫ్‌సీఓ నాణ్యతా ప్రమాణాలకు తగిన విధంగా ఉండటం గర్వకారణమని ఏరీస్ చైర్మెన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ రాహుల్ మిర్చాందాని తెలిపారు. అనంతరం ఏరీస్ ఆగ్రో సంస్థను సత్కరిస్తూ, బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్ హైదరాబాద్ బ్రాంచ్ సీనియర్ డైరెక్టర్ అండ్ హెడ్ కేవీ.రావు మాట్లాడుతూ ఏరీస్ ఆగ్రో సంస్థ ఐదేండ్లుగా పోషక ఉత్పత్తుల తయారీలో తనకుంటూ ప్రత్యేక స్థానాన్ని ఏర్పర్చుకుందనీ, చిలామిన్ వలె మరెన్నో నాణ్యతా ఉత్పాదనలు రైతులకు అందజేయాలని కోరారు. కార్యమంలో కె.రాములు, ఏడీఏ, తెలంగాణ, డాక్టర్ తనుకు సామ్యూల్ సంపత్ కుమార్ పాత్రో, ప్రిన్సిపల్ సైంటిస్ట్, ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ అండ్ హెడ్ కె.వీ.కే మన్యం పార్వతీపురం జిల్లా, డాక్టర్ ఆర్.ఉమారెడ్డి, ఏడీఆర్, ఆర్ఏఆర్, వరంగల్, ఏరియా బృందం, తదితరులు హాజరయ్యారు.

# ఇంటిగ్రేటెడ్ అండ్ హెూలిస్టిక్ హెల్త్‌పై సీ-20 వర్క్‌షాప్



**నవతెలంగాణ-అంబర్‌పేట**

మాతా అమృతానందమయి మఠం యువజన విభాగం అయిన ఆయుద్ ద్వారా నిర్వహించిన సమర్పన్ '23 సి20 వర్క్‌షాప్, ఇంటిగ్రేటెడ్ హెూలిస్టిక్ హెల్త్‌కి అంకితమైన సీ-20 వర్కింగ్ గ్రూప్‌పై దృష్టి సారించింది. ఆయుద్ యువతకు తమను తాము అభివృద్ధి చేసుకోవడానికి ఒక వేదికను అందిస్తుంది. దానితో పాటు మొత్తం సమాజానికి అర్థవంతమైన ప్రభావాన్ని అందిస్తుంది. యువతకు మార్గనిర్దేశం చేసేందుకు, ఈ కార్యక్రమానికి వైద్య, సాంకేతికత, విద్య రంగాల్లో ప్రముఖ నాయకులు హాజరయ్యారు. ఇందులో ఇంటిగ్రేటెడ్ హెూలిస్టిక్ హెల్త్‌పై సీ-20 వర్కింగ్ గ్రూప్ చైర్, అమృత హాస్పిటల్ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్, హెపాటాలజిస్ట్ డాక్టర్ ప్రియా నాయర్, రిటైర్డ్ డీఆర్‌డీఓ శాస్త్రవేత్త డాక్టర్ బి.వెంకటరామన్, ప్రాపీపిక్ ఫౌండర్ అండ్ సీఈఓ అశుతోష్ రాయ్, ఇంకా పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.



## ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

**నవతెలంగాణ-శామీర్‌పేట**

ప్రజా సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని తీన్మార్ మల్లన్న అన్నారు. మూడు చింతలపల్లి మండలం ఉద్దేమర్రి గ్రామంలో సోమవారం తీన్మార్ మల్లన్న మల్లన్న జాతరలో పాల్గొని మల్లన్నను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముక్కెర్ల సంజీవ యాదవ్, యంజాల రవీందర్ రెడ్డి, వార్డు సభ్యులు నవీన్, జర్నలిస్ట్ గణేష్, తదితరులు పాల్గొన్నారు

# కొత్తపేటలో బ్లడ్ డొనేషన్ క్యాంపు

**నవతెలంగాణ-అంబర్‌పేట**

రెడీ టూ సర్వ్ ఫౌండేషన్ పెద్ది శంకర్ ఆధ్వర్యంలో లైఫ్ సవేర్స్ ద్వారా కొత్త పేటలో బ్లడ్ డొనేషన్ క్యాంప్ నిర్వహించారు. ఈ రక్తదాన శిబిరంలో రెడీ టూ సర్వ్ ఫౌండేషన్‌కు చెందిన సిబ్బంది శివ నేతకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ బ్లడ్ క్యాంప్‌లో 100 మందికి పైగా పాల్గొని రక్తాన్ని దానం చేశారు. ఇలా సేకరించిన రక్తాన్ని క్యాన్సర్ రోగులతో పాటూ హాస్పిటల్ లో అవసరమైన వారికి అందజేయనున్నారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి నేతృత్వం వహించిన ఎన్.ప్రవీణ్ కుమార్, కొత్తపేట డివిషన్ కార్పొరేటర్ మాట్లాడుతూ హాస్పిటల్‌లో చికిత్స పొందడానికి వచ్చే పలువురు రోగులకు రక్తం అవసరమవుతుందనీ, పలు సందర్భాల్లో దొరకడం కష్టతరంగా మారుతోందన్నారు. రోగుల బంధువులు కొన్ని సందర్భాల్లో రక్తం దానం చేయడానికి వచ్చినా సరిపోదనీ, దీన్ని దృష్టిలో ఉంచుకుని ఔత్సాహికులైన రెడీ టూ సర్వ్ ఫౌండేషన్, లైఫ్ సర్వేస్ సిబ్బంది ముందుకు రావడంతో ప్రత్యేక రక్తదాన శిబిరాన్ని నిర్వహించామని వివరించారు. అవసరమైన వారికి సహాయ పడటంలో రెడీ టూ సర్వ్ ఫౌండేషన్, లైఫ్ సర్వేస్ సిబ్బంది



ఎల్లవేళలా ముందంజలో ఉంటారనడంలో సందేహం లేదని వారిని ప్రశంసించారు. ఫాండషన్ సిబ్బంది, సీజీ గీతారెడ్డి మాట్లాడుతూ ఇలాంటి సేవా కార్యక్రమంలో పాల్గొనడం చాలా ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో ప్రశాంత్ ముదిరాజ్, నంది ఫౌండేషన్, బీజేపీ ఓబీసీ, యూ శ్రీనివాస్ గుప్త, తెలంగాణ చైర్మన్ టూరిజం డెవలప్మెంట్‌తో పాటూ రెడీ టూ సర్వ్ ఫౌండేషన్ చైర్మన్ పెద్ది శంకర్, శివ నేత, టీం కో-ఆర్డినేటర్ ప్రకాష్ యాదవ్, ఫాండషన్ టీం లీడర్ శివ చైతన్య, ఫాండషన్ పీఆర్వో లక్ష్మణ్, ప్రశాంత్, నవీన్, రాజు, నితిన్, శివ, సిరాజుద్దీన్, ప్రవీణ్,సెంట్రల్ బ్లడ్ బ్యాంక్ పాల్గొన్నారు.



## ప్రమాదభరితంగా ట్రాన్స్‌ఫార్మర్

**నవతెలంగాణ-జగద్గిరిగుట్ట**

రంగారెడ్డి నగర్ డివిజన్ పరిధి గాంధీ నగర్ కమ్యూనిటీ హాల్ వద్ద రోడ్డు ఆనుకుని జాలి వాహనములో కొద్ది రోజుల నుంచి ట్రాన్స్‌ఫార్మర్ ప్రమాద భరితంగా ఉంది. దీంతో పాదాచారులు, వాహనదారులు ఎప్పుడు ఏం జరుగుతుందోనని ఆందోళన చెందుతున్నారు. కమ్యూనిటీ హాల్‌లో కంటి వెలుగు కార్యక్రమం కొనసాగుతుందనీ, ప్రజలు పెద్ద సంఖ్యలో వస్తుండడంతో ముప్పు పొంచి ఉంటుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే అధికారులను స్పందించి ట్రాన్స్‌ఫార్మర్‌ను తొలగించాలని కోరుతున్నారు.



## వడ్డెపల్లి ఎన్‌క్లేవ్ అభివృద్ధికి విశేషంగా కృషి

**నవతెలంగాణ-కూకట్‌పల్లి**

వివేకానందనంద నగర్ డివిజన్ పరిధిలోని వడ్డేపల్లి ఎన్క్లేవ్ కాలనీలో నూతనంగా నిర్మించిన, ఏసీ క్లబ్ హౌస్‌ను మాజీ కార్పొరేటర్ మాధవరం రంగరావు తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఆరెకపూడి గాంధీ. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వడ్డేపల్లి ఎన్క్లేవ్‌లో నివసిస్తున్న ప్రజలందరికీ ఆమోదయోగ్యంగా, ఏసీ క్లబ్ హౌస్ ఏర్పాటు చేసుకోవడం చాలా సంతోషకరమైన విషయం అన్నారు. ఇక్కడి ప్రాంత వాసులకు సౌకర్యంగా ఉండేందుకు వీలుగా ఈ ఏసీ క్లబ్ హౌస్‌లో సమావేశాలు, సభలు, చిన్న చిన్న ఫంక్షన్‌లు, జన్మదిన వేడుకలు, వివాహాలు, షష్టిపూర్తి వేడుకలు నిర్వహించుకునేందుకు వీలుగా డైనింగ్ హాల్‌తో కూడిన క్లబ్ హౌస్‌ను నిర్మించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. క్లబ్ హౌస్ ను అన్ని హంగులతో, సకల సౌకర్యాలతో నిర్మించడం గొప్ప విషయం అన్నారు. కాలనీ వాసులందరికీ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. వడ్డేపల్లి ఎనక్లేవ్ అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తాననీ, మరిన్ని నిధులు కేటాయించడానికి సిద్ధం అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గొట్టిముక్కల పెద్ద భాస్కర్ రావు, వడ్డేపల్లి ఎనక్లేవ్ వాసులు పీఎస్ ఆర్ కె భగవాన్, దశరథ్ రెడ్డి, దేవేందర్, ఫణి, రాము, నాచారయ్య, వెంకట్రావు, సర్ప రావు, వెంకటరత్నం, చారీ, శంకరయ్య, ప్రసాద్, నరేంద్ర పాల్గొన్నారు.

# విజేతలకు మెడల్స్, నగదు బహుమతులు అందజేత



**నవతెలంగాణ-అంబర్‌పేట**

ఎల్బీ స్టేడియం, ఇండోర్ స్టేడియంలో, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ స్టేట్ మార్గదర్శకత్వంలో రుద్రమదేవి సెల్ఫ్ డిఫెన్స్ షోటోకాన్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన సీఎం కేసీఆర్ మెగా కరాటే కప్ 2023 ఓపెన్ నేషనల్ ఛాంపియన్షిప్, 3వ నేషనల్ ఓపెన్ కరాటే, కుంగ్ ఫూ ఆల్ స్టైల్ ఛాంపియన్షిప్ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసి మెడల్స్‌ను కరాటే మాస్టర్, ప్రముఖ జాతీయ చలన చిత్ర నటుడు సుమన్ తల్వార్ అందజేశారు. ఈ మెగా టోర్నమెంట్‌లో గెలిచిన విజేతకు సీఎం కేసీఆర్ ఎత్తుగల కప్‌ను, బాలికలకు ప్రథమ బహుమతిగా 10 గ్రాముల రియల్ ప్యూర్ గోల్డ్ మెడల్‌ను, ద్వితీయ బహుమతిగా 200 గ్రాముల రియల్ ప్యూర్ సిల్వర్ మెడల్‌ను, బాలురకు రూ.50 వేల నగదు బహుమతి అందజేశారు. ఈ సందర్భంగా హీరో సుమన్ గారు మాట్లాడుతూ కరాటే మాస్టర్లు లక్ష్మీ, రవి చేస్తున్న కార్యక్రమాలను, సేవలను ఉద్దేశించి వారిని కొనియాడుతూ, ప్రశంసిస్తూ అభినందనలు తెలిపారు. ఇంత పెద్ద ఎత్తున వేల సంఖ్యలో కరాటే క్రీడాకారులను, మాస్టర్ లను ఒక చోటికి ఆహ్వానించి, విజయవంతం గా టోర్నమెంట్ ను నిర్వహించడం గొప్ప విశేషం అన్నారు. కరాటే క్రీడలో రెండు తెలుగు రాష్ట్రాల్లో, జాతీయ స్థాయిలో అత్యంత అద్భుతమైన టోర్నమెంట్‌లను, కరాటే పోటీలను, క్రీడా కార్యక్రమాలను, పలు రంగాల్లో అందిస్తున్న విశిష్ట సేవలను గుర్తించి ప్రభుత్వం మరింతగా అన్ని రకాల సహాయ సహకారాలను, ప్రోత్సాహాన్ని అందించి జాతీయ స్థాయిలో కరాటే అకాడెమీని నెలకొలకొల్పేందుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మాజీ స్పోర్ట్స్ చైర్మన్ అల్లీపురం వెంకటేశ్వర రెడ్డి, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు, గోల్డ్ మ్యాన్ చిన్నా గౌడ్, రంగారెడ్డి జిల్లా కేశంపేట్ మండల జెడ్పీటీసీ విశాల శ్రీధర్, శ్రీనీ ఇన్ఫ్రా ఎండీ. జి.శ్రీనివాస రావు, తదితరులు పాల్గొన్నారు.



## విజేతలకు అభినందనలు

**నవతెలంగాణ-సిటీబ్యూరో**

గెలుపొందిన క్రీడాకారులను ఎంఎల్ ఆర్ఐటీ కాలేజీలో నిర్వహించిన ఒక ప్రత్యేక కార్రృమంలో కళాశాల చైర్మన్ మర్రి లక్ష్మణ్ రెడ్డి, కార్యదర్శి మర్రి రాజశేఖర్ రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ కె.శ్రీనివాస రావు అభినందించారు. ఈ సందర్భంగా మర్రి రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ తమ కళాశాలలో నాణ్యమైన సాంకేతిక విద్యతోపాటు క్రీడలు, క్రీడాకారులను ప్రోత్సహిస్తూ ఉంటామన్నారు. కళాశాలలో అంతర్జాతీయ స్థాయిలో క్రీడా సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ రాజ్ గోపాల్ పాల్గొన్నారు.

## కాసాని జ్ఞానేశ్వర్‌కు పరామర్శ

**నవతెలంగాణ-దుండిగల్**



ఇటీవల మృతి చెందిన తెలంగాణ తెలుగుదేశం రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ తల్లి కౌసల్య చిత్రపటానికి పూలు వేసి కుత్బుల్లాపూర్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ నివాళ్లర్పించారు. మాతృమూర్తిని కోల్పోయిన కాసాని జ్ఞానేశ్వర్ ని కాసాని వీరేష్ ముదిరాజ్‌ని పరామర్శించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ నాయకులు పాల్గొన్నారు.

## రాష్ట్ర బడ్జెట్‌లో సబ్బండ వర్గాల ప్రజలకు ప్రాధాన్యం

నవతెలంగాణ-ముషీరాబాద్



2023 24 రాష్ట్ర వార్షిక బడ్జెట్‌ను రాష్ట్రంలో సబండవర్ణాలకు ఉపయోగం జరిగే విధంగా తెలంగాణ ప్రభుత్వం రూపొందించిందని బి.ఆర్.ఎస్ నగర సీనియర్ నాయకులు సిరిగిరి శ్యామ్ కుమార్ అన్నారు. ముఖ్యంగా రైతులకు దళితులకు పెద్దపీట వేయడం హర్షించదగిన విషయం అన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా సంక్షేమ పథకాలు తెలంగాణలో అమలవుతున్నాయని వాటిని కొనసాగించేందుకు తగిన బడ్జెట్ కేటాయింపులు చేయడం సంతోషకరమన్నారు

## దేశానికే దిక్సూచిలా తెలంగాణ బడ్జెట్

నవతెలంగాణ-ఓయు



తెలంగాణ బడ్జెట్ ప్రజా సంక్షేమం, అభివద్ధే శిరోధార్యంగా ఉందని బీఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, ఓయూ పరిశోధక విద్యార్థి తుంగ బాలు తెలిపారు. దేశంలోని ఇతర రాష్ట్రాలకు ఇది దిక్సూచిలా నిలిచిం దన్నారు. జాతీయ రాజకీయాల్లోకి ప్రవేశించిన సీఎం కేసీఆర్ తన అజెండాను రాష్ట్ర బడ్జెట్ రూపంలో ప్రజల ముందు ఉంచారని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి ఎలాంటి సహకారం లేకుండానే రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రగామిగా తీర్చిదిద్దిన ఘనత సీఎం కేసీఆర్‌దని కీర్తించారు. విద్యా రంగానికి అధిక నిధులు కేటాయించడంతో పాటు రాష్ట్రంలోని యూనివర్సి టీలలో హాస్టళ్ల పునర్నిర్మాణానికి దాదాపు రూ. 500 కోట్లు కేటాయించినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



## 15న మాల మహానాడు సమావేశం

నవతెలంగాణ-బంజారా హిల్స్..

ఈనెల 15న మాలలకు జరుగుతున్న అన్యాయంపై ప్రత్యేక సమావేశాన్ని నిర్వహిస్తున్నట్టు మాల మహానాడు జాతీయ అధ్యక్షులు జి చెన్నయ్య తెలిపారు. సోమవారం బంజారా హిల్స్ లోని మాల మహానాడు జాతీయ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. రాష్ట్రంలో మాలలకు జరుగుతున్న అన్యాయా లపై భవిష్యత్ కార్యాచరణ తదితర అంశాల పై ఈనెల 15 న హైదరాబాద్‌లోని రవీంద్ర భారతి నందు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు మాల మహానాడు రాష్ట్ర కమిటీ సమావేశం ఏర్పాటు చేయనున్నట్టు పేర్కొన్నారు. కావున రాష్ట్రంలోని రాష్ట్ర నాయకులు, జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయి, గ్రామస్థాయి, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తునపాల్గొని విజయవంతం చేయవలసిందిగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రమోద్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు, మన్నె శ్రీధర్ రావు,బంగి ఆనంద్ రావు, గ్రేటర్ హైదరాబాద్ ప్రెసిడెంట్ భైండ్ల శ్రీనివాస్,హైదరాబాద్ జనరల్ సెక్రెటరీ రామాంజనేయులు, సంజీవ్, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## విద్యారంగాన్ని విస్మరించిన రాష్ట్ర ప్రభుత్వం

నవతెలంగాణ-అడిక్‌మెట్



విద్యా రంగాన్ని తెలంగాణ ప్రభుత్వం విస్మరించిందని..తక్కువ నిధులతో(6.57 శాతం) అభివృద్ధి ఏలా సాధ్యం అవుతుందని పీడీఎస్‌యూ గ్రేటర్ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి పొడపంగి నాగరాజు ప్రశ్నించారు. సోమవారం ఆయన మాట్లాడుతూ.. మొత్తం బడ్జెట్‌లో కేవలం రూ. 19,093 కోట్లు (6.57 శాతం) మాత్రమే విద్యారంగానికి కేటాయిం చటం అన్యాయం అన్నారు. గత సంవత్సరం విద్యా రంగానికి 7.30 శాతం నిధులు కేటాయించి ఈసారి తగ్గించడం సరికాద న్నారు. ప్రాథమిక విద్యకు రూ. 16092 కోట్లు, ఉన్నత విద్యకు రూ.3,001 కోట్లతో మొత్తం విద్యా రంగం అభివద్ధి ఎలా సాధ్యం అని ప్రశ్నించారు. రెండు సంవత్సరాలుగా రూ. 3500 కోట్లు ఫీజురీయంబర్స్ మెంట్ బకాయిలు పెండింగ్ లో ఉన్నాయని, మన ఊరు మన బడి పథకానికి నిధుల మాటే లేదన్నారు. మొత్తం బడ్జెట్‌లో 30 శాతం నిధులు విద్యారంగానికి కేటాయించాలని డిమాండ్ చేశారు లేని యెడల పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

## ఉచిత మెగా మెడికల్ క్యాంపునకు విశేష స్పందన



నవతెలంగాణ-ధూల్‌పేట్

షాదాన్ హాస్పిటల్‌లో జనవరి 30న ప్రారంభమైన డాక్టర్ విజారత్ రసూల్ ఖాన్ ఫ్రీ మెగా మెడికల్ అండ్ హెల్త్ క్యాంపునకు విశేష స్పందన లభిస్తోంది. నగరం నలు మూలల నుంచి పెద్ద ఎత్తున రోగులు పెద్ద ఎత్తున వస్తున్నారు. మంగల్ హాట్, ధూల్ పేట్, చిష్తీ చమన్, సబ్జీ మండీ, హకీం పేట, బండ్లగూడ, చంద్రా యణ గుట్ట, ఫలక్ నుమా, చార్మినార్, మెహదీపట్నం తదితర ప్రాంతాల నుంచి రోగులు వస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డారు.. ఈ క్యాంపు మొదలైన వారం రోజుల వ్యవధిలో పది వేలకుపైగా ఉచిత వైద్యాన్ని పొందారని తెలిపారు. 2700 మంది రోగులు ఇన్ పేషెంట్లుగా చేరి వైద్యం పొందుతున్నారని.. 477 రోగులకు సర్జరీలు చేశారని చెప్పారు. 65 మంది గర్భిణీలకు ప్రసవాలు చేశారని, ఇందులో కొన్ని సిజేరియన్ ద్వారా ప్రసవాలు జరిగా యని వివరించారు. నవజాత శిశువులకు చైల్డ్ డెవలప్ మెంట్ మానిటరింగ్ అండ్ స్క్రీనింగ్, జనరల్ హెల్త్ అండ్ స్క్రీనింగ్ క్లినిక్స్ ఫర్ వేరియస్ డిసీజెస్ స్థాపిం చారని.. వైద్య నిపుణుల పర్యవేక్షణలో రోగులకు చికిత్స అందించేందుకు లైఫ్ స్టయిల్ క్లినిక్ ప్రారంభించామని హాస్పిటల్ సూపరింటెండెంట్ వసంత ప్రసాద్ తెలిపారు. 21529 మందికి ల్యాబ్ పరీక్షలు చేశామని అన్నారు. హిస్టో పాథాలజీ, రేడియాలజీ, ఇమేజింగ్, ఎక్స్ రే, సిటీ స్కాన్, అల్ట్రా సౌండ్, ఐవిపి బెరియమ్ తదితర పరీక్షలన్నీ ఉచితంగా చేస్తున్నామన్నారు. ఈ క్యాంపు షాదాన్ విజారత్ రసూల్ ఖాన్ పర్యవేక్షణలో షాదాన్ వైస్ చైర్మెన్ ఏజాజుర్రహ్మాన్, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర ముహమ్మద్ సారిబ్ రసూల్‌ల పర్యవేక్షణలో కొనసాగుతున్న ఫ్రీ మెగా మెడికల్ అండ్ హెల్త్ క్యాంపులో రోగులు, వారి బంధువులు డాక్టర్ విజారత్ రసూల్ ఖాన్‌కు ఘనంగా నివాళులర్పించారు. తండ్రి సేవా స్ఫూర్తిని కొనసాగిస్తున్న డాక్టర్ సారిబ్ రసూల్ ఖాన్‌ను వారంతా కొనియాడారు. పేద పిల్లలకు వైద్య విద్యనందిస్తూ, పేదలకు ఉచిత వైద్యం అందిస్తున్న సేవా ధృక్పథాన్ని కీర్తించారు. నగరం నలుమూలల నుంచి రోగులకు ఉచితరవాణా సౌకర్యం, సిటీలోని పలు ప్రాంతాల నుంచి రోగుల రవాణా కోసం ఉచిత బస్సుసౌకర్యం ఏర్పాటు చేశామని హాస్పిటల్ సూపరింటెండెంట్ చెప్పారు. ఉదయం టిఫిన్, మధ్యాహ్నం, రాత్రి భోజన ఏర్పాట్లు చేశామని అన్నారు. ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. మరిన్ని రవాణా తదితర వివరాలకు హెల్ప్ లైన్ నెంబర్లకు ఫోన్ చేయవచ్చన్నారు. హెల్ప్ లైన్ నెంబర్లు : 9676311747, 8686285796, 9849019535, 9000988544, 9985230806, 9885751975, 9866606046, 9966112448, 7032414388.

## 40 నెంబర్ బస్సు మార్గాన్ని పునరుద్ధరిస్తాం

- ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్

నవతెలంగాణ - అడిక్ మెట్



ప్రజల ఇబ్బందులను దష్టిలో ఉంచుకొని ట్రాఫిక్ సమస్య నియంత్రణకు 40 నెంబర్ బస్సు మార్గాన్ని యధాతథంగా పునరుద్ధరిస్తామని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. సోమవారం ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో ట్రాఫిక్ ఏసీపీ మురళీకష్ణ , నారాయణగూడ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ వెంకన్న, ముషీరాబాద్ బస్ డిపో మేనేజర్‌లు స్థానిక ప్రజలతో కలిసి ఎమ్మెల్యేతో సమావేశమయ్యారు. 40 నెంబర్ బస్సు మార్గంపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అశోక్ నగర్ మీదుగా హిమాయత్‌నగర్‌కు వెళ్లే 40 నెంబర్ బస్సు మార్గాన్ని దారి మళ్లించడం వలన ఉద్యోగస్తులకు, స్కూల్, కాలేజీ విద్యార్థులకు సీనియర్ సిటిజన్స్‌కు ప్రయాణంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కుంటున్నారని, కావున బస్సు మార్గాన్ని తిరిగి అశోక్ నగర్ మీదుగా వెళ్లేలా పునరుర్ధరించాలనీ తెలిపారు. బస్సు మార్గానికి ఇబ్బందికరంగా ఉన్న వాటిని తొలగించి ప్రయాణం సాఫీగా సాగేలా చర్యలు తీసుకోవాలని ట్రాఫిక్ సిబ్బందికి సూచించారు. నియోజకవర్గంలో ఎక్కడెక్కడ ట్రాఫిక్ సమస్య ఉన్న సత్వర పరిష్కారం చేయాలని అన్నారు.

## ప్రజల ఆశలు, ఆశయాలు నెరవేర్చేదిగా బడ్జెట్ ఉంది

- నగర డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి

నవతెలంగాణ-ఓయూ



ఆర్థిక మంత్రి హరీశ్‌రావు అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రజా ఆమోదంగా ఉందని గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి కొనియాడారు. 2023-24 ఆర్థిక సంవత్సరానికి గాను రూ.2,90,396 కోట్ల ఈ బడ్జెట్ ప్రజలందరి ఆశలు,ఆశయాలను పూర్తి స్థాయిలో నెరవేర్చేదిగా ఉందని వ్యాఖ్యానించారు. సంక్షేమం, రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి మరోసారి పెద్దపీట వేసిందని,ఇందులో భాగంగానే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల సంక్షేమానికి, మహిళా శిశు సంక్షేమానికి, ఆసరా పింఛన్లకు, కల్యాణలక్ష్మీ, షాదీ ముభారక్ పథకానికి అధిక బడ్జెట్ కేటాయించడం సంతోషదా యకం అన్నారు. శాంతిభద్రతలు సజావుగా ఉండడం, సుస్థిర రాజకీయ,పాలనా వ్యవస్థ కొనసా గుతుండడంతో దేశ విదేశాల నుంచి తెలంగాణకు పెద్ద ఎత్తున పెట్టుబడులు తరలి వస్తున్నాయని చెప్పారు. కేసీఆర్, కేటీఆర్ ఆలోచనలు, దూరదష్టి, పక్కా ప్రణాళి కలతో తెలంగాణలో జల, విద్యుత్, హరిత హరం, ఐటీ, ఫార్మా,మెడికల్,టూరిజం, పారిశ్రామికం అభివృద్ధి చెందాయని పేర్కొన్నారు.

కాంగ్రెస్ పార్టీ హాత్ సే హాత్ జోడో అభియాన్ కు కొనసాగింపుగా చేపట్టిన 'యాత్ర'లో భాగంగా నల్లకుంట ఫీవర్ హాస్పిటల్ దగ్గర పాదయాత్ర నిర్వహించి కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. మాజీ రాజ్యసభ సభ్యులు విహెచ్ హనుమంతరావు, సీనియర్ నాయకులు లక్ష్మణ్ యాదవ్, లకుపతి యాదగిరి గౌడ్, పోలినేనీ రామ్మోహన్ రావు, గడ్డం శ్రీధర్ గౌడ్,ఫరీద్, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-అంబర్‌పేట



## రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు

నవతెలంగాణ-ఓయూ



గతేడాదితో పోల్చితే బడ్జెట్‌లో ఓయూకు అదనంగా రూ. 39 కోట్లు కేటాయించిన రాష్ట్రప్రభుత్వానికి ఓయూ వీసీ ప్రో. రవిందర్ కృతజ్ఞతలు తెలి పారు. జాతీయ స్థాయిలో విద్యాసంస్థలకు గుర్తింపునిచ్చే జాతీయ మూల్యంకన, గుర్తింపు మండలి(న్యాక్) కోసం ఓయూ పరిపాలనా భవన్‌లోని సెనెట్ హాల్ లో ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశంలో వీసీ మాట్లాడారు. న్యాక్ గుర్తింపు ప్రక్రియలో మెరుగైన ర్యాంక్ సాధించేలా ఆయా విభాగాల ప్రిన్సిపాళ్లు, డీన్స్, విభాగాధిపతులు, డైరెక్టర్లు, అధ్యాపకులకు అవగాహన కల్పించారు. న్యాక్ గుర్తింపు ప్రక్రియలో నాలుగో దశకు సన్నద్ధం కావాల్సిన అవసరాన్ని ఆయన విపులంగా వివరించారు. గుర్తింపు ప్రక్రియలో అవసరమైన సమాచారాన్ని సకాలంలో సమర్పించడంలో సహకరించాలని అధ్యాపకులకు సూచించారు. గత మూడు దశల్లో న్యాక్ మూల్యాంకన ప్రక్రియలో ఓయూకు నిలకడగా ఉన్నత గ్రేడ్‌లు సాధించటానికి కషి చేసిన ఐక్యూఏసీ సభ్యులు, వాటాదారులందరినీ రిజిస్ట్రార్ ప్రొ. పి. లక్ష్మీనారాయణ అభినందించారు. ఓయూతో సంబంధంలేని కొంత మంది వ్యక్తులు ఇటీవల క్యాంపస్ వాతావరణాన్ని కలుషితం చేయడంతో పాటు పీహెచ్‌డీ ప్రవేశాల ప్రక్రియపై దుమారం సష్టించారని సమావేశానికి హాజరైన అధ్యాపకులంతా ఏకగ్రీవంగా ఖండించారు. యూజీసీ నిబంధనలు, మార్గదర్శకాల ప్రకారమే పి.హెచ్.డి అడ్మిషన్ల ప్రక్రియ జరుగుతుందని స్పష్టం చేశారు. నిబంధనలకు విరుద్ధంగా యూనివర్శిటీ పాలకవర్గం ఎలాంటి నిర్ణయాలు తీసుకోలేదని బోధన, పరిశోధన, పరిపాలనలో విశ్వవిద్యాలయ ప్రతిష్టను నిలిపేలా చర్యలు తీసుకుంటున్నామని వీసీ, రిజిస్ట్రార్ లు అన్నారు.

## స్కూల్ స్థాయి నుంచే క్రీడలు అవసరం



నవతెలంగాణ-ఓయూ

స్కూల్ స్థాయి నుంచి విద్యార్థులకు క్రీడలు ఎంతో అవసరమని ఓయూ రిజిస్ట్రార్ ప్రో.పి.లక్ష్మి నారాయణ అన్నారు. సోమవారం ఓయూ మోడల్ స్కూల్‌లో బలదేవ్ స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో 1వ, ఇంటర్ స్కూల్ కబడ్డీ ఛాంపియన్ పోటీల ప్రారంభోత్సవానికి వారు ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. రిజిస్ట్రార్ మాట్లాడుతూ. ఓయూ మెదటి నుంచి క్రీడలకు పెట్టింది పేరు అని, అదే స్ఫూర్తితో విద్యార్థులు కూడా బాల్యం నుంచే క్రీడల్లో పాల్గొనాలని చెప్పారు. దానికి తల్లిదండ్రులు పిల్లలను ప్రోత్సాహించాలని సూచించారు. బలదేవ్ స్పోర్ట్స్ క్లబ్ క్రీడా స్ఫూర్తిని ప్రశంసించారు. స్కూల్ స్పెషల్ ఆఫీసర్ పి.శంకర్ మాట్లాడుతూ. విద్యార్థులు కబడ్డీ క్రీడల్లో పాల్గొని సరైన ఫిట్నెస్ సాధించాల్సిన అవసరం ఉందన్నారు. నిర్వాహకులు మాట్లాడుతూ హైదరాబాద్, మేడ్చల్, రంగారెడ్డి జిల్లాలో పలు స్కూల్స్ నుంచి 12 టీమ్స్ పాల్గొన్నట్టు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.జ్యోతి , బలదేవ్ స్పోర్ట్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## కంటి వెలుగు శిబిరం సందర్శన

నవతెలంగాణ-అంబర్‌పేట



గోల్నాక డివిజన్ కమల నగర్‌లో నిర్వహిస్తున్న కంటి వెలుగు శిబిరాన్ని మాజీ కార్పొరేటర్ కాలేరు పద్మా వెంకటేశ్ స్థానిక నాయకులతో కలిసి సోమ వారం సందర్శిం చారు. అనంతరం అక్కడికి ప్రజలతో మాట్లాడి వారికి ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. శిబిరంలోని డాక్టర్లు, సిబ్బంది తో మాట్లాడి ప్రజలకు ఏ విధమైన అసౌకర్యం లేకుండా చూడా లని సూచించారు. అలాగే పద్మా వెంకటేశ్ కూడా కంటి పరీక్ష చేయించుకున్నారు.

## ప్రజా ఏక్తా పార్టీ గ్రేటర్ హైదరాబద్ అధ్యక్షుడిగా నర్సింగ్ రావు

నవతెలంగాణ -సుల్తాన్ బజార్



ప్రజా ఏక్తా పార్టీ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడిగా వి నర్సింగ్ రావు నియమితులయ్యారు. సోమవారం గౌలిగూడ లోని పార్టీ కేంద్ర కార్యాలయంలో పార్టీ జాతీయ అధ్యక్షులు బోనాల శ్రీనివాస్ వి నర్సింగ్ రావుకు నియామకపత్రం అందజేశారు. నర్సింగ్ రావు మాట్లాడుతూ.. పార్టీని నగరంలో పటిష్టం చేసేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మణికంఠ, ముఖేష్ మేరు, రాఖేష్, శ్రీనివాస్, నాగేష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఓయూ బంద్ విజయవంతం



నవతెలంగాణ-ఓయూ

పీహెచ్‌డీ ప్రవేశ పరీక్షలో ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులకు జరిగిన అన్యాయంపై అదేవిధంగా ఓయూ వీసీ పెట్టిన అక్రమ కేసులకు నిరసనగా ఓయూ ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన ఓయూ బంద్ విజయవం తమైందని పీహెచ్డీ ఆశావహులు తెలిపారు. ఆర్ట్స్ కాలేజ్, లైబ్రరీ, ఇతర కళాశాలలో విద్యా ర్థులు స్వచ్ఛందంగా బహిష్కరించారని వివరిం చారు. బంద్‌కు వెళ్తున్న విద్యా ర్థులను ఆర్ట్స్ కాలేజీలో పోలీసులు అరెస్టు చేసి అంబర్‌పేట పోలీస్ స్టేషన్‌కు తరలించారు. వారు మాట్లా డుతూ.. రిజర్వేషన్లను వీసీ తుంగలో తొక్కుతున్నాడని మండి పడ్డారు. రాష్ట్రప్రభుత్వం ఆమోదించకుండా నూతన వి ద్యా విధానాన్ని ఓయూలో అమలు చేస్తున్న వీసీని బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు.

## బస్తీ వాసుల సమస్యలకు త్వరలో పరిష్కారం

నవతెలంగాణ-అడిక్ మెట్

ధోభి ఘాట్ బస్తి వాసుల సమస్యలకు త్వరలో పరిష్కారమని గాంధీనగర్ కార్పొరేటర్ పావని వినయ్ కుమార్ తెలిపారు. గాంధీనగర్ డివిజన్‌లోని ధోభి ఘాట్ బస్తిలో అశోక్ నగర్ నాలా రిటర్నింగ్ వాల్ నిర్మాణంలో దెబ్బతిన్న సేవరేజ్ పైప్ లైన్‌ను పునరుద్ధరించి నూతన పైప్ లైన్ ఏర్పాటు చేయాలని బస్తీ వాసుల విజ్ఞప్తి మేరకు ఇరిగేషన్ అసిస్టెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్,వారి సిబ్బంది, బీజేపీ నాయకులతో కలిసి బస్తీలో సోమవారం పర్యటించారు. దోభి ఘాట్ వృత్తిని నిర్వర్తించే స్థలం ఇబ్బంది కరంగా మారిందని ప్రస్తుతానికి అక్కడ మరమ్మతు పనులను చేయిస్తామని తెలిపారు. షాబాద్ బండలు ఏర్పాటు చేస్తామని తెలిపారు.బీజేపీ ఓబీసీ మోర్చ ముషీరాబాద్ అసెంబ్లీ కన్వీనర్ ఎం.ఉమేష్, నర్సింహ, రహమత్ ఆలి బస్తి వాసులు మల్లికార్జున్, రమేశ్, ముత్యాలు, జిలానీ, బాలయ్య, అభిలాష్, లక్ష్మి, వరమ్మ, శోభ, లలితమ్మ, స్వరూప పాల్గొన్నారు.

# లేబర్ కోడ్‌లను వ్యతిరేకిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేయాలి

- ఐఎఫ్‌టీయూ జాతీయ ప్రధాన కార్యదర్శి బి.ప్రదీప్



నవతెలంగాణ-ముషీరాబాద్

కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వర్గానికి బడ్జెట్ లో ఎలాంటి కేటాయింపులు చేయకుండా కార్మికుల సంక్షేమాన్ని విస్మరిస్తున్నారని ఐఎఫ్‌టీయూ జాతీయ ప్రధాన కార్యదర్శి బి.ప్రదీప్ అన్నారు. జాతీయ,రాష్ట్ర మహాసభల సందర్భంగా ఆయా రాష్ట్రాలలో కార్మిక వర్గ సమస్యలు పరిష్కరించాలని, నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థల ను కాపాడాలని డిమాండ్ చేస్తూ సోమవారం సుంద రయ్య విజ్ఞాన కేంద్రంలో ఐఎఫ్‌టీయూ రాష్ట్ర కమిటీ అధ్వర్యంలో ఉపాధ్యక్షులు అరుణ అధ్యక్షతన ప్రాంతీయ సదస్సు నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బి.ప్రదీప్ మాట్లాడుతూ అతి కొద్ది మంది చేతుల్లో దేశ సంపద కేంద్రీకృతం అయిందని, దీనితో ఆర్థిక అసమానతలు పెరిగి, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేక అన్ని వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మోడీ ప్రభుత్వం కార్పొరేట్, బహుళ జాతి కంపెనీలకు వత్తాసు పలుకుతూ దేశ సంపదను,ప్రభుత్వ రంగ సంస్థలను వారికి ధారధత్తం చేస్తున్నారని విమర్శించారు. మోడీ సర్కార్ సహకారంతో అదాని చట్టాలను ఉల్లంఘించి, రకరకాల దందాలను కొనసాగించి,వేల కోట్ల ఆస్తులు కూడగట్టుకున్నడని వివరించారు. అధాని షేర్ లు మార్కెట్ లో దివాల తియడంతో నేడు ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నం అవుతుం దని, దీనికి మోడీ కారణం అని దుయ్యబ ట్టారు. ప్రపంచ కుబేరుడు స్థానం ఒక్కసారే కుప్పకూలిందని ఎద్దేవా చేసారు. మోడీ బడ్జెట్ లో సంక్షేమ కార్యక్రమాలకు కేటాయింపులు కోత విధించారని దీనితో ప్రజల జీవన ప్రమాణాలు మరింత దిగజారుతాయని ఆవేదన వ్యక్తం చేశారు. రు. తెలంగాణలో సీఎం కేసీఆర్ ప్రభుత్వం మూడు రైతు చట్టాలను వ్యతిరేకించిందని అదేవిధంగా నాలుగు లేబర్ కోడ్ లను వ్యతిరేకిస్తూ అసెంబ్లీలో తీర్మానం ఎందుకు చేయదని ప్రశ్నించారు. లేబర్ కోడ్ లకు తెలంగాణలో రూల్స్ రూపొందించకపోతే తెలంగాణ లో అమలు కావని తెలియజేశారు. రెండు లేబర్ కోడ్ లపై రాష్ట్ర ప్రభుత్వం నిబంధనలను రూపొందిం చడాన్ని వెనుకకు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మోడీ ప్రభుత్వం వేష, భాష, ఆహారపు అలవాట్లపై ఆంక్షలు విధిస్తుందని, ప్రజాస్వామిక హక్కులను నిరాకరిస్తుందని అన్నారు. సోషల్ మీడియాలో కూడా తమ అభిప్రాయాలను వినిపించితే దాడికి పూనుకుంటున్నారు. రాష్ట్రంలో బీడీ, హమాలి, భవన నిర్మాణం,గ్రామ పంచాయితీ, మిషన్ భగీరథ, స్కీం వర్కర్లు,కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ వర్కర్స్ లకు శ్రమకు తగిన వేతనాలు లేకపోవడంతో వారి బతుకులు దుర్భరంగా మారాయని అన్నారు. శ్రామికులు సంపద సృష్టికర్తలని వీరికి చట్ట బద్ధ హక్కులు కల్పించాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. అదేవిధంగా ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ జనార్దన్ పాల్గొని మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల కార్మికుల సమస్యల ను గాలికి వదిలేసారని కార్పొరేట్ శక్తులకు పాద సేవ చేస్తున్నారని అన్నారు దేశంలో రాష్ట్రంలో ఆయా ప్రభు త్వాలు సంక్షేమ పథకాలకు బడ్జెట్‌లో కోత విధిస్తున్నారని ఇది మెజార్టీ ప్రజలకు వ్యతిరేకమైనదని అన్నారు కార్మిక వర్గం ఐక్యంగా తమ సమస్యల పరిష్కారం పై పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పి ఓ డబ్ల్యు రాష్ట్ర అధ్యక్షులు ఝాన్సీ, ఐఎఫ్‌టీయూ రాష్ట్ర కోశాధికారి గంటా నాగయ్య లు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు నాయకులు దేసోజు మధు, కామల్లా శ్రీను, బొం గారాల నర్సింహా, మనమ్మ, మల్లయ్య, సత్యనారా యణ, శ్రీనివాస్, లీల, సరోజ, మధు, భాను, చరణ్, ఉపేందర్, రాము తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి



నవతెలంగాణ-అంబర్‌పేట

అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలని అధికారులను కార్పొరేటర్ ఇ. విజయ్ కుమార్ గౌడ్ ఆదేశించారు. అంబర్ పేట డివిజన్ ప్రేమ్ నగర్‌లో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులను స్థానిక బస్తీ ప్రజలతో కలిసి కార్పొరేటర్ సోమవారం పర్యవేక్షించారు. కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రేమ్ నగర్ లో స్థానికంగా గల్లీలలో నూతనంగా సీసీ రోడ్లు వేయడం జరుగుతుందని, అంబర్ పేట డివిజన్ లో అవసరం ఉన్నచోట్ల నూతన సీసీ రోడ్లు వేస్తామని తెలియ జేశారు, అదేవిధంగా ఇటీవల ఎమ్మెల్యే చొరవతో బాగు చేయించిన బోర్లను పరిశీలించి వాటర్ ట్యాంక్ చుట్టూ నీరు పోయే విధంగా నిర్మించాలని సంబంధిత సిబ్బందికి తెలియజేశారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకులు అమానురి సతీష్, లింగరావు, మహేష్ ముదిరాజ్, సంతోష్ చారి పాల్గొన్నారు.

## త్వరలోనే వేతనాలు పెరుగుతాయి..



నవతెలంగాణ-ముషీరాబాద్

వాటర్ బోర్డు లో పనిచేస్తున్న కాంటాక్ట్ అవుట్ సోర్సింగ్ కార్మికులకు త్వరలోనే వేతనాలు పెరుగుతాయని కార్మికులు ఎవరు ఆందోళన చెందవద్దని హైదరాబాద్ మెట్రో వాటర్ సప్లై అండ్ సివరేజ్ బోర్డు కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ గౌరవ అధ్యక్షులు జి రాంబాబు యాదవ్, అధ్యక్షులు పి నారాయణ కార్మికులకు హామీ ఇచ్చారు. సోమవారం బాగ్‌లింగంపల్లిలోని బీఆర్ఎస్ కార్మిక విభాగం రాష్ట్ర కార్యాలయంలో జలమండలి కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ కార్మికులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ అవుట్‌సోర్సింగ్ కాంట్రాక్ట్ కార్మికులకు వేతనాలు పెంచడానికి విడుదల చేసిన జీవో నెంబర్ 14 ఫైల్ ప్రభుత్వ ఫైనాన్స్ డిపార్ట్మెంట్‌లో ఉందని బోర్డు నుంచి డెసిగ్నేషన్స్ వివరాలు పంపించే ప్రక్రియ జరుగుతుందని అది పూర్తయిన వెంటనే కార్మికులకు వేతనాలు పెరుగుతాయని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాల మేరకు జలమండలి ఎండీ దాన కిషోర్ నేతృత్వంలో ప్రక్రియ వేగవంతం అవుతుందన్నారు. అనంతరం ప్రణాళిక బోర్డు ఉపాధ్యక్షులు బి వినోద్ కుమార్, జలమండలి ఎండీ దాన కిషోర్‌కు వినతి పత్రాలు అందజే శారు.యూనియన్ జనరల్ సెక్రెటరీ కిరణ్ కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ సంతోష్, వైస్ ప్రెసిడెంట్ బాలరాజు, శ్రీనివాసరెడ్డి ,ఆంజనేయులు, నాయకులు వీరస్వామి, ఇబ్రహీం, సురేష్, నాగార్జున, కొండల్, జిట్ట జగన్ పాల్గొన్నారు.

## మెగా జాబ్ మేళాను సద్వినియోగించుకోవాలి



నవతెలంగాణ-ధూల్‌పేట్

రాష్ట్ర యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో 11న నిర్వహించనున్న మెగా జాబ్ మేళాను నగరం లోని నిరుద్యోగ యువత సద్వినియోగిం చుకోవాలని రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థ సెట్విన్ మేనేజింగ్ డైరెక్టర్ కె.వేణుగోపాలరావు సూచించారు. సంస్థ ప్రధాన కార్యాలయంలో సోమవారం ఆయన మాట్లా డుతూ.. నిరుద్యోగ యువతకు ఉద్యోగవకాశాలు కల్పించేందుకు యువజన సర్వీసుల శాఖ ప్రత్యేక చర్యలు చేపట్టిం దన్నారు. సరూర్ నగర్ స్టేడియంలో 11న ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు జాబ్ మేళా నిర్వహిస్తుందని తెలిపారు. దాదాపు 108 కంపెనీలలో 10వేల ఉద్యోగాలు భర్తీ చేసేం దుకు కృషి చేస్తున్నామన్నారు. 10వ తరగతి, ఇంటర్, అండర్ గ్రాడ్యుయేట్, డిప్లొమా, బీఏ, బీకామ్, ఎంఏ, ఎంకామ్, బీఫార్మసీ, ఎం. ఫార్మసీ, బీఈ, బీటెక్, ఎంటెక్, ఎంబీఏ, ఎంసీఏ, హోటల్ మేనేజ్మెంట్, డ్రైవర్స్ అర్హతలు కలిగిన వారు ఈ జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మరిన్ని వివరాలకు 9182476721, 9014846 853, 6202374845లలో సంప్రదించ వచ్చుని సూచించారు.



పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో అసెంబ్లీ ముట్టడికి యత్నిం చగా వారిని పోలీ సులు అరెస్టు చేశారు.

## బీసీలను ప్రభుత్వాలు హీనంగా చూస్తున్నాయి



నవతెలంగాణ-అడిక్‌మెట్

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బడ్జెట్‌లో అతి తక్కువ నిధులు కేటాయించి బీసీలను హీనంగా చూస్తున్నాయని బీసీ సేన జాతీయ అధ్యక్షులు బర్క కష్ణ అన్నారు. సోమవారం బీసీ సేన జాతీయ కార్యాల యంలో విలేక రుల సమావేశంలో వారు మాట్లాడారు. దేశంలో 70 శాతం జనాభా ఉన్న బీసీలకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన రూ. 45 లక్షల కోట్ల బడ్జెట్‌లో కేవలం రూ. 2000 కోట్ల కేటాయించి, మోసం చేశారని మండి పడ్డారు. కండ్ల ముందు అన్యాయం జరుగుతుంటే బీసీ ప్రధాని మౌనంగా ఉండడం, యావత్ బీసీ జాతికి తీరని ద్రోహం చేసినట్టేనన్నారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన రూ. రెండు లక్షల 90 వేల కోట్ల బడ్జెట్‌లో బీసీలకు కేవలం రూ. 6,229 కోట్లు కేటాయిం చారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం జరిపిన సకలజనుల సర్వే ప్రకారం రాష్ట్రంలో 60 శాతం ఉన్న బీసీలకు, రెండు శాతం బడ్జెట్ ఏ మూలకు సరిపో తుందని ప్రశ్నించారు. రాబోవు ఎన్నికల్లో బీసీల నుంచి తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు. పీడనకు దోపిడీకి గురవుతున్న బీసీలు, కులాలుగా విడిపోతే ఓటరుగానే మిగిలిపో తారని, బీసీలుగా ఏకమైతేనే, ప్రజాస్వామ్య భాగస్వా ములమ వుతామని పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో బీసీ సేన రాష్ట్ర అధ్యక్షులు బూరుగుపల్లి కృష్ణ యాదవ్, నాయకులు వెంకటేష్, శ్రావణ్, రాజు పాల్గొన్నారు,

## రాధిక నేతృత్వంలో అనంతమైన నాట్యం



నవతెలంగాణ-కల్చరల్

ప్రముఖ భరత నాట్య గురువు రాధిక కోప్పల నిర్వహణ లో సమయ నాట్య సంస్థ కు చెందిన కళా కారిణి లు భరతనాట్య ప్రదర్శన అనంత మైన అచిరమైన నాట్య వేదమని చాటింది. రవీంద్రభారతి ప్రధాన వేదిక పై 30కు పైగా బాల, యువ కళా కారిణి లు చక్రవాక రాగానికి అనుగుణంగా పుష్పాంజలి, గణేశ స్తుతిని తొలిగా నర్తించారు. అనంతరం నర్తకులకు పరీక్ష వంటి వైన వర్ణం, జతీ స్వరంలో పద ముద్రల లో మెలకువలు చూపారు. గోవర్ధనగిరి ధారీ కీర్తన చివరగా తిల్లనతో ప్రదర్శన ముగిసింది. గురువు రాధిక నట్టువాంగం చేయగా మృదు రవళి గానం హృద్యంగా ఉంది. మృదంగం పై శ్రీనివాసరావు వాయులీనం పై చంద్ర రావు, వేణువు పై ఉమా వెంకటేశ్వర్లు సహకరించారు. అనంతరం జరిగిన సభ కార్యక్రమంలో ముఖ్య అతిథులు గా మంత్రులు శ్రీనివాస్ గౌడ్, నిరంజన్ రెడ్డిలు పాల్గొని గురువు రాధిక ను అభినందించారు భారతీయ కళలు పవిత్రమైన వని వాటిని ముందు తరాలకు అందించే బాధ్యత పెద్దల పై ఉంద న్నారు. వేదిక పై సినీ ఆటో గ్రాఫర్ సింథిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## దాసరి రమణ రచనలు సందేశాత్మకాలు



నవతెలంగాణ-కల్చరల్

దాసరి రమణ బాల సాహిత్యం రచనలు సందేశాత్మకాలని అక్కినేని నాగేశ్వరరావు నాటక కళా పరిషత్ అధ్యక్షుడు సారిపల్లి కొండలరావు అన్నారు. రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యం తో యువ కళా వాహిణి నిర్వహణ లో ఇటీవల బాల సాహిత్యం లో కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారం పొందిన దాసరి వెంకట రమణ కు అభినందన సత్కారం జరిగింది. కొండల రావు మాట్లాడుతూ దాసరి రమణ మరిన్ని ప్రభుత్వ పురస్కారాలు అందుకోవాలని ఆకాంక్షించారు. ఆంధ్రప్రదేశ్ ఇంజినీరింగ్ కళాశాలల సమాఖ్య అధ్యక్షుడు డాక్టర్ గంగి రెడ్డి ప్రభుత్వ విశ్రాంత అధికారి రాంబాబు,సినీ దర్శకుడు రాజా వన్నెం రెడ్డి ,రచయిత్రి జ్యోతి తదితరులు దాసరి రమణ ను అభినందించారు. లంకా లక్ష్మీ నారాయణ స్వాగతం పలికిన సభకు భాగి శాస్త్రి వందన సమర్పణ చేశారు.

## అభివృద్ధి, సంక్షేమాలకు పట్టం



నవతెలంగాణ-అంబర్‌పేట

సీఎం కేసీఆర్ ఆలోచనలకు అనుగుణంగా మంత్రి హరీశ్‌రావు ప్రవేశపెట్టిన బడ్జెట్, రాష్ట్ర ప్రజలందరి ఆశలకు, ఆకాంక్షలకు అద్దం పట్టేలా, అభివృద్ధి, సంక్షేమాలకు పట్టం కడుతూ, సబ్బండ వర్గాలకు సమ న్యాయం చేసేలా సమగ్రంగా ఉందని బీఆర్ఎస్ గోషామహల్ అసెంబ్లీ సీనియర్ నాయకుడు ఆశిష్ కుమార్ యాదవ్ అన్నారు. సమతూకంగా రాష్ట్ర అవసరాలకు అనుగుణంగా నిధుల కేటాయింపు జరిగిందన్నారు. పల్లె, పట్టణ ప్రగతికి భారీగా నిధులు కేటాయించడమే గాక, నేరుగా మున్సిపాల్టీ, గ్రామపంచా యతీలకు వేస్తామని చెప్పడం ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. 80వేల పోస్టుల భర్తీ చాలా తొందరగా జరుగుతుండగా, 95 శాతం స్థానికులకే ఉద్యోగాలు ఇస్తూ, నూతన ఉద్యోగాల కల్పన కోసం అదనంగా రూ. 1000 కోట్లు రెడీగా ఉంచార న్నారు. తెలంగాణ ఆచరిస్తోంది.. దేశం అనుసరిస్తోంది అనడానికి నిదర్శనం ఈ బడ్జెట్ అన్నారు. సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్ రావులకు కృతజ్ఞతలు తెలిపారు

## ప్రజావ్యతిరేక చర్యలు ఎండగట్టాలని నడ్డా సూచించారు



నవతెలంగాణ-అంబర్ పేట

తెలంగాణ సర్కారు బీసీ వర్గాలకు చేస్తున్న అన్యాయాలను సోషల్ మీడియా ద్వారా ఎండగట్టాలని బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా సూచించినట్టు బీజేపీ ఓబీసీ మోర్చా ఐటీ, సోషల్ మీడియా జాతీయ సభ్యులు పెరిక సురేశ్ వెల్లడిం చారు. సోమవారం వారు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, రైల్వే, హైవేలు, రహదారులు నిర్మాణంలో కేంద్రం ప్రభుత్వం అందిస్తున్న సాయాన్ని ప్రజలకు వివరించాలని తెలిపారని అన్నారు. కేంద్రమే పేదలకు నెలకు ప్రతి ఒక్కరికీ అదనంగా 5కిలోల బియ్యం అందిస్తున్న విషయాన్ని ప్రజలకు తెలియజేయాలని సూచించారు. బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం నడ్డా కుమారుని వివాహ రిసెప్షన్‌లో ఓబీసీ మోర్చా ప్రతినిధులు పాల్గొన్నారు.

# నక్క దర్శన్‌కు కళారత్న అవార్డ్




నవతెలంగాణ-హయత్‌నగర్

స్ఫూర్తి సర్వీసెస్ సొసైటీ ఇండియా ఆధ్వర్యంలో ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలపై పోరాటం చేసి విజయం సాధించిన హయత్‌నగర్ డివిజన్‌కు చెందిన నక్క దర్శన్‌కు కళారత్న అవార్డ్‌ను అందజేశారు. ఈ అవార్డ్‌ను ఫిల్మ్ ఛాంబర్ చైర్మెన్, నిర్మాత రామకృష్ణ గౌడ్, సంస్థ ఆధ్వర్యంలో ఆకుల రమేష్ చేతుల మీదుగా ప్రదానం చేశారు.

# ఘనంగా శ్రీ ప్రత్యంగిరా పరమేశ్వరి దేవాలయ వార్షిక బ్రహ్మోత్సవాలు




నవతెలంగాణ-సరూర్‌నగర్

కుర్తాళం శ్రీ సిద్దేశ్వరి పీఠాధిపతులు, పరమహంస పరివ్రాజకాచార్యులు జగద్గురువులు శ్రీశ్రీశ్రీ సిద్దేశ్వరానంద భారతి మహాస్వామి వారి దివ్యాసీస్సులతో ఆర్కే పురంలోని కుర్తాళం పీఠ విభాగ, ఆదిపరాశక్తి శ్రీ ప్రత్యంగిరా పరమేశ్వరి మందిరము వార్షిక బ్రహ్మోత్సవాలు సోమవారం ప్రారంభమైనాయి. అమ్మవారికి విశేష 18 రకాల ద్రవ్యములతో అభిషేకం, పీఠ పురోహితులు బ్రహ్మశ్రీ మాచవోలు రమేష్ శర్మ ఆధ్వర్యంలో యాగ మండప దేవత హోమములు, పూజలు ప్రారంభమైనాయి. కుంకు మార్చనలో స్త్రీలు అధిక సంఖ్యలో భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. ప్రత్యేక అలంకరణలో అమ్మవారు దర్శనమిచ్చారు. అమెరికా భక్తులు గాలి భరద్వాజ్, హారిక దంపతులు అమ్మవారికి బంగారు పుస్తెలతాడుని సమర్పించారు. కృష్ణమూర్తి దంపతులు కాలభైరవ స్వామికి వెండి కవచమును సమర్పించారు. ఆలయ సెక్రెటరీ మునిపల్లె శ్రీనివాస్ వారికి ప్రసాదమును అందజేశారు.

# దళిత బంధు తెలంగాణ రాష్ట్రానికి ఆదర్శం

నవతెలంగాణ-సంతోష్‌నగర్



తెలంగాణ బడ్జెట్ సమావేశాలు ప్రారంభమయ్యాయి. ఆర్థిక శాఖ మంత్రి హరీష్ రావు బడ్జెట్‌ను సభలో ప్రవేశ పెట్టారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా అవతరించిన అనతి కాలంలోనే దేశం కెల్లా అగ్రగామి రాష్ట్రంగా రూపుదాల్చిందంటూ తన ప్రసంగాన్ని హరీశ్‌రావు ప్రారంభించారు. దళిత బంధు పథకానికి ఈ ఏడాది సీఎం కేసీఆర్ గతంలో ఇచ్చిన హామీ మేరకు నిధులను భారీగా పెంపు. గత వార్షిక బడ్జెట్లో 1000 కోట్లు కేటాయించగా, ఈసారి ఏకంగా వార్షిక బడ్జెట్లో దళిత బంధు పథకం కోసం 17,700 కోట్లు బడ్జెట్లో కేటాయించారు. దళిత బంధు పథకాన్ని హుజురాబాద్ నియోజక వర్గంతో పాటు చింతకాని, తిరుమలగిరి, నిజాంసాగర్, చారగొండ మండలాల్లో ప్రభుత్వం ఇప్పటికే సంపూర్ణంగా అమలు చేస్తోంది. దాంతోపాటు రాష్ట్రవ్యాప్తంగా నియోజక వర్గానికి 100 మంది చొప్పున మొత్తం 118 నియోజకవర్గాల్లో 11,800 కుటుంబాలకు దళిత బంధు పథకం కింద ఆర్థిక సహాయం అందిస్తోంది. వచ్చే సంవత్సరాంతానికి రెండు లక్షల మందికి లబ్ధి చేకూర్చాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకోసం బడ్జెట్లో 17,700 కోట్ల రూపాయలను కేటాయించడం జరిగింది. ఈ బడ్జెట్ ఎస్సీ, ఎస్టీల సమగ్ర అభివృద్ధి కోసం, సకల జనుల సంక్షేమం కోసం, రైతుల కోసం రూపొందించిన బడ్జెట్. తెలంగాణ బడ్జెట్లో విద్యా, వైద్య రంగాన్ని కోసం పెద్దపీట వేయడమైనది. సీఎం కేసీఆర్ ఆలోచనలకు, ఆకాంక్షలకు అనుగుణంగా రూపొందించిన తెలంగాణ వార్షిక బడ్జెట్ 2023-24, సీఎం కేసీఆర్‌కి మరోసారి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. దర్శనం నర్సింగ్ రావు, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, కుర్మగూడ డివిజన్.

# భాషా పండితులు, పీఈటీలకు పదోన్నతులు కల్పించండి

## డీఈవో రోహిణికి వినతి పత్రం అందజేత

నవతెలంగాణ-సిటీబ్యూరో

భాషా పండితులు, పీఈటీలకు పదోన్నతులు కల్పించాలని తెలంగాణ రాష్ట్ర పండిత, పీఈటీ ఉపాధ్యాయ సంఘాల ఉమ్మడి ఐక్యవేదిక హైదరాబాద్ జిల్లా డిమాండ్ చేసింది. ఉపాధ్యాయ సంఘాల ఉమ్మడి ఐక్యవేదిక చేపట్టిన కార్యాచరణలో భాగంగా సోమవారం జిల్లాకు చెందిన భాషా పండితులు, పీఈటీలు అబిడ్స్‌లోని డీఈవో కార్యాలయ ఆవరణలో ప్లకార్డులు ప్రదర్శించి నినాదాలు చేశారు. అనంతరం



పండిత, పీఈటీ జేఏసీ హైదరాబాద్ జిల్లా నాయకులు

కె.ఇశ్రాయేలు, డాక్టర్ నర్సింగ్‌రావు, అమీద్ ఖాన్, ప్రభావతి కలిసి డీఈవో ఆర్. రోహిణికి వినతి పత్రం సమర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న పదోన్నతులలో భాషా పండితులకు పీఈటీలకు పదోన్నతులు కల్పించాలని కోరారు. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుకు అనుకూలంగా సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, దాదాపు రెండు దశాబ్దాలకు పైగా ఎటువంటి పదోన్నతులకు నోచుకోకుండా గ్రేడ్-2 భాషా పండితులు, పీఈటీలు వివక్షకు గురవుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

# వాటర్ పైప్‌లను ఏర్పాటు చేయాలని వినతి

## బీఆర్ఎస్ నాయకులు గంధ నాగేశ్వరరావు

నవతెలంగాణ-ఉప్పల్



రామంతపూర్ డివిజన్ పరిధిలో నూతనంగా ఏర్పాటైన సత్య నగర్ రవీందర్ రెడ్డి నగర్ లక్ష్మీ శ్రీకాంత్ నగర్‌లలో వాటర్ పైప్‌లైన్ లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని, గతంలో వాటర్ పైప్ లైన్ లేని కాలనీలలో పైప్ లైన్ ఏర్పాటు చేయమని ప్రపోజల్ పెట్టడం జరిగిందని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గంధం నాగేశ్వరరావు అన్నారు. సంబంధిత విషయమై సోమవారం వాటర్ బోర్డ్ జనరల్ మేనేజర్ కలిసిసమస్య పరిష్కరించాలని విన్నవించారు. ఈ సందర్భంగా గంధం నాగేశ్వరావు మాట్లాడుతూ పొల్యూటెడ్ అవుతున్న కాలనీలలో సైతం నూతన పైప్ లైన్ ఏర్పాటు చేయాలని జనరల్ మేనేజర్‌కు తెలిపారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అధికారులు సమస్యలను త్వరగా పరిష్కరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు, మహేందర్, సాగర్, వెంకటచారి, సతీష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# రజక వృత్తిదారులకు ఇండ్లు, ఇళ్ల స్థలాలు కేటాయించాలని వినతి

నవతెలంగాణ-ఉప్పల్



ఇండ్లు, ఇళ్ల స్థలాల కోసం ఫిబ్రవరి 9న చలో ఇందిరాపార్క్ విజయవంతం చేయాలని రజక వృత్తిదారులకు ఇళ్లస్థలాలు, డబల్ బెడ్ రూం ఇండ్లు, కేటాయింపులు చేయాలని రజక వృత్తిదాల సంఘం మేడ్చల్ మల్కాజ్గిరి కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ఉప్పల్ మండలం తహసిల్దారుకి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ మండల్ రజక వృత్తిదారుల సంఘం నాయకులు,ఆర్. లక్ష్మీ, అనురాధ, బాలరాజు, ఎ.సదాయ్య, జ్యోతి దర్గయ్య ఎ.లింగం, రమేష్ ,భాస్కర్ జలంధర్, రవి తదితరులు పాల్గొన్నారు. లక్ష్మీ అనురాధ, బాలరాజు , ఎ.సదాయ్య, జ్యోతి దర్గయ్య ఎ.లింగం, రమేష్ ,భాస్కర్ జలంధర్, రవి పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

నవతెలంగాణ-తుర్కయాంజల్

తుర్కయాంజల్ మున్సిపాలిటీ తొర్రూర్ సబ్ స్టేషన్ నుంచి బయలుదేరు సప్తగిరి ఫీడర్ మరమ్మత్తుల కారణంగా కోహెడ మరియు ఉప్పరిగూడ పరిసర ప్రాంతాల్లో ఉదయము 10:00 నుండి రెండు గంటల వరకు సరఫరా నిలిపివేయబడును బాలాజీ నగర్ మరియు రంగనాయకుల గుట్ట ఫీడర్ మరమ్మత్తుల కారణంగా మధ్యాహ్నము రెండు గంటల నుండి 6 గంటల వరకు బ్రాహ్మణ పెల్లి మరియు కోహెడ పరిసర ప్రాంతాల్లో విద్యుత్ సరఫ నిరుపేయబడునని తుర్కయాంజల్ ఏ.ఈ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.విద్యుత్తు వినియోగదారులు కరెంట్ సిబ్బందికి సహకరించాలని ఆయన కోరారు.

# తెలంగాణలో వచ్చేది సోనియమ్మ రాజ్యమే

## పేదల జీవితాలలో వెలుగులే కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి

నవతెలంగాణ-ఉప్పల్



తెలంగాణ రాష్ట్రంలో వచ్చేది సోనియమ్మ రాజ్యమే అని పేదల బడుగుల జీవితాలలో ఆనందమే వస్తుందని ఉప్పల్ కార్పొరేటర్ మందమల్ల రజిత పరమేశ్వర్ రెడ్డి అన్నారు ఉప్పల్ డివిజన్లో హాత్ సే హాత్ జూడో యాత్రలో ఆమె కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పసుల ప్రభాకర్ రెడ్డి పరమేశ్వర్ రెడ్డితో కలిసి ఆమె పాల్గొన్నారు. జనం కోసం జనంలోకి అని పిలుపునిస్తూ గడపగడపకు వెళ్లి అటు కేంద్ర ప్రభుత్వం ఇటు రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను ప్రజల దృష్టికి తీసుకొచ్చి కరపత్రాలు పంపిణీ చేయడం జరిగింది. తెలంగాణకు శ్రీరామరక్ష తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అని తెలంగాణ ప్రజలారా మీరు ఇంకా ఏ పార్టీని నమ్మిన మన బతుకులు బానిసలుగా మారడం ఖాయమని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చాక బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరుగుతుందని వారు తెలిపారు.

# కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా పోరాటం

## కార్పొరేషన్ మేయర్ చిగురింత పారిజాత నర్సింహా రెడ్డి

నవతెలంగాణ-బడంగ్‌పేట్



కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాటం తప్పదని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, బడంగే ెపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ చిగురింత పారిజాత నర్సింహారెడ్డి, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు చల్లా నర్సింహా రెడ్డిలు అన్నారు. సోమవారం మహేశ్వరం నియోజకవర్గం పరిధిలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు పెద్దబావి వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన హాథ్ సే హత్ జోడో యాత్రలో టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా హాథ్ సే హాథ్ జోడో పాదయాత్ర ప్రారంభంచేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సీనియర్ నాయకులు ద్యేప భాస్కర్ రెడ్డి, ఏనుగు జంగారెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి బంగారు బాబు, నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు పెద్దబావి వెంకట్ రెడ్డి, కార్పొరేటర్లు వంగెటి.ప్రభాకర్ రెడ్డి, పి.సుదర్శన్ రెడ్డి, రాళ్లగుడం సంతోషి శ్రీనివాస్ రెడ్డి, మనోహర్,ఎర్ర మహేశ్వరి జైహింద్, హిళా అధ్యక్షురాలు అమృత నాయుడు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాఘవేందర్ రెడ్డి, ఎన్ ఎస్ యూ ఐ కమిటీల సభ్యులు, కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# కంటి వెలుగు కేంద్రం తనిఖీ చేసిన డీఎంహెచ్ఓ

నవతెలంగాణ-ఉప్పల్

ఉప్పల్ సర్కిల్ పరిధిలో చిల్కానగర్‌లో కంటి వెలుగు కేంద్రాన్ని మేడ్చల్ మల్కాజ్గిరి డిఎంహెచ్వో పుట్ల శ్రీనివాస్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రజలు కంటి వెలుగు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని డిఎంహెచ్ఓ శ్రీనివాస్ అన్నారు. కంటి వెలుగు కేంద్రంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రజలకు అందుబాటులో అన్ని సౌకర్యాలు కల్పించాలని ప్రతిరోజు కంటి వెలుగు కేంద్రానికి ఎంత మంది ప్రజలు వస్తున్నారు అద్దాల పంపిణీ నమోదు చేయాలని ఆయన తెలిపారు . చిల్కానగర్ కంటి వెలుగు కేంద్రంలో సోమవారం 126 మందికి కంటి పరీక్షలు నిర్వహించి 46 మందికి కళ్ళ అద్దాలను పంపిణీ చేసినట్టు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ మెడికల్ అధికారి సౌందర్య లతా భోగ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# సర్వ కళల సమాహారం హరికథ

నవతెలంగాణ-కల్చరల్

హరికథలో నటన, నాట్యం, గానం, కథనం అన్నీ మిళితంగా సర్వ కళల సమాహారంగా వుంటాయని ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ ఉప సభాపతి మండలి బుధప్రసాద్ అన్నారు. టీవీలు ఇతర సామాజిక మాధ్యమాల వల్ల మసకబారుతున్న నాటకాలు, హరికథలు వంటి ప్రాచీన కళా ప్రక్రియలకు ఊతంగా నిలబడి ప్రోత్సాహిస్తున్న రమణాచారి జీవితం ధన్యమని ఆయన కొనియాడారు. రవీంద్రభారతి ప్రాంగణంలోని ఘంటసాల కళా వేదికపై ప్రభుత్వ సలహాదారు డాక్టర్ కే.వీ.రమణ జన్మదిన సందర్భంగా కిన్నెర ఆర్ట్స్ థియేటర్ నిర్వహణలో భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో జరుగుతున్న హరికథ సప్తాహం లో భాగంగా వావి రాల నాగ వాణీ భాగవతరిణి చే భక్త మార్కండేయ హరికథ గానం రస రమ్యం గా సాగింది. ఈ సందర్భంగా జరిగిన సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న బుధప్రసాద్ మాట్లాడుతూ రమణా చారి జన్మ దినం అంటే కళలకు పండుగ అన్నారు. ఒక వ్యక్తి పుట్టిన రోజును వారాల తరబడి కన్నులపండువగా జరుపుకోవటం అరుదని పేర్కొన్నారు. బాల సాహిత్య రచయిత దాసరి రమణ సభకు రఘు రాం స్వాగతం పలికారు. సతీష్, సుబ్బారావు, రాధా కృష్ణ విజయ కుమార్ తదితరులు కార్యక్రమాన్ని పర్యవేక్షణ చేశారు

